ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 276 పేజీలు: 16 వెల: 6.50


గురువారం ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నిమ్మల

## రెండేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తి

### సిఎం చంద్రబాబు త్వరలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిశీలన: మంత్రి నిమ్మల

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్రప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజె క్టుల సమీక్షను ఈ నెలలో సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహిస్తారన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసేలా అధికారులకు దిశా, నిర్దేశం చేయనున్నారని తెలిపారు గురువారం సచివాలయంలో ఉత్తరాంధ్రఇరిగేషన్ ప్రాజెక్టులపనుల పురో >>2

# ఇక 'వన్ విజన్.. వన్ డైరెక్షన్'

- గ్రామ సచివాలయాలు విజన్ యూనిట్లుగా మార్పు
- ప్రభుత్వ పౌర సేవలకు రేటింగ్‌లు ఇస్తాం
- ఫైళ్ల క్లియరెన్స్‌లో జాప్యం చేయొద్దు
- సచివాలయంలో 'డేటా ఆధారిత పాలన'పై సదస్సులో సిఎం చంద్రబాబు


గురువారం సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సులో ప్రసంగిస్తున్న సిఎం. చిత్రంలో మంత్రులు లోకేష్, అనిత, అచ్చెన్నాయుడు, సిఎస్ విజయానంద్ తదితరులు

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ సచివాలయాల వ్యవస్థ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించే విధంగా రూపకల్పన చేయాలి. అందుకే వాటిని విజన్ యూనిట్స్‌గా మారుస్తున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో డేటా ఆధారిత పాలనపై సదస్సును ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలన్నారు. సాంకేతికత ఆధారంగా సుపరిపాలన అందించాలన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతి నిధుల ప్రాధాన్యత కావాలి అన్నారు. అంతా కలిసి కట్టుగాపనిచేసి ఇటీవలవచ్చిన తుఫాన్‌ను టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించ గలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నాం అన్నారు. సిఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నాం అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం అన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతు న్నాను. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచిస్తున్నాను అని అన్నారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణం గానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంద న్నారు. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం >>2



## బీహార్‌లో తొలివిడత 64.66 శాతం పోలింగ్

### చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ఎన్నికలు

**పాట్నా, నవంబరు 6:** బీహార్ తొలిదశ ఎన్నికల్లో రికార్డుస్థాయి పోలింగ్ నమోదయింది. మొదటి విడతగా జరిగిన 121 నియోజక వర్గాల పోలింగ్‌లో గురువారం 64.66శాతం నమోద యింది. అంతకుముందు బీహార్ అసెంబ్లీ ఎన్ని కలకు 2000వ సంవత్సరంలో మాత్రమే 62. 57శాతంగా పోలింగ్‌వస్తే ఈసారి ఆ గణాంకాలను అధిగమించి పోలింగ్ >>2

# డ్రగ్స్‌ను తరిమి కొట్టండి

- ముఖ్యమంత్రి దిశా నిర్దేశంతో 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదాన్ని స్కూలు స్థాయికి తీసుకువెళ్లాం
- 50 వేల స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు
- ఈగల్, టాస్క్‌ఫోర్స్, రైల్వే సమన్వయంతో కృషి: మీడియాతో హోంమంత్రి అనిత



**విజయవాడ,నవంబర్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి యువతే రేపటి భవిష్యత్తు అని నమ్మిన సైద్ధాంతికుడు సిఎం చంద్రబాబు నాయుడు అని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర ప్రజాప్రతినిధులంతా ఏకమై విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయిని సమూలంగా అంతమొందించాలని కట్టుబడి ఉన్నారని అన్నారు. గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువతపై ఆధార పడి ఉంది, అందుకే గత ఒకటిన్నర సంవత్సరంగా ఈ దిశలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వారికి భరోసా, ధైర్యం కల్పించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం. ఇందులో భాగంగా ఈగల్ వ్యవస్థను స్థాపించాం, దీని ఫలితంగా గంజా సాగును జీరో స్థాయికి తగ్గించాం. ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదాన్ని స్కూల్ స్థాయికి తీసుకెళ్లాం. 50వేల స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, డ్రగ్స్ నష్టాలు, ఎన్డీపీఎస్ చట్టాల గురించి విద్యార్థులకు తెలియజేశామని వివరించారు. కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే, 'డ్రగ్స్ తీసుకో బ్రో' అని యువతను నాశనం చేస్తున్నది వైఎస్సార్సీ అని దుయ్యబట్టారు. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చి, పాఠశాల విద్యార్థుల బ్యాగుల్లోకి డ్రగ్స్ కల్చర్ తీసుకొచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీ విద్యార్థి విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు పులగం కొండారెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను టార్గెట్ చేసి డ్రగ్స్ దందా నడిపిస్తూ ఈగల్ విభాగానికి పట్టుబడ్డాడు. ఇది జగన్‌కు తెలియదా? ఆయనకు తెలియకుండానే విద్యార్థి విభాగాధ్యక్షుడు దందా నడిపాడా అని ప్రశ్నించారు. ఒక్క రోజైన యువత భవిష్యత్తు కోసం ఆలోచించాడా జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు. ఇలాంటి వారితోనే గంజాయిని పెంచి పోషిస్తున్నారు. సిగ్గులేకుండా యువతతో మీటింగ్ పెట్టుకుంటున్నాడా జగన్ అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో ఆరుగురు మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేసి, ఈగల్, టాస్క్‌ఫోర్స్, రైల్వేలతో సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్, గంజా ఎక్కడ దొరికినా పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విశాఖను ఎకనామిక్, ఇండస్ట్రియల్ హబ్‌గా తయారు చేయడానికి ముఖ్యమంత్రి, ఐటీమంత్రి లోకేష్ ప్రపంచ దేశాలు తిరిగి కంపెనీలు తీసుకొస్తున్నారని ప్రస్తావించారు. టిసిఎస్, స్టీల్ ఫ్యాక్టరీ, ఎటిసి టైర్స్ వంటి సంస్థలతో లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. వైఎస్సార్సీ లాంటి పార్టీలు, వ్యక్తులతో పిల్లలను దూరంగా ఉంచండని ఆమె హితవు పలికారు. ఎవరైనా డ్రగ్స్‌తో దందా నడిపిస్తే ఈగల్ కన్ను గమనిస్తుందని ఆమె హెచ్చరించారు.



## క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌ల ఆస్తులు ఇడి జప్తు

**ముంబయి, నవంబరు 6:** భారత మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చింది. బెట్టింగ్ యాప్ కేసులో ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ సైట్ వన్ ఎక్స్ బెట్‌కు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్తిని, రూ.6.64 కోట్ల విలువైన రైనా మ్యూచువల్ ఫండ్స్‌ను జప్తు చేసేందుకు ఇడి ఉత్తర్వు జారీ చేసింది. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించింది. >>2



## అనిల్ అంబానీకి మరోసారి ఇడి సమన్లు

**ముంబయి, నవంబరు 6:** రిలయన్స్ ఏడీఏ గ్రూప్ చీఫ్ అనిల్ అంబానీకి ఈ నెల 14న విచారణకు హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మరోసారి గురువారంసమన్లు జారీ చేసింది. బ్యాంకు మోసం, మనీ లాండరింగ్ కేసులో వచ్చేవారం విచారణకు రావాలని సమన్లు జారీచేసింది. అనిల్ అంబానీని ఆగస్టులో కేంద్ర దర్యాప్తు సంస్థ ప్రశ్నిం >>2

# ఉల్లి రైతులకు ఆందోళన వద్దు

### ప్రభుత్వం భారీగా కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ. 10 కోట్లు జమ

### ప్రతి హెక్టారుకు రూ. 50 వేలు అందజేయాలని నిర్ణయం: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ నవంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఉల్లి రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఉల్లి ధరలు పతనమైనప్పుడు రైతులు పడిన శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసింది. రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఏ విధంగానూ నష్టపోకుండా రక్షించాలనే భావనతో సిఎం చంద్ర బాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ఒక క్వింటాకు..1200 పెట్టి మార్కెటింగ్ శాఖ మరియు మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో సుమారు 18 కోట్ల విలువగల ఉల్లిని ప్రభుత్వం సేకరించిందని, ఇప్పటికే 10కోట్ల నగదును రైతుల ఖాతాలలో జమ చేసామని, మిగిలిన 8 కోట్లను అతి త్వరలోనే రైతులకు అందచేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేవలం మార్కెట్ జోక్యం ద్వారా >>2





# ఇది మోడీ, షాల జంగిల్ రాజ్

### బీహార్ ఎన్నికల్లో ఓటు చోరీకి బిజెపి యత్నం

### బూత్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి: ఎన్నికల ర్యాలీలో రాహుల్

**అరారియా(బీహార్), నవంబరు 6:** ఎన్నికల సంఘం, బిజెపి హర్యానాలో ఎలా ఓట్ చోరీ చేసిందో, బీహార్ ఎన్నికల్లోనూ ఓట్ చోరీ పాల్పడేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. వారు ఎక్కడ ఎన్నికల్లో పోటీ చేసినా, ఓట్లను దొంగలించడం ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారు. బిజెపి, ఎన్నికల సంఘం హర్యానా ఎన్నికల్లో ఓట్ చోరీకి సంబంధించిన వందశాతం రుజువులతో నిన్నటి రోజు బహిర్గతం చేశామని ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ గుర్తుచేశారు. ఈసారి ఓట్ల దొంగతనాన్ని అనుమతించకూడదు, దీనికి వ్యతిరేకంగా యువత పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అరారియాలో నిర్వహించిన ఎన్నికల సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ... బిజెపి ప్రతి ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి గెలుస్తుందని విమర్శించారు. యువతకు ఉపాధి కల్పించకుండా మోడీ కోటీశ్వరుల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. బీహార్ యువతను కార్మికులుగా మారుస్తున్నారని ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పైనా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సిఎం నితీశ్‌ను ప్రధాని మోడీ రిమోట్ ద్వారా నియంత్రిస్తున్నారని రాహుల్ పునరుద్ఘాటించారు. "బీహార్ మళ్లీ అభివృద్ధి చెందాలి. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ఆస్పత్రులను బీహార్‌లో స్థాపించబడాలి. బీహార్ పర్యాటక, పరిశ్రమలకు ప్రపంచ కేంద్రంగా మారాలి. కానీ ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి నితీశ్ దీన్ని చేయలేరు. ప్రధాని మోడీ రిమోట్ ద్వారా నియంత్రించబడుతున్నందున నితీశ్ కుమార్ ఏమీ చేయలేదు. నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని నడపడం లేదు. దీనిని బీహార్, ఢిల్లీకి చెందిన అధికారులు, ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిర్వహిస్తున్నారు" అని రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. అంతకు ముందు పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ... దేశాన్ని జంగిల్ రాజ్యంగా మార్చారని ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై మండిపడ్డారు. నితీశ్ కుమార్ బీహార్‌లోని జంగిల్ రాజ్ >>2


ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన బస్సు

## విశాఖ-ఒడిశా ఆర్టీసి బస్సుకు మంటలు

### సకాలంలో డ్రైవర్ అప్రమత్తం, తప్పిన ప్రాణ నష్టం

**పాచిపెంట (పార్వతీపురం మన్యం జిల్లా) నవంబరు 6, ప్రభాతవార్త ;** పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో ఒడిశాకి చెందిన ఆర్టీసీబస్సు దగ్ధమైంది. విశాఖ నుంచి ఒడిశాలోని జైపూర్‌కి వెళుతున్న ఈ బస్సు గురువారం ఉదయం సుమారు ఏడున్నర గంటల సమయంలో మండలం >>2


దర్యాప్తు చేస్తున్న సిఐడి బృందం

# 'పరకామణి'పై వడివడిగా దర్యాప్తు

### రవికుమార్ వ్యవహారంపై క్షేత్రస్థాయిలో సిఐడి అధ్యయనం

### చోరీతీరు, లోక్ అదాలత్‌లో రాజీ అంశాలపై సిఐడి లోతుగా విచారణ

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో 2023 ఏప్రిల్‌లో జరిగిన చోరీ ఘటన,తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలతో సిఐడి బృందం దర్యాప్తు వేగవంతం చేసింది. నిందితుడైన సివి రవికుమార్ వ్యవహారంపై పూర్తి ఆధారాల కోసం సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్,ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు మొత్తం 20మంది బృందం ఐదు టీమ్‌లుగా విడిపోయి క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేస్తున్నారు. గురువారం ఉదయం తిరుమలకు వచ్చిన సిఐడి డిజి అయ్యన్నార్ తమ బృందంతో పరకామణి భవనం, కమాండ్ కంట్రోల్‌రూమ్, సిసిటివి దృశ్యాలు పరిశీలించారు. రవికుమార్ పాత్ర, 2023 ఏప్రిల్‌లో చోరీ జరిగిన ప్రాంతం, ఎలా పట్టుబడ్డాడు అనే వివరాల ఆధారాలు సేకరించారు. రవికుమార్‌పాత్ర, పాత్రధారులుగా, సూత్రధారులుగా సహకరించిన వారి విషయాలు, ఆధారాలపై లోతుగా విచారణ మొదలుపెట్టారు. తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, టిటిడి విఎస్ఓ ఎస్వీవి >>2

ఇక న్యూయార్క్ ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవలసిందే..
-మమ్దానీ మేయర్ కావడంపై ట్రంప్ వ్యాఖ్యలు

భాగల్పూర్ ఊచకోత మరకలను తుడిచేయలేం

కర్ణాటక సిఎం సిద్దరామయ్యకు ఎదురు దెబ్బ

5లో

7-11pg2exHMNWJQE.qxd:7-11pg2exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1





మహిళా క్రికెట్ టీమ్ సభ్యులు గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును మర్యాదపూర్వకంగా కలుసుకొన్న దృశ్యం

# ఆస్తులు ఇడి జప్తు

>> దర్యాప్తు సమయంలో వారి వాంగ్మూలాలు నమోదు చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన పలు కేసులను ఇడి ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నది. ఇలాంటి బెట్టింగ్ యాప్స్ చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా పెద్ద ఎత్తున మనీలాండరింగ్‌కు దోహదపడతాయని కేంద్ర దర్యాప్తు సంస్థ భావిస్తున్నది. ఈ యాప్‌లో లక్షలాది మంది వ్యక్తులు, పెట్టుబడిదారులను రూ.కోట్లు మోసం చేశాయని, పెద్ద మొత్తంలో పన్ను ఎగవేస్తున్నట్లుగా ఆరోపణలున్నాయి. బెట్టింగ్ యాప్స్‌కు మద్దతుగా పలువురు ప్రముఖ సినీతారలు, క్రికెటర్లు ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఇప్పటికే నమోదైన కేసుల ఆధారంగా రంగంలోకి విచారణ జరుపుతున్నది. ఐందులో భాగంగా పలువురు సినీ తారలు, మాజీ క్రికెటర్ల పాత్రపై ఇడి దర్యాప్తు చేస్తున్నది. ఇప్పటికే పలువురు నటీనటులు, క్రికెటర్లకు నోటీసులు ఇచ్చి విచారణ జరిపింది. బెట్టింగ్ యాప్స్ ప్రొత్సాహించిన ఇద్దరు మాజీ క్రికెటర్లతో ఎండార్స్‌మెంట్ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లుగా ఇడి దర్యాప్తులో తేలింది. ఈ ఇద్దరితో పాటు వైట్ బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో గతంలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటీనటులు సోనుసూద్, ఊర్వశి రౌతేలా, మిమి చక్రవర్తి, అంకుష్ హజ్రాలతో పాటు పలువురిని ప్రశ్నించిన విషయం తెలిసిందే.

## పట్టాలెక్కనున్న నరసాపురం-చెన్నై
# తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్
### ఫలించిన కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కృషి

**భీమవరం, నవంబర్ 6: ప్రభాతవార్త :** కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గత కొన్ని నెలలుగా చేస్తున్న అవిశ్రాంత కృషి ఫలితమెంటు నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గానికి తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు చెన్నై (ఎంజీఆర్ చెన్నై సెంట్రల్) నుండి విజయవాడ వరకు నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్లు: 20677/20678)ను నర్సాపురం వరకు పొడిగిస్తూ కేంద్ర రైల్వే శాఖ నుండి దక్షి ణ మధ్య రైల్వేకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపురం ప్రాంతానికి తీసుకురావడం కోసం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, రైల్వే ఉన్నతాధికారులతో శ్రీనివాస వర్మ పలుసార్లు సమావేశమై నర్సాపురం ప్రాంతానికి వందే భారత్ ఆవశ్యకతను బలంగా తెలియజేశారు. సాంకేతిక ఇబ్బందులు పరిష్కారం అయ్యేలా అధికారుల మధ్య సమన్వయానికి కృషి చేశారు. ఈ రైలు పొడిగింపుతో పశ్చిమ గోదావరి జిల్లా వాసులతోపాటు కోనసీమ వాసులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుంది. నర్సాపురం వరకు పొడిగించిన ఈ మార్గంలో గుడివాడ, భీమవరం టౌన్ స్టేషన్లలో ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగుతుంది. రైలు నంబర్ 20677 ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ నుండి నర్సాపురం వరకు, అలాగే రైలు నంబర్ 20678 నర్సాపురం నుండి ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ వరకు నడవనుంది. చెన్నై లో 5.30 గంటలకు బయలుదేరి (20677 నెంబర్) రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్ల్లో ఆగుతూ విజయవాడలో 11.45 గంటలకు, మధ్యాహ్నం 12:34 గంటలకు గుడివాడ, 1:29 గంటలకు భీమవరం టౌన్ చేరుకుని మధ్యాహ్నం 2:10 గంటలకు నర్సాపురం చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో 20678 నెంబర్ రైలు నర్సాపురం నుండి మధ్యాహ్నం 2:50 గంటలకు బయలుదేరి 3:19 గంటలకు భీమవరం టౌన్ చేరుకుని, 4:09 గంటలకు గుడివాడ చేరుకుని, 4:50 గంటలకు విజయవాడ కు చెన్నైకు రాత్రి 11.45 గంటలకు చేరుకుంటుంది. అధికారిక ప్రారంభోత్సవ తేదీని రైల్వే శాఖ అతిత్వరలో తెలియజేయనుంది. నర్సాపురం కి తొలి వందే భారత్‌కు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలపడంతోపాటు ఈ రైలు సర్వీస్ ప్రారంభించవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయడం పట్ల నరసాపురం ప్రాంత ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నరసాపురం ప్రాంతానికి తొలి వందే భారత్ రైలు తీసుకురావడానికి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ చేసిన కృషిని వారు అభినందిస్తున్నారు.

# మోడీ, షాల జంగిల్ రాజ్

>> గురించి మాట్లాడుతున్నారని, కానీ ప్రధాని మోడీ, షా ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితిని తెచ్చారని ఆరోపించారు. ఇడి, సిబిఐ, ఐటీ దాడులతో పాటు నిరుద్యోగం, విద్వేషాలు రెచ్చగొట్టి దేశంలో జంగిల్ రాజ్‌ను సృష్టించారని విమర్శించారు. బీహార్‌తో పాటు దేశ ప్రజల మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు.

**పారదర్శకంగా ఎన్నికల నిర్వహిస్తే ఎన్‌డిఎకు ఓటమే: ప్రియాంక గాంధీ**

బీహార్‌లో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తే ఎన్‌డిఎ కూటమి పరాజయం పాలవుతుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఈస్ట్ చంపారణ్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంక మాట్లాడుతూ, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ చోరీతో బిజెపి గెలిచిందని, రాహుల్ గాంధీ ఆరోపణలను సమర్థించారు.

బీహార్‌లో ఇటీవల ఎస్‌ఐఆర్ పేరుతో ఎన్నికల సంఘం దాదాపు 65 లక్షల ఓట్లను తొలగించిందని ప్రియాంక ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఓట్ల దొంగతనానికి తావివ్వకుండా మహాకూటమి బూత్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రచారంలో ప్రజాస్పందన చూస్తే, మహాకూటమి ఖచ్చితంగా విజయం సాధించి, అధికారంలోకి వస్తుందనే ధీమా కనపడుతోందన్నారు.

# బస్సుకు మంటలు

>> లోని లొద్దవలస వద్ద అగ్ని ప్రమాదానికి గురైంది. బస్సు ఇంజన్‌లో ఏర్పడిన సాంకేతిక లోపం వలన బస్సులో మంటలు చెలరేగిన విషయాన్ని గ్రహించిన డ్రైవర్ రోడ్డు పక్కన ఆపి అప్రమత్తయ్యాడు. బస్సులో ఉన్న పది మంది ప్రయాణికులను అలెర్ట్ చేశాడు. దీంతో ప్రయాణికులు కూడా హుటాహుటిన బస్సు నుంచి కిందకి దిగేశారు. అదృష్టవశాత్తూ ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కాగా ఈ విషయం తెలుసుకున్న పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి రోడ్డవలస ఘాట్ రోడ్‌లో సంఘటన జరిగిన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. బస్సు డ్రైవర్ పాచి పెంట పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాడని ఎస్సై వెంకట సురేష్ చెప్పారు. వెంటనే, అగ్రిమాపక కేంద్రానికి తెలియచేశామని, తక్ష ణమే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేసినట్లు తెలిపారు.

# ఇడి సమన్లు

>> చిన విషయం తెలిసిందే. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)లో జరిగిన రుణ మోసంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులో నవంబర్ 14న విచారణకు హాజరు కావాలని అనిల్ అంబానీని కోరినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అంబానీ గ్రూప్ కంపెనీలపై దర్యాప్తులో భాగంగా ఈ ఏజెన్సీ ఇటీవల రూ.7,500 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. పలు సెక్షన్ల కింద సీబీఐ నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారణ జరుపుతున్నది. అనిల్ అంబానీ గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసిన ఆస్తుల్లో ఎక్కువ భాగం రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు చెందినవని తెలిపాయి. ఈ కంపెనీ ప్రస్తుతం రిజల్యూషన్ ప్రొఫెషనల్ (ఆర్పి), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని రుణదాతల కమిటీ నియంత్రణలో ఉందని గ్రూప్ పేర్కొంది.

## వారం - వర్జ్యం

07-11-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, కృష్ణ పక్షం
విదియ ఉ.11.07
రోహిణి రా.12.35, విశాఖ కార్తె
వర్జ్యం : తె.5.37-7.03
దు.ఉ.8.26-9.12, 2) మ.12.15-1.01
శుభసమయం : ఉ.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా పూర్తి చేస్తారు. కొత్త పెట్టుబడులకు అనుకూల సమయం. ఆస్తి తగాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**వృషభం:** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మిథునం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల లోని వారికి అన్ని విధాలా ప్రోత్సాహం లభిస్తుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. మానసిక ప్రశాంతత పొందుతారు. ఇంటాబయటా మీదే పైచేయిగా ఉంటుంది.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలుకువ పాటించండి. సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**కన్య:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కోప తాపాలకు దూరంగా వుండండి. రాజకీయరంగాల లోని వారికి యోగ దాయకమైన కాలం.

**తుల :** కొన్ని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. శ్రమకు తగిన ఫలితం ఉండదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** పాత మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. వాహన సౌఖ్యం.ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**ధనుస్సు:** దూరపు బంధువుల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. హోదాలు, ఉన్నత పదవుల్లో ఉన్నవారితో పరిచయాలు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఋణాలు తీరి ఉరటచెందుతారు. బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

**కుంభం:** భూములకు సంబంధించిన విషయాలలో నూతన నిప్పందాలు కుదురుతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**మీనం :** పదవులు, హోదాలు లభిస్తాయి. పొదుపు పథకాలు అవలంభిస్తారు. సంఘసేవా కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



దగదర్తిలో మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి లోకేష్

# కార్యకర్తలకు అండగా టిడిపి

## దగదర్తిలో మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాల వద్ద నివాలళులర్పించిన మంత్రి లోకేష్

### కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి

**దగదర్తి (నెల్లూరు), నవంబరు 6, ప్రభాతవార్త :** నాడు, నేడు ఎప్పుడు కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరనించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుని కుమారుడు భానుచందర్ చిత్రపటాలకు పూలదండ వేసి మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కానీ కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారు. ఆ పసుపు జెండా చూస్తేనే తెలుగుదేశం కార్యకర్తలకు ఒక ఎమోషన్. మొన్నటి మహానాడులో కూడా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు, నేడు ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడేది తెలుగుదేశం పార్టీ. 2014లో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అంతే కాకుండా గతంలో ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌లో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటు చేసి కార్పొరేట్ విద్య అందిస్తున్నాం. అందులో చదువుకున్నవారు ప్రయోజకులుగా మారారు. నా యువగళం పాదయాత్రలో కూడా కళ్లారా చూశా. ఆనాడు ప్రభాకర్ అన్నను వారి పిల్లల ముందే నరికి చంపితే.. పిల్లలను పార్టీ చదివించింది. వారు డెలాయిట్‌లో, యాక్సెంచర్ కంపెనీల్లో పని చేసే పరిస్థితి ఉందన్నారు.

**క్రమశిక్షణ, పట్టుదలకు మారు పేరు మాలేపాటి సుబ్బానాయుడుః**

సుబ్బానాయుడు అన్న ఈరోజు మనమధ్యలేరు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు. నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2013లో వచ్చాను. సుబ్బానాయుడు నాకు దగ్గరగా ఉండేవారు. ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడుకునే వాళ్లం. మొన్న కేబినెట్ మీటింగ్‌లో ఉన్నప్పుడు సుబ్బానాయుడు అన్నకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించాను. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పాను. ఆయన్ను కోల్పోవడం చాలా బాధాకరం. భానుని కూడా తెలుగుదేశం పార్టీ కోల్పోవడం చాలా బాధాకరం. రాష్ట్రంలో నియోజకవర్గంలో బలమైన నాయకుడిని కోల్పోయాం.ఆనాడు సుబ్బానాయుడు నాయకత్వంలో మేమందరం ఆ కుటుంబానికి అండగా నిలిచాం. ఎవరి దగ్గర భూమి పత్రాలు తాకట్టు పెట్టించారో దానిని సుబ్బానాయుడు సొంత నిధులతో విడిపించారు. తర్వాత చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా, ఏ కార్యక్రమం చేసినా పెద్ద ఎత్తున జయప్రదం చేసేందుకు ఒక ఇన్‌చార్జిగా ఆయన చాలా కష్టపడ్డారు. జిల్లాలో ఎక్కడ పాదయాత్ర చేసినా నాతో కలిసి నడిచారు. పది రోజులకు ఒక సారి వచ్చి పాదయాత్ర ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకునే వారు.

**సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకుస్తాంః**

ఇది మాకో పరీక్ష, కుటుంబానికో పరీక్ష. మాకు దేవుడు జయించే శక్తిఇచ్చాడు. సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలబడటమే కాదు. కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నా బాధ్యతలు నిర్వర్తిస్తా. కుటుంబానికి అండగా నిలబడతాం. రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని చెప్పారు.

# తొలివిడత 64.66 శాతం పోలింగ్

>> నమోదయింది ఒకదశలో 1998లో కూడా ఒకసారి 64.6శాతం నమోదయింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఈసందర్భంగా ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. భారీ సంఖ్యలో పోలింగ్‌కు హాజరయి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలన్న బాధ్యతతో వచ్చారని ఆయన ప్రశంసించారు. ఓటర్ల జాబితాలోనిర్వహించిన ప్రత్యేక రివిజన్ కారణంగానే ఈ పోలింగ్‌పెరిగిందని చెపుతున్నారు. ఎన్నికలకు ముందు 47 లక్షల ఓటర్లను తొలగించిన సంగతి తెలిసిందే. సర్‌కుముందు 7.89 కోట్లు ఉంటే రివిజన్ తర్వాత 7.42 కోట్లు వచ్చాయి.

తొలివిడత ఎన్నికల్లో ఎన్డీయే కూటమినుంచి జెడియు 57స్థానాలు, బిజెపి 48 స్థానాలు, ఎల్జేపీ 14, ఆర్‌ఎల్‌పీ రెండుస్థానాల్లోపోటీచేస్తోంది. ఇక మహాఘటబంధన్ నుంచి ఆర్జేడి 73 స్థానాలు, కాంగ్రెస్ 24, సిపిఐఎంఎల్ 14 మంది అభ్యర్థులు పోటీచేసారు. ప్రశాంత్‌కిశోర్ స్థాపించిన జనసురాజ్‌పార్టీనుంచి 119 మంది పోటీలో ఉన్నారు. తొలిదశలో ఆర్జెడినేత తేజస్వియాదవ్, జనశక్తి జనతాదళ్‌నేత లాల్లూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్ యాదవ్, ఉప ముఖ్యమంత్రి బిజెపినేత సామ్రాట్‌చౌదరి తదితరులున్నారు. తొలివిడతలో 3.75 కోట్లమంది ఓటుహక్కు వినియోగించుకోగా మొత్తం 1314 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు. మొత్తం 45,341 పోలింగ్‌కేంద్రాల్లో తొలివిడత పోలింగ్‌జురిగింది. వీటిలో 36,733 గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి.

# రెండేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తి

>> గతిపై సంబంధిత అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష, సమావేశం నిర్వహించారాయన. గత 5 యేళ్ల వైఎస్సార్సీ పాలనలో ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా, నాడు 2014-19 టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను సైతం జగన్ నిలిపేశాడు అని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాబోయే రెండేళ్లలో రూ.2వేల కోట్లు పైగా ఖర్చు చేసి, కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. బిఆర్ఆర్ వంశధార, తోటపల్లి, వంశధారనాగావళి లింక్, జంఝావతి రిజర్వాయర్, హిరమండలం లిఫ్ట్, నాగావళి చంపావతి, మహేంద్ర తనయ, తారకరామతీర్థసాగర్, మడ్డువలస రిజర్వాయర్, వంటి కీలకమైన ప్రాజెక్టులను పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం అని అన్నారు.

ఈ 9 ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించి, ఆయా ప్రాజెక్టుల పనులతో పాటు, ఆర్‌అండ్‌ఆర్ మరియు మిగిలిన పనులపై సైతం ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 1.24 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి రావడంతో పాటు, మరో 2.48లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమోతుంది అని గుర్తించామన్నారు. ఇలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడంతో పాటు, కరువుప్రాంతాలకు ప్రయోజనం కల్గించే ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు సిఇ, ఎస్ఇలు, ఇఇలు మరియు ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇక 'వన్ విజన్.. వన్ డైరెక్షన్'

>> అన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని అన్నారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అన్నారు.అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి అన్నారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం అన్నారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందన్నారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోంది అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదన్నారు.ఈ పరిస్థితి అంతా మారిపోవాలి, కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్థంగా వినియోగించాలన్నారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయి అన్నారు,శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందన్నారు. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందన్నారు.ఓఎస్‌ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేకపోతున్నామన్నారు.పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి,.గత పాలకుల హయాంలో ఎక్సైజ్ లో తీవ్రమైన అవకతవకలు జరిగాయన్నారు.వాటన్నిటినీ సరిచేస్తుంటే మళ్లీ మనపై బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు.పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలి పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలి అన్నారు. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, పట్టణాల్లో వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు. వాటిలో ఒక్కో దాంట్లో పదమూడు మంది సిబ్బందిని నియమించారు. పంచాయతీ కార్యాలయాలు చేయాల్సిన పనులన్నీ గ్రామ, వార్డు సచివాలయాలు చేయడం ప్రారంభించాయి. అదే సమయంలో సిబ్బందికి పని ఉండటం కష్టమయింది. నియామకాలపైనా ఎన్నో వివాదాలు వచ్చాయన్నారు. ప్రభుత్వం మారినతరవాత సచివాలయ ఉద్యోగుల్ని ఎక్కువగాఎలా ఉపయోగించుకోవాలన్నదానిపై కసరత్తు జరిపామన్నారు. వివిధ శాఖల్లో సర్దుబాటు చేస్తూ వస్తున్నారు. కొంత మందితో పెన్షన్లు పంపిణీ చేయిస్తున్నారు. మిగిలిన వారికి కొత్త బాధ్యతలు అప్పగించాలని.. మొత్తం వ్యవస్థను సంస్కరించాలని నిర్ణయించారు. అందుకే విజన్ యూనిట్స్ గా మార్చాలని నిర్ణయించారు.

ఆర్టీజీఎస్ సమాచారం మేరకు వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచాం. పింఛన్లు సహా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల డేటా పొందుపరిచాం. అంగన్వాడీల్లోకి ఎంతమంది పిల్లలు వస్తున్నారో తెలుస్తుంది. పాఠశాలలు, రోడ్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొత్తాన్నీ పొందుపరిచాం. వాతావరణ సమాచారం కోసం అవేర్ వెబ్‌సైట్ తీసుకువచ్చాం. 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చాం. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు అని చంద్రబాబు తెలిపారు. నీటి వనరుల విషయంలోనూ రియల్ టైమ్‌లోనే నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. రీఛార్జి చేయటంతో పాటు భూగర్భజలాలను పెంచుకుంటే కరవు అనే పరిస్థితే ఉండదు. ఉచిత విద్యుత్ నిమిత్తం రైతులకు రూ.9 వేల కోట్ల సబ్సిడీ ఇస్తున్నాం. భూగర్భజలాలు పెరిగితే విద్యుత్ వినియోగం తగ్గి రూ.4500 కోట్ల వ్యయం తగ్గించుకోవచ్చు. అలాగే వైద్యారోగ్య శాఖలోనూ వనరుల సమర్థ నిర్వహణ ద్వారా ప్రిడిక్టివ్ అనాలసిస్ ద్వారా వ్యయాన్ని గణనీయంగా తగ్గించుకునే అవకాశం ఉంది. భూ సంబంధిత వ్యవహారాల్లో లిటిగేషన్లు పెరుగుతున్నాయి. ఉన్నతాధికారులు సైతం కోర్టుకు వెళ్లే పరిస్థితులు వస్తున్నాయి. ఎఐ వాడితే జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చు. బాధ్యతగా పనిచేస్తూ ముందుకెళ్దాం. రాష్ట్ర అభివృద్ధి, విజన్ లక్ష్యాల సాధనలో అన్ని శాఖలూ సమన్వయంగా పనిచేయాలి. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందుకు సాగాలి. సామాజిక, శాంతిభద్రతల ఇండికేటర్లు కూడా విశ్లేషించి తగిన నిర్ణయాలు తీసుకోవాలి అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. టెక్నాలజీని వినియోగించుకుని... విశ్లేషణలు చేసుకోవడం ద్వారా జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయని అధికారులు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఎగవేతలు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామ్ని వెల్లడించారు. ఇక ఈవేబిల్స్ ద్వారా ఎక్కడా ఎగవేతలు లేకుండా చూస్తున్నామని... రెవెన్యూ లాస్ లేకుండా సిసి కెమెరాలు వినియోగిస్తున్నామని చెప్పారు. గడచిన 25 రోజులుగా సురక్షా యాప్ స్కాన్ చేస్తూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఇప్పటి వరకూ ఒక్క నకిలీ బాటిల్ కూడా లభ్యం కాలేదని చెప్పారు. మద్యం కొనుగోళ్లు చేసే సమయంలో యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలనే అంశాన్ని మరింతగా ప్రచారం చేస్తామని అధికారులు సిఎంకు వివరించారు. మైనింగ్ ఆదాయం మరింతగా వృద్ధి చేసుకునే విషయంలో టెక్నాలజీని అనుసంధానిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

# 'పరకామణి'పై వడివడిగా దర్యాప్తు

>> రామ్‌కుమార్‌ను వెంటబెట్టుకుని సిఐడి డిజి అవసరమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం, రాజీచేసుకోవడం వరకు సమగ్రంగా సమాచారం తెలుసుకున్నారు. అంతేగాక తిరుమలలోనే ఫిర్యాదిదారుడు శ్రీనివాసులును కూడా పిలిపించుకుని చోరీ కేసు విషయం ఎలా తెలిసింది, రాజీచేసుకోవడం వెనుక ఉన్న మతలబుఏంటి అనే విషయాలు రాబట్టినట్లు సమాచారం. తిరుమల,తిరుపతిలో ఐదు బృందాలు తొలిరోజు గురువారం రాత్రి వరకు పూర్తిగా నిమగ్నమయ్యారు. రవికుమార్‌కు సంబంధించి ఉన్న రికార్డుల మేరకు తిరుపతి, హైదరాబాద్, తమిళనాడు,కర్ణాటకలో 50కోట్లరూపాయలకుపైగా విలువైన ఆస్తులున్నట్లు సమాచారం రాబట్టారు. పరకామణిలో కొందరి సిబ్బంది విధుల విషయంలో పర్యవేక్షణ లోపం ఉందనేది స్పష్టంగా తెలుస్తోందని డిజి వ్యాఖ్యానించడం విశేషం. అన్ని కోణాల్లో దర్యాప్తు మొదలుపెట్టామని, డిసెంబర్ 2వతేదీకి హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని డిజి రవిశంకర్‌అయ్యన్నార్ మీడియాకు తెలిపారు. ఈ కేసులో విచారణ, దర్యాప్తుపై ఊహాగానాలు వద్దని, మరింతగా సమాచారం హైకోర్టుకు అందజేస్తామన్నారు. అయితే రవికుమార్ విషయంలో సహకరించిన విజిలెన్స్, టిటిడి పెద్దలు, గత అధికారులు, పోలీస్ అధికారుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు జరుగుతుందని చెప్పారు.

మూడుసంవత్సరా క్రిందట జరిగిన ఈ చోరీ కేసులో తిరుమల వన్‌టౌన్ పోలీస్‌లు ఎఫ్ఐఆర్ చేయడం, ఆ తరువాత నిందితుడైన సివి రవికుమార్‌ను విచారణ చేయకపోవడం,గత టిటిడి బోర్డు పెద్దలు, ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు 2023 సెప్టెంబర్‌లో లోక్‌అదాలత్‌ద్వారా రాజీచేయడం, నిందితుడినుండి ఆస్తులను శ్రీవారికి కానుకగా ఇప్పించడం వంటివి జరిగిపోయాయి. వీటన్నిటిపై కొందరు పెద్దలు లబ్ధిపొందారనే ఆధారాలతో శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించడంతో ఇప్పుడు మళ్లీ దర్యాప్తు మొదటికొచ్చింది. తిరుమల పెద్దజీయర్ మఠంలో గుమస్తా అయిన రవికుమార్ 1985వ సంవత్సరం నుండి విధుల్లో ఉన్నాడు. పరకామణిలో ఆయన లెక్కలు రాసేవాడని టిటిడి సమాచారం. 2023 ఏప్రిల్‌లో 920 అమెరికన్ డాలర్లు చోరీ చేస్తూ అప్పట్లోనే విజిలెన్స్ ఏవిఎస్‌ఒకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడటం పెద్ద సంచలనంగా మారింది.ఇప్పుడు సిఐడి అధికారుల బృందం వారంరోజుల్లోనే మరింత సమాచారం సేకరించనుందనేది స్పష్టమవుతోంది.

**పరకామణి కేసు వివాదం ఎందరి మెడకో!? :**

భక్తులు మొక్కుబడుల్లో భాగంగా కానుకలుగా హుండీకి సమర్పించుకునే కరెన్సీ నోట్లు,నాణేలు వేరుచేసి లెక్కించే పరకామణిలో 2023లో జరిగిన చోరీ ఉదంతం, తదనంతరం పరిణామాలు సిఐడి రాకతో ఇప్పుడు ఎందరి మెడకు చుట్టుకోనుందనేది ఆందోళన సర్వత్రా మొదలైంది.

ఈ వ్యవహారంలో తొలినుండి అటు టిటిడి విజిలెన్స్, గత టిటిడి బోర్డుపెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి క్రిమినల్ కేసును లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం జరిపి రాజీకుదుర్చడం వెనుక పెద్ద తతంగమనే నడిచిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు వందకోట్లరూపాయలుపైగానే పరకామణిలోనుండి అమెరికా విదేశీ డాలర్లు చోరీ చేసి అక్రమంగా ఆస్తులు కూడగట్టినట్లు ఆరోపణలు వినిపించడం, ఇందులో కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి వేంకటేశ్వరస్వామికి విరాళంగా అందించినా, వాటి విలువ మార్కెట్లో 40కోట్లు చేస్తుందని సిఐడి డిజి మీడియాకు వెల్లడించడం విశేషం. దేవుని సొమ్ము కాజేసిన రవికుమార్‌కు వత్తాసు పలికిన గత టిటిడి వర్గాలు, పోలీసు అధికారులపై వేటు తప్పదా? అనేది అందరిలోనూ ఉత్కంఠరేపుతోంది.

# ఉల్లి రైతులకు ఆందోళన వద్దు

>> ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతులుని ఆదుకోలేదని సీఎం చంద్రబాబు గ్రహించి గతంలో ఏ ప్రభుత్వం తీసుకోనటువంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని ప్రతి హెక్టారుకు 50 వేలు అందచేయాలని నిర్ణయించారని, దీనితో వేలాది మంది ముఖ్యంగా కర్నూలు,కడప రైతులు పంట పాడై భారీ నష్టాల బారిన పడకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుందని వివరించారు. ఈ నిర్ణయంతో కర్నూలు జిల్లాలో 15232 హెక్టార్లలో, 23316 మంది రైతులకు 76.16 కోట్లు, కడప జిల్లాలో 5681 హెక్టార్లలో, 6400 మంది రైతులకు 28.41 కోట్లు మొత్తంగా 20,913 హెక్టార్లలో, 29,716 మంది రైతులకు ..104.57 కోట్ల రూపాయల లబ్ధి పొందబోతున్నారని, త్వరలోనే డబ్బులను రైతులకు అందచేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఉల్లి పంటకు సంబంధించిన సమస్యలను ఆయా జిల్లాలో ప్రత్యేకంగా మానిటర్ చేయడానికి ప్రక్రియ మొదలుపెట్టామని అన్నారు. ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి. మీ సమస్యలు మా సమస్యలే. పంటకు తగిన రక్షణ, సరైన ధర కల్పించేందుకు ప్రభుత్వం మీతో ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

2020లో వైఎస్సార్సీ ప్రభుత్వం ఉల్లి ధర పడిపోయినప్పుడు కేవలం క్వింటాకు ..770 మద్దతు ధర ప్రకటించి రైతులు దగ్గర ఉల్లి కొనుగోలు చేయకుండా మోసం చేశారు అని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వం క్వింటాకు 770 రూపాయలు నిర్ణయిస్తే , రైతుల శ్రేయస్సు కోసం సిఎం చంద్రబాబు ప్రత్యేక నిర్ణయంతో క్వింటాకు ..1200 పెట్టి మార్క్‌ఫెడ్ ద్వారా భారీగా కొనుగోలు జరిపించారని అది సరిపోదని హెక్టార్‌కి రూ.50,000 సహాయంగా ఇస్తున్నాము అని మంత్రి గుర్తుచేశారు.

# రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం: సిఎస్



గ్రీన్ హైడ్రోజన్ అడ్వైజరీ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న ఏపిసిఎస్ విజయానంద్

**సచివాలయం,నవంబర్ 6,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శరవేగంగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెపా ్పరు.ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలి అడ్వైజరీ బోర్డు మొదటి సమావేశం గురువారం ఏపి సచివాలయంలో జరిగింది. ఏపిలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు అందుకు సంబంధించి చేపట్టిన ప్రాజెక్టులు తదితర అంశాలపై ఈ అడ్వైజరీ కమిటి చర్చించింది.ముఖ్యంగా 2030నాటికి ఏపిని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో భారతదేశాన్ని అగ్రగామిగా చేయాలనే లక్ష్యంతో ఏపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ప్రకటించడంతో పాటు ప్రత్యేకంగా ఒక అడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.2027నాటికి 2గిగావాట్ ఎలెక్ట్రోలైజర్ తయారీ సామర్ధ్యం ఏర్పరచడం,2029నాటికి సుమారు 1.5మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యంతో పనిచేయడం జరుగుతోంది.ఈ సందర్భంగా నీతి ఆయోగ్ సభ్యులు మరియు ఏపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ వి.కె.సరస్వత్ మాట్లాడుతూ ఏపి బయోమాస్ విషయంలో దేశంలో మొదటి స్థానంలో ఉందన్నారు.గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి బయోమాస్ ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా రైతుల ఆదాయం పెరగడంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ను స్థానికంగా గల స్టీల్ ప్లాంట్లు,ఎరువుల తయారీ పరిశ్రమలు, ఓడరేవులు పెద్ద ఎత్తున వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.గ్రీన్ హైడ్రోజన్ వినియోగించే పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం కూడా నేషనల్ హైడ్రోజన్ మిషన్ కింద తగిన ప్రోత్సాహకాలను అందించేందుకు సిద్దంగా ఉందన్నారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఏపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు కో చైర మ్రన్ కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపిని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను చేయడం జరిగిందని తెలిపారు.ఏపిలో సోలార్, విండ్,పంప్డ్ ఎనర్జీ స్టోరేజికి పుష కలంగా అవకాశాలు ఉన్నాయని వివరించారు.అదేవిధంగా 974కిమీ ల సుదూర సముద్రతీరాన్ని కలిగి ఉండడం కూడా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఒక మంచి అవకాశంగా పేర్కొన్నారు.ఇప్పటికే కరూ ్నల్లో ఒక గిగావాట్ సామర్థ్యంతో కూడిన పంప్డ్ స్టో ్టరేజీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ద్వారా విశాఖపట ్నం సమీపంలోని "పూడిమడక" వద్ద హైడ్రోజన్ హబ్ రూపొందించబడుతోంది.

రూ.1.85లక్షల కోట్ల పెట్టుబడితో 20 జీడబ్ల్యూ రీన్యూవబుల్ ఎనర్జీ సామర్యంతో రోజుకు సుమారు 1,500టన్నుల "గ్రీన్ హైడ్రోజన్" ఉత్పత్తికి కృషి జరుగుతోందని పేర్కొన్నారు.గ్రీన్ హైడ్రోజన్‌ను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా విదేశీ దిగుమతులు తగ్గి స్థానిక వినియోగం గణనీయంగా పెరిగే అవకాశలు ఉన్నాయని తెలిపారు.అదే విధంగా రీన్యూవబుల్ ఎనర్జీ వనరులు అధికంగా ఉన్న రాష్ట్రంగా ఏపికి మరింత గుర్తింపు వస్తుందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. ఏపి గ్రీన్ కో ఎయం డాక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ కాకినాడలో ఎన్ఎఫ్సీఎల్ ఎరువుల కర్మాగారాన్ని 1 మిలియన్ టన్నుల అమోనియా ప్లాంట్‌గా కన్వర్ట్ చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా కాకినాడ కేంద్రంగా గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు.ఈనెల 14,15తేదీల్లో విశాఖలో జరిగే సిఐఐ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి కొన్ని ఎంఓయులు జరగనున్నట్లు చెప్పారు.

అంతకుముందు ఏపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ దాని రోడ్ మ్యాప్ (2025-29) గురించి మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ డి.నారాయణరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తికి గల అవకాశాలు తదితర అంశాలను వివరించారు.సమావేశంలో అడ్వైజరీ బోర్డు సభ్యులు డాక్టర్ ఆర్కే మల్హోత్రా ,డాక్టర్ ఆశిస్ లెలే, సుజిత్ పిల్లై,జెకె శ్రీవాస్తవ,తదితరులు హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

ఇంకా ఈ సమావేశంలో న్యూరెన్యూవల్‌ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఏపి (నెరెడ్‌క్యాప్) విసి అండ్ ఎండి డాక్టర్ కమలాకర్‌బాబు,రాష్ట్ర ఐ అండ్ ఐ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్,డిఎంఆర్ పాండా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎస్ఎఇఎల్ రూ.22వేల కోట్ల పెట్టుబడులు

### భాగస్వామ్య సదస్సులో ఎంఒయూ కుదుర్చుకోనున్నట్లు వెల్లడి

**విజయవాడ,నవంబరు 6,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్,డేటా సెంటర్లు,పోర్టుల రంగాల్లో రూ.22వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రత్యక్షంగా 7వేల మందికి,పరోక్షంగా 70వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది. విశాఖలో ఈ నెల 14,15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వంతో పెట్టుబడుల ప్రతిపాదనలపై ఒప్పందన్ని కుదుర్చుకోనున్నట్లు తెలిపింది. ఎట్టుబడుల ప్రతిపాదనలు. మేరకు కడప, కర్నూలు జిల్లాల్లో 1,750 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టం(బెస్) ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదన ఉంది. ఎన్‌హెచ్‌పీసీ,సెకి లింక్డ్ టెండర్లలో వాటిని సంస్థ దక్కించుకుంది. ఒక్కొక్కటి 25 మెగావాట్ల సామర్థ్యంతో 8 బయోమాస్ ప్లాంట్ల ఏర్పాటు.వాటి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు. రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ అవకాశాలు వినియోగించుకొని రూ.3వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు మారిటైం రంగంలో లాజిస్టిక్స్‌ను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్ల పెట్టుబడితో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటారు.

## అమరావతి ఔటర్‌రింగ్ రోడ్ నిర్మాణంలో ప్రభుత్వం కీలక అడుగు

### - భూ సేకరణ ప్రక్రియకు పల్నాడు జిల్లాలో గ్రామాలు, సర్వే నెంబర్లతో గెజిట్ ప్రచురించిన కేంద్రం - నెలాఖరులోపు మిగిలిన 5 జిల్లాల గెజిట్

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. జిల్లాల వారీగా భూ సేకరణకు కేంద్రం గెజిట్‌లు ప్రచురిస్తోంది. తొలుత పల్నాడు జిల్లా లోని ఆయా మండలాలు,గ్రామాలు,సర్వే నెంబర్లు, రైతుల పేర్లతో గెజిట్‌ను ప్రచురించింది. ఓఆర్ఆర్ ప్రాజెక్ట్‌కు భూసేకరణ చేయనున్నామని, ఆయా సర్వే నెంబర్లలో భూమి అవసరమవుతుందని తెలిపేలా గెజిట్ నోటిఫికేషన్ (3ఏ)లో పేర్కొంది. పల్నాడు జిల్లాలోని 2 మండలాల్లోని 12 గ్రామాల పరిధిలో చేపట్టబోయే భూసేకరణకు సంబంధించిన వివరాలు అందులో ఉన్నాయి. జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు ఒకటి,రెండు రోజుల్లో గెజిట్ ప్రకటన రూపంలో పత్రికల్లో ఇవ్వనున్నారు. కలెక్టర్,ఆర్టీఓ,తహసీల్దారు కార్యాలయాల్లోనూ కాపీలను అందుబాటులోకి తేనున్నారు. అభ్యంతరాలు ఉంటే 21 రోజుల్లో భూసేకరణ అధికారికి తెలియచేస్తే పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నారు. నెలాఖరులోపు మిగిలిన జిల్లాల్లో భూసేకరణ చేస్తారు,. అమరావతి ఓఆర్ఆర్ 6 వరుసలతో 190 కి.మీ నిర్మించనున్నారు. ఓఆర్ఆర్‌లో తెనాలి సమీపంలోని నందివెలుగు నుంచి చెన్నై-కోల్‌కత్తా హైవేలో కాజా వరకు 17.5 కి.మీ ఓ లింక్ రోడ్డు,నారా కోడూరు నుంచి గుంటూరు శివారులోని బుడంపాడు వరకు 5.5 కి.మీ మరో లింక్ రోడ్డు నిర్మిస్తాఇందుకు ఎన్టీఆర్,ఏలూరు,కృష్ణా, గుంటూరు,పల్నాడు జిల్లాల పరిధిలోని 23 మండలాల్లోని 121 గ్రామాల్లో భూసేకరణ చేయనున్నారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా గెజిట్ రాగా...ఏలూరు జిల్లాది ఈ వారంలో,మిగిలిన జిల్లాలవి ఈ నెలాఖరు లోపు ప్రచురణ కానున్నాయి.గెజిట్‌లో గ్రామాల పేర్లు,సర్వే నెంబర్లు,రైతుల పేర్లు ఉంటాయి.

సప సర్వే నెంబరులో ఎంత విస్తీర్ణం సేకరిస్తారనేది మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే చేసి, పెగ్ మార్కింగ్ వేశాక తేలనుంది.

ఆ వివరాలతోనే 3డి నోటిఫికేషన్ జారీ చేస్తారు. కేంద్రం అమరావతి ఓఆర్ఆర్ ప్రాజెక్ట్‌కు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చిన తర్వాత...3డి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

## జల్‌జీవన్ మిషన్‌లో పెండింగ్ పనులకు రూ.10 వేల కోట్ల రుణం

### - మూడు దశల్లో రుణం విడుదలకు ప్రాథమిక అంగీకారం

**విజయవాడ,నవంబరు 6,పభాతవార్త ప్రతినిధి:** గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల ద్వారా మంచినీటిని అందించేందుకు చేపట్టిన జలజీవన్ మిషన్(జేజేఎం)లో పెండింగ్ పనుల పూర్తికి జాతీయ ఆర్థిక,మౌలిక సదుపాయాల అభివృద్ధి బ్యాంకు(ఎన్ఏబీఎఫ్ఐడీ) నుంచి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్ల రుణం తీసుకోనుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే రెండు సార్లు బ్యాంకు ప్రతినిధులతో చర్చించారు. మూడు విడతల్లో రుణాన్ని విడుదల చేసేందుకు బ్యాంకు ప్రాథమికంగా అంగీకరించింది. బ్యాంకు సాంకేతిక కమిటీ పరిశీలనలో ప్రభుత్వ ప్రతిపాదనలు ఉన్నాయి. పాలకమండలి ఆమోదం తర్వాత తొలి విడత రుణం నెలాఖరులో విడుదలయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.జలజీవన్ మిషన్‌లో కేంద్ర ప్రభుత్వం మొదట ఆమోదించిన రూ.27వేల కోట్ల ప్రాజెక్టును పూర్తి చేయడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్రప్రభుత్వ వాటా నిధులు సరిగా కేటాయించకపోవడంతో 2019-24 మధ్య రూ.4వేల కోట్లకు మించి వినియోగించుకోలేకపోయింది. పనులు కూడా అరకొరగా చేపట్టిన కారణంగా కుళాయి కనెక్షన్లు అనేక ప్రాంతాల్లో అలంకారప్రాయంగా మిగిలిపోయాయి.ఈ పథకంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పెండింగ్ లోని రూ.23 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేసి ఇంటింటికీ తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేలా యత్నిస్తోంది. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద సమకూర్చాల్సిన రూ.10వేల కోట్లను బ్యాంకు నుంచి రుణంగా తీసుకుంటోంది. మరో రూ.13వేల కోట్లను కేంద్రం సమకూర్చనుంది.పెండింగ్ లోని పనులు వచ్చే రెండు మూడేళ్ళలో పూర్తి చేసి మిగిలిన 25 లక్షలకు పైగా ఇళ్ళకు కుళాయి కనెక్షన్లు జారీ చేయాలని ప్రభుత్వ భావిస్తోంది.

## పరిశ్రమల స్థాపనకు మంచి అవకాశాలున్న ఆలోచనలను గుర్తించేందుకు అవుట్ రీచ్ కార్యక్రమం

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాపారం, వాణిజ్యం పరంగా పరిశ్రమల స్థాపనకు మంచి అవకాశాలున్న ఆలోచనలను గుర్తించేందుకు అవుట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశ సూచించారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ విజయవాడ నగరంలోని ఎనికేపాడులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) స్పోక్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. స్పోక్ ద్వారా కొనసాగుతున్న ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్ కార్యక్రమాలను సమీక్షించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్యూచర్ ఫౌండర్స్ (ప్రీ ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్), లీడర్స్ లెన్స్ కార్యక్రమాల గురించి స్పోక్ బృందం కలెక్టర్ లక్ష్మీశకు వివరించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాల సాధనకు కృషిచేయాలని సూచించారు.

## వీరేపల్లి వద్ద రోడ్డు ప్రమాదం - డ్రైవర్ మృతి

**ఉలవపాడు (నెల్లూరు), నవంబర్ 6, ప్రభాతవార్త** కావలి వెళ్తున్న పాల వ్యాను ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో పాల వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం ఉలవపాడులోని వీరేపల్లి జాతీయ రహదారి వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే. సంతమాగులూరు నుంచి కావలికి వెళ్తున్న పాలు వ్యాను వీరేపల్లి వద్దకు వచ్చేసరికి ఆగి ఉన్న లారీని వెనకవైపు నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటనలో డ్రైవర్ మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. పాల వ్యాన్‌లో ఇరుక్కుపోయిన మహేష్ ను స్థానిక పోలీసులు బయటకు తీసి ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పజెప్పారు. జరిగిన ప్రమాదంపై ఎస్సై అంకమ్మ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌పోటీల్లో మొదటి స్థానం కైవసం చేసుకున్న ఈస్ట్ గోదావరి, కృష్ణా జిల్లాలు




**తిరుపతి క్రీడ, నవంబర్ 6, ప్రభాతవార్త** బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 బాల బాలికల పోటీల్లో ఈస్ట్ గోదావరి, కృష్ణా జిల్లాలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. 13 జిల్లాల నుంచి 130 మంది క్రీడాకారులు, 26 మంది కోచ్, మేనేజర్‌లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఈ 13 జిల్లాల్లో గెలుపొందిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ బాలురు, బాలికల విభాగంలో ఎంపిక చేసారు. ఈ ఎంపిక అయిన క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున వచ్చే నెల డిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు. టీమ్ ఈవెంట్‌లో బాలురు వెస్ట్ గోదావరికి చెందిన ఎస్. హేమంత్ శ్రీ, అన్నమయ్య జిల్లాకు చెందిన జి. సాయి వేదవ్యాస్ వర్మ, కాకినాడకు చెందిన వి. హరికృష్ణ, డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ బి. అభిషేక్, గౌతమ్ కుమార్, బాలికలు కృష్ణా జిల్లాకు చెందిన తేజశ్విని, తన్వి, వాశ్విత్ సాయి, నెల్లూరు జిల్లాకు చెందిన సుష్మ రెడ్డిలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శిలు కిషోర్, భార్గవి ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అన్నమయ్య జిల్లా సెక్రటరీ నాగారాజు, చిత్తూరు జిల్లా సెక్రటరీ బాబు పాల్గొన్నారు.

## వసతి గృహాల విద్యార్థులకు నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్

### ఎన్‌టిఆర్ జిల్లా డిసిఒ ఎ.మురళీకృష్ణ

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్, ఏపీ టీడబ్ల్యూఆర్, ఎస్‌డబ్ల్యూ, టీబ్ల్యూ గురుకులాలు, వసతి గృహాల్లో ఇంటర్మీడియెట్ చదివి, నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డీసీవో ఎ.మురళీకృష్ణ ప్రకటనలో తెలిపారు.

## రెడ్‌క్రాస్, మనోబంధు సేవలు ప్రశంసనీయం: కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ ఒక్క మానసిక రోగీ నిరాశ్రయులుగా రోడ్లపై ఉండకూడదని.. అందరూ సురక్షితంగా ఆసుపత్రుల్లో లేదా షెల్టర్ హోమ్స్‌లో ఉండాలనే లక్ష్యంతో రెడ్‌క్రాస్‌సొసైటీ, మనోబంధు సంస్థలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. రెడ్‌క్రాస్ సొసైటీ, మనోబంధు ఫౌండేషన్ ప్రతినిధులు, అధికారులతో కలిసి మానసిక ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని.. ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలను సమాజం సానుకూల దృక్పథంతో చూడాలని.. బాధితులను ఆదరించడం, వినడం, ప్రోత్సహించడం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.


pnb Housing Finance Limited Ghar Ki Baat

**అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు [illegible] ఇ-వేలం-విక్రయ ప్రకటన

[illegible] ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

B.O. విశాఖపట్నం: సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక టెంపుల్ రోడ్, అల్లెన్ సొల్లీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003

[illegible] M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] www.pnbhousing.com [illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ద వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేదీ (B) | స్వాధీనత యొక్క స్వభావం (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు ధర (RP) (E) | బయానా (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేటు (H) | తనిఖీ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | [illegible] (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VSKP/0217/351442, గోదావరి ఫ్యూయెల్ పాయింట్, హరి బాబు డొంకల/లోకేశ్వరి డొంకల, B.O: విశాఖపట్నం | రూ. 2904516.58 & 23.07.21 | భౌతికంగా స్వాధీనం | ప్లాట్ నం.245, సర్వే నం.64 8, తిరుమల నగర్, వడ్లపూడి గాజువాక, విశాఖపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా, 530046 | రూ. 7456000.00 | రూ. 745600.00 | 25.11.25 | రూ. 20000 | 12.11.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 26.11.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | తెలియదు |

[illegible] www.bankeauction.com [illegible] 9948562888/7428193765/9392320800, టోల్ ఫ్రీ నం.1800 120 8800, ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com [illegible]

ప్రదేశము: విశాఖపట్నం, తేది: 06.11.2025

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# తిరుమల సమాచారం

## పద్మావతిదేవికి సారె - ప్రయోగాత్మక పరిశీలన



**తిరుమల,నవంబర్ 6ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలేశుని బ్రహ్మోత్సవాల తరహాలో దేవేరి తిరుచానూరు పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాలను టిటిడి అత్యంత వైభవంగా నిర్వహి స్తుంది. ఈనెల 17వతేదీ నుండి 25వరకు జరగనున్న పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరగా పంచమీతీర్థంకు తిరుమల శ్రీవారి నుండి సారె తీసుకెళ్ళడం సాంప్రదాయం. ఇందుకు ముందుగానే టిటిడి అధికారులు సారెను అత్యంత భక్తితో,పవిత్రంగా తీసుకెళ్ళే ప్రయోగాత్మక పరిశీలన గురువారం చేపట్టారు. ఉదయం తిరుమల ఆలయియం నుండి పట్టువస్త్రాలు, పసుపు,కుంకుమ, పండ్లు, గాజులు, పూలు తదితర వస్తువులతో సారెను ఏనుగులపై పెట్టుకుని వెళ్ళే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. తిరుమల నుండి తిరుపతికి చేరుకున్న సారె తిరుపతి చెన్నారెడ్డికాలనీలో వినాయకస్వామి ఆలయం నుండి తిరుపతి పురవీధుల్లో ఊరేగింపుగా తిరుచానూరు పసుపుమండపం వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, విఆర్ శాంతి, విఎస్ఒ గిరిధర్,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## బాధ్యతతో విధులు నిర్వహించాలి

### - లోటుపాట్లు లేకుండా రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,నవంబర్ 6ప్రభాత వార్తప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఈనెల 20,21 తేదీల్లో రెండురోజులు తిరుపతి, తిరుమల ఆలయాల సందర్శనార్థం విచ్చేస్తుండటంతో ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని టిటిడి అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ఎక్కడా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.రాష్ట్రపతి పర్యటన విషయంపై ఏర్పాట్లు వసతి,దర్శనం ,భద్రత పై గురువారం తిరుమల పద్మావతివిశ్రాంతి భవనంలో టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎస్వీబిసి సిఇఒ ఫణికుమార్‌నాయుడు, సిఇ సత్యనారాయణ, అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్రతో కలసి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశం నిర్వహించారు. రాష్ట్రపతి రెండురోజుల పర్యటనతో ఎటువంటి లోపం లేకుండా, పూర్తిస్థాయిలో సమగ్ర ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు.

## కల్తీనెయ్యి అక్రమాలపై మరింత నిశితంగా సిట్ బృందం దర్యాప్తు !

### - అప్పన్న కస్టడీ పిటిషన్‌పై తేలని నిర్ణయం




**తిరుమల,నవంబర్ 6ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరాచేసిన పాత్రదారులు, సూత్రదారుల వ్యవహారంపై సిట్ అధికారులు బృందం మరింత నిశితంగా దర్యాప్తు చేస్తోందని తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను కటకటాల్లోకి పంపిన సిట్ అతనిని కస్టడీకి తీసుకునే విషయంపై పిటిషన్ కోర్టులో వేసేందుకు కొంతవరకు మరిన్ని ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమైందనేది సమాచారం. గురువారం కూడా గత పదినెలలుగా సేకరించిన సమాచారాన్ని, ఇప్పటివరకు అరెస్ట్‌చేసిన నిందితుల నుండి రాబట్టిన వివరాలను పరిశీలించి తదుపరి అనుసరించాల్సిన వ్యూహంపై తీవ్రంగా చర్చించిందనేది సమాచారం. కల్తీనెయ్యి సరఫరాచేసిన పాపంలో అసలు సూత్రధారులైన గత టిటిడి పెద్దల అవినీతిగుట్టు రట్టయ్యే అవకాశం కూడా ఉండటంతో సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో కార్యాచరణ సిద్ధంచేసుకొంటోంది. 2022లో అప్పటి టిటిడి బోర్డులో కొందరు అక్రమాలు భారీగానే ఉన్నాయని సిట్ అధికారులు ఆధారాలు సేకరించారు. మరింత కీలక సమాచారం సేకరించడానికి అప్పన్నను కస్టడీకి తీసుకునే విషయంలో మరోసారి ముందుకు కదలనుంది. బోలేబాబాడెయిరీతోబాటు ఏఆర్ డెయిరీ,వైష్ణవి డెయిరీ, ప్రీమియర్‌అగ్రిఫుడ్స్‌తో ఒప్పందంతో భారీగా కమీషన్లు 50లక్షల వరకు రాబట్టారనేది సిట్ విచారణలో వెలుగుచూసిన అంశాలు. అప్పన్న బ్యాంకు లావాదేవీలోల్ల 4.50కోట్ల రూపాయలు నిల్వ ఉండటం, ఆయనపేరున కొన్ని చోట్ల 14వరకు స్థలాలు, ప్లాట్లు ఉన్నాయని సిట్ విషయాలు రాబట్టింది. కల్తీనెయ్యి బాగోతంలో ముందుముందు ఎవరికి నోటీసులు వెళ్తాయో,ఎవరిని విచారణకు పిలిచి చర్యలు తీసుకుంటారనేది అందరిలో ఉత్కంఠే.

## శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసంలో గురువారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణ హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఏపి మాజీ సిఎస్ నీరబ్‌కుమార్‌ప్రసాద్, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

### పాత పద్ధతిలోనే ఆన్‌లైన్‌లో అంగప్రదక్షణ టోకెన్లు జారీ

**తిరుమల,నవంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ (శుక్రవారం మినహాయించి)వేకువజామున భక్తులు ఎంతో పవిత్రంగా చేపట్టే అంగప్రదక్షణ టోకెన్లు ఆన్‌లైన్‌లో జారీచేసే విధానంలో టిటిడి మార్పు చేసింది. ఆన్‌లైన్ లక్కీడిప్ నుండి గతంలో పాతపద్దతిలో ముందు వచ్చిన వారికి ముందు అనేలా టోకెన్లు కేటాయించాలని నిర్ణయించింది. ఈ నూతన విధానం పాత పద్దతి అమలులోకి రావడంతో భక్తులు మరింత సులభంగా అంగప్రదక్షణ టోకెన్లు పొందేందుకు వీలుకలిగింది. ప్రతిరోజూ 750మంది భక్తులకు ఈ అవకాశం కల్పిస్తోంది. లక్కీడిప్ విధానం రద్దుచేసి పాతపద్దతిలోనే మూడునెలల ముందుగానే ఆన్‌లైన్‌లో విడుదలచేస్తారు.

### ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్లు జైలు - రూ.6లక్షలు జరిమానా

**తిరుపతి,నవంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతం నుండి ఎర్రచందనం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన స్మగ్లర్లలో ఇద్దరికి ఐదేళ్ళు జైలుశిక్ష, ఆరులక్షలురూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జస్టిస్ నరసింహమూర్తి తీర్పునిచ్చారు.తిరుపతి ఎర్రచందనం అక్రమరవాణా నిరోదకవిభాగం ఆధ్వర్యంలో 2017లో తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన రవి. గోవిందన్‌లు నాగపట్ల తూర్పుబీట్ చామలారేంజ్ లో పట్టుబడ్డారు. వీరిని అప్పట్లోనే కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌లో ఉన్నారు. వీరిపై ఎర్రచందనం అక్రమరవాణా నిరోధకవిభాగం చీఫ్ లంకెల సుబ్బరాయుడు,ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలోని టీమ్ పటిష్టంగా ఆధారాలు కోర్టుకు సమర్పించారు. ఈ కేసును విచారణ చేసిన న్యాయమూర్తి గురువారం ఆ ఇద్దరి ముద్దాయిలకు ఐదేళ్లజైలు, 6లక్షలురూపాయలు జరిమానా విధించారని టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ తెలిపారు.

7-11pg8.qxd OK:7-11pg8.qxd 1/1/02 7:17 AM Page 1




# సూపర్ కప్‌లో సెమీస్‌కు పంజాబ్



**న్యూఢిల్లీ:** సూపర్ కప్ టోర్నమెంట్‌లో బెంగుళూరును ఓడించిన పంజాబ్ సెమీఫైనల్‌కు చేరుకుంది. ఫాటోర్డాలో జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత సమయంలో గోల్ లేకుండా ముగిసిన తర్వాత, పెనాల్టీ షూటౌట్‌లో బెంగళూరు ఎఫ్‌సిని 5-4 తేడాతో ఓడించి, పంజాబ్ ఎఫ్‌సి ఏఐఎఫ్‌ఎఫ్ సూపర్ కప్ 2025-26లో సెమీఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. పంజాబ్, బెంగళూరు రెండు విజయాలు, ఒక డ్రాతో రెండూ జట్లూ చెరో ఏడు పాయింట్లతో ముగించాయి. రెండు జట్లు ఒకే పాయింట్లు, గోల్ తేడా (ఆరు), గోల్స్ (ఆరు)తో ముడిపడి ఉండటంతో గ్రూప్ సి విజేతలను పెనాల్టీ షూటౌట్ ద్వారా నిర్ణయించాల్సి వచ్చింది. బెంగళూరుకు చెందిన ర్యాన్ విలియమ్స్ మాత్రమే స్పాట్‌కిక్‌ను సేవ్ చేసుకుని ప్రత్యర్థిని ఔట్ చేశాడు. బ్లూస్ తరపున సురేష్ సింగ్ వాంగ్జామ్, రాహుల్ భేకే, సునీల్ ఛెత్రి, బ్రయాన్ సాంచెజ్ గోల్స్ చేయగా, పంజాబ్ వారి ఐదు పెనాల్టీలను స్కోర్ చేసింది.

న్సుంగ్సి ఎఫ్ఫియోంగ్, ప్రిన్స్టన్ రెబెల్లో, సమీర్ జెల్జ్‌కోవిక్, లియోన్ అగస్టిన్, వినిత్ రాయ్ గోల్స్ సాధించారు. నింతోయ్ 28వ నిమిషం పంజాబ్‌కు గోల్ దిశగా మొదటి షాట్‌ను కొట్టాడు. బెంగళూరు 35వ నిమిషంలో గోల్ అవకాశాలను 68వ నిమిషంలో ఆషిక్ గోల్ చేశాడు. పంజాబ్ గోల్ కీపర్ షబీర్ షూటౌట్‌లో హీరోగా నిలిచాడు. మిగిలిన అన్ని పెనాల్టీలు సాధించడంతో, పంజాబ్ 5-4 తేడాతో పోటీని గెలిచి సెమీఫైనల్లో తన స్థానాన్ని భద్రపరచుకుంది.

# ఛాంపియన్స్ ఫ్రాంక్‌ఫర్ట్‌లో మానికా నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత స్టార్ క్రీడాకారిణ మానికా బాత్రా మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. జర్మనీకి చెందిన అన్నెట్ కౌఫ్‌మన్ చేతిలో మానికా ఓడిపోయింది. జర్మనీలో అన్నెట్ చేతిలో వరుస గేమ్‌లలో పరాజయం పాలైన తర్వాత, మానికా డబ్ల్యూటిటి ఛాంపియన్స్ ఫాంక్‌ఫర్ట్‌లో మొదటి రౌండ్‌లోకి అడుగుపెట్టలేకపోయింది. డబ్ల్యూటిటి టూర్‌లో ఈ క్రమం తప్పకుండా ప్రారంభ నిష్క్రమణలు ఆమెను ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్ 50 నుండి దిగజారిపోయింది. ఇది రాబోయే నెలల్లో టాప్‌టైర్ టోర్నమెంట్లలో ఆడే అవకాశాలకు ఆటంకం కలిగిస్తుంది. మనికా మ్యాచ్ అంతటా పేలవ ప్రదర్శన చేసింది. మూడు ఆటలలో కేవలం 17 పాయింట్లు మాత్రమే సాధించింది, 19 ఏళ్ల జర్మన్ క్రీడాకారిణి చేతిలో 5-11, 5-11, 7-11 తేడాతో ఓడిపోయింది. ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఇది మూడవ సమావేశం, హెడ్‌టు హెడ్ రికార్డు ఇప్పుడు జర్మన్ క్రీడాకారిణికి అనుకూలంగా 2-1తో ఉంది, 2023లో అన్నెట్‌పై మానికా చివరి విజయం సాధించింది. కాగా ఈ టోర్నమెంట్‌లో భారత్ తరపున మిగిలి ఉన్న ఏకైక ఆటగాడు మానవ్ ఠక్కర్ శుక్రవారం తన ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన నాల్గవ సీడ్ ఫెలిక్స్ లెబ్రన్‌తో తలపడనున్నాడు.




## సౌతాఫ్రికా రెండో టెస్టులో..
# భారత్ 255 రన్స్‌తో ఆలౌట్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో అనధికారిక టెస్టు తొలి రోజు భారత్ 255 పరుగుల స్కోరు సాధించింది. పర్యాటక జట్టు బౌలర్లు ఆది నుంచే చెలరేగి, టాపార్డర్‌ను కుదేలు చేయగా, ఆరో నంబర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ శతకొట్టి జట్టును ఆదుకున్నాడు. బెంగుళూరు వేదికగా గురువారం జరిగిన రెండో టెస్టులో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా తొలుత బౌలింగ్ ఎంచుకోగా, బారత్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనింగ్ బ్యాటర్లు కేఎల్ రాహుల్ (19), అభిమన్యు ఈశ్వరన్ (0). వన్‌డౌన్‌లో వచ్చిన సాయి సుదర్శన్ (17), దేవదత్ పడిక్కల్ (5) విఫలమయ్యారు. ఈ దశలో ఐదో స్థానంలో వచ్చిన కెప్టెన్ రిషబ్ పంత్ జట్టును ఆదుకునే క్రమంలో వేగంగా ఆడాడు. మొత్తంగా 20 బంతులు ఎదుర్కొని 3 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 24 పరుగులు చేసి షెపో మొరేకి బౌలింగ్‌లో ఎంజె అకెర్‌మన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. హర్ష్ దూబే (14), ఆకాశ్ దీప్ (0)లను కూడా దక్షిణాఫ్రికా త్వరత్వరగా ఔట్ చేసింది. అయితే ధ్రువ్ జురెల్ అద్భుత శతకంతో మెరిశాడు. మొత్తంగా 175 బంతులు ఎదుర్కొని 132 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆఖర్లో టెయిటెండర్లు కుల్దీప్ యాదవ్ (20), మొహమ్మద్ సిరాజ్ (15) వికెట్ పడకుండా జాగ్రత్తపడుతూ జూరెల్‌కు సహకరించారు. ఈ క్రమంలో 77.1 ఓవర్ వద్ద ప్రసిద్ కృష్ణ (0) పదో వికెట్‌గా వెనుదిరగడంతో భారత్ ఇన్నింగ్స్ ముగిసిపోయింది. తొలి రోజు పూర్తయ్యే సరికి 77.1 ఓవర్లలో 255 పరుగులు చేసి భారత్ ఆలౌట్ అయింది.

# ఆసియా కప్‌లో ‘ఆపరేషన్ సిందూర్’

## పాక్ బౌలర్ సస్పెన్షన్.. టీమ్ఇండియా కెప్టెన్‌కు భారీ జరిమానా



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 సందర్భంగా జరిగిన వివాదాలపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కఠినమైన వైఖరిని తీసుకుంది. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌ల సమయంలో ఆటగాళ్ళు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఐసీసీ పేర్కొంది. ఈ క్రమంలో వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు ఇండియన్ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. దుబాయ్‌లో తాజాగా జరిగిన బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు అతని మ్యాచ్ ఫీజులో 30 జరిమానా విధించగా, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్‌కు రెండు వన్డేల సస్పెన్షన్ విధించింది. అంతేకాకుండా బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, సాహిబ్‌జాదా ఫర్హాన్ వంటి ఆటగాళ్లపై కూడా వివిధ క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. కాగా సెప్టెంబర్ 14వ తేదీ మ్యాచ్‌తో పాకిస్తాన్, భారత్ మధ్య వివాదం ప్రారంభమైంది. ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన తొలి మ్యాచ్ సందర్భంగా ఆటగాళ్ల మధ్య వాగ్వాదం వివాదానికి దారితీసింది. మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ విచారణలో, సూర్యకుమార్ ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.21 కింద దోషిగా తేలింది. అతనికి మ్యాచ్ ఫీజులో 30 జరిమానా విధించడం సహా, 2 డీమెరిట్ పాయింట్లు ఇచ్చారు. అలాగే పాకిస్తాన్‌కు చెందిన సాహిబ్‌జాదా ఫర్హాన్‌కు హెచ్చరిక చేస్తూ, ఒక డీమెరిట్ పాయింట్ లభించింది. ఇక రౌఫ్‌కు కూడా జరిమానా 2 డీమెరిట్ పాయింట్లు లభించాయి. ఆసియాకప్ ఫైనల్‌లో కూడా అదే తప్పు పునరావృతమైంది. సెప్టెంబర్ 21, 28 మ్యాచ్‌లలో వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. ఫైనల్‌లో జస్ప్రీత్ బుమ్రాపై ఐసీసీ ఆర్టికల్ 2.21 కింద అభియోగం మోపింది. దీంతో ఒక హెచ్చరిక, ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చింది. హారిస్ రౌఫ్ కూడా అదే నేరానికి పాల్పడినట్లు తేలింది. రిచీ రిచర్డ్‌సన్ అధ్యక్షతన జరిగిన విచారణలో, అతనికి మళ్ళీ 30 శాతం జరిమానా విధించారు. రెండు అదనపు డీమెరిట్ పాయింట్లు విధించగా, దీంతో రవూఫ్ మొత్తం నాలుగు డీమెరిట్ పాయింట్స్ చేరుకుంది. హారిస్ రవూఫ్ రెండు మ్యాచ్‌ల సస్పెన్షన్ వేటు పడింది.



# ఆస్ట్రేలియాపై 48 పరుగులతో భారత్ విజయం

**న్యూఢిల్లీ:** ఉత్కంఠభరిత పోరులో ఆస్ట్రేలియాపై భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగో మ్యాచ్ గురువారం జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తొలి 3 ఓవర్లలో 20 పరుగులు మాత్రమే వచ్చినా, వికెట్లు కోల్పోకుండా జాగ్రత్తపడింది. పవర్‌ప్లే ముగిసే సమయానికి వికెట్ కోల్పోకుండా 49 పరుగులు చేసింది. శుభమన్ గిల్ (26), అభిషేక్ శర్మ (22) క్రీజ్‌లో నిలబడ్డారు. అభిషేక్ (28) ఆడమ్ జంపా బౌలింగ్‌లో టిమ్ డేవిడ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. శివమ్ దూబే (22), శుభమన్ గిల్ (46) నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ కాగా, సూర్యకుమార్ యాదవ్ (20) జేవియర్ బార్ట్‌లెట్ బౌలింగ్‌లో టిమ్ డేవిడ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అలాగే తిలక్ వర్మ (5), జీగేష్ శర్మ (3), వాషింగ్టన్ సుందర్ (12) ఔటయ్యారు. చివరకు భారత్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. 168 పరుగుల లక్ష్యంతో ఆస్ట్రేలియా తొలి పవర్‌ప్లేలో 48 పరుగులు చేసి ఒక వికెట్ కోల్పోయింది. అక్షర్ పటేల్ ఐదవ ఓవర్‌లో మాథ్యూ షార్ట్‌ను (25) పెవిలియన్‌కు పంపిడు. అక్షర్ జోష్ ఇంగ్లిస్‌ను (12) వద్ద క్లీన్ బౌల్డ్ చేశాడు. మిచెల్ మార్ష్ (30) శివమ్ దూబె బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. టిమ్ డేవిడ్ (14) శివమ్ దూబె బౌలింగ్‌లో సూర్యకుమార్ యాదవ్ చేతికి చిక్కాడు. జోష్ ఫిలిప్ (10) అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తికి క్యాచ్ ఇచ్చి ఔట్ కాగా, గ్లెన్ మాక్స్‌వెల్ (2) వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. చివర్లో వాషింగ్టన్ సుందర్ అద్భుతమైన బౌలింగ్ చేశాడు. 17వ ఓవర్‌లో మార్కస్ స్టోయినిస్‌ను ఎల్‌బిడబ్ల్యు చేసి, తర్వాతి బంతికే జేవియర్ బార్ట్‌లెట్‌ను ఔట్ చేసి ఆస్ట్రేలియా ఆశలను దెబ్బతీశాడు. జస్‌ప్రీత్ బుమ్రా చివరి ఓవర్‌లో బెన్ ద్వార్షుయిస్‌ను బౌల్డ్ చేయడంతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 18 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 118 పరుగుల వద్ద ముగిసింది.

## వాణిజ్యం

# చైనా టు భారత్..

## రూ.90 వేల కోట్ల పెట్టుబడులతో జపాన్ కంపెనీలు!




**న్యూఢిల్లీ, నవంబరు 6:** జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీలు టయోటా, హోండా, సుజుకి భారత్‌లో భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. చైనాపై ఆధారపడటాన్ని తగ్గిస్తున్న కంపెనీలు భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా గుర్తించాయి. ఈ మూడు కంపెనీలు భారత్‌లో సుమారు 11 బిలియన్ల (సుమారు రూ.90వేలకోట్లు) పెట్టుబడులు పెడుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ టయోటా భారత్‌లో దాదాపు 40 శాతం మార్కెట్ వాటాను కలిగిఉన్న సుజుకి రెండూ పెట్టుబడులు పెట్టినట్లుగా ప్రకటించాయి. హోండా తన ఎలక్ట్రిక్ కార్ల ఉత్పత్తి, ఎగుమతి కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పింది. జపాన్ కార్ కంపెనీలు మార్కెట్‌తో పాటు తయారీ విషయంలో చైనా అంటేనే భయపడుతున్నాయి. చైనాలో ఈవీ విభాగంలో కొనసాగుతున్న ధరల యుద్ధం జపనీస్ ఆటోమేకర్స్ లాభాలు ఆర్జించడం కష్టతరంగా మారిందని నిపుణులు పేర్కొంటున్నారు. చైనా ఆటోమేకర్స్ ఆగ్నేయాసియాలో తమ ఉనికిని విస్తరిస్తున్నాయి. దాంతో జపాన్‌కు ప్రత్యక్షంగా సవాల్‌గా మారుతున్నది. 2021- 24 మధ్య భారత్ రవాణారంగంలో (ఆటోమొబైల్స్ సహా) జపాన్ పెట్టుబడి ఏడు రెట్లు పెరిగి 294 బిలియన్ యెన్‌లు అంటే సుమారు రూ.16వేలకోట్లకు చేరింది. చైనాలో పెట్టుబడి 83 శాతం తగ్గి 46 బిలియన్ యెన్‌లకు చేరుకుంది.టయోటా దక్షిణ భారత్‌లోని ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏటా లక్షవాహనాలకు పెంచుతామని, మహారాష్ట్రలో కొత్త ప్లాంట్‌ను నిర్మిస్తామని గతేడాది ప్రకటించింది. ఇది 2030కి ముందు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది కంపెనీ మొత్తం సామర్థ్యాన్ని ఏటా మిలియన్ వాహనాలకుపైగా పెంచనున్నది. సుజుకి తన భారతీయ యూనిట్ మారుతి సుజుకి ద్వారా 8 బిలియన్ డాలర్ల (రూ.67వేలకోట్లు) పెట్టుబడి పెడుతోంది. భారత్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని సంవత్సరానికి 2.5 మిలియన్ల నుంచి నాలుగు మిలియన్లకు కార్లకు పెంచనున్నది. హోండా భారత్‌ను ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన వ్యూహంలో కీలక భాగంగా చేస్తోంది. భారత్‌లో ‘జీరో సిరీస్’ ఎలక్ట్రిక్ కార్లను తయారు చేసి 2027 నుంచి జపాన్, ఇతర ఆసియా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ యోచిస్తున్నది. యూఎస్ తర్వాత భారత్ తమకు రెండో కీలకమైన మార్కెట్ అని హోండా సిఇఒ పేర్కొన్నారు. భారతదేశ సగటు జిడిపి వృద్ధి 8శాతం, పిఎం మోడీ మేక్ ఇన్ ఇండియా విధానం విదేశీ కంపెనీలకు పెట్టుబడులకు ఆకర్షణీయంగా మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. చైనా కంటే భారత్ మార్కెట్‌లో జపాన్ కంపెనీలకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు. ఇకపై కేవలం ఒక ప్రధాన మార్కెట్ మాత్రమే కాకుండా రాబోయే దశాబ్దంలో జపాన్‌కు అత్యంత ముఖ్యమైన ఆటో తయారీ కేంద్రంగా మారే దిశగా భారత్ పయనిస్తోందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఎల్ఐసి నికరలాభం రూ.10,098 కోట్లు!




**న్యూఢిల్లీ, నవంబరు 6:** ప్రభుత్వరంగంలోని జీవితబీమా సంస్థ గురువారం త్రైమాసిక ఫలితాలుప్రకటించింది. నికరలాభాలు రెండోత్రైమాసికంలో 10,098 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో 7728.68 కోట్లతోపోలిస్తే 31శాతం పెరిగినట్లు ఎల్ఐసి ప్రకటించింది. నికర ప్రీమియం రాబడులు ఈత్రైమాసికంలో 1,26,930.04 కోట్లుగా ఉన్నాయి. ఈ ఏడాది మొదటి ఆరునెలల్లో ఎల్ఐసి నికరలాభం రూ.21,040 కోట్లకు చేరింది. ఏటికేడాది చొప్పునచూస్తే 16.36శాతం వృద్ధిని నమోదుచేసింది. ఈత్రైమాసికంలో నికర ప్రీమియం రాబడులు 1,26,930.04 కోట్లుగా ఉంది. వార్షికపద్ధతిలో 5.5శాతం వృద్ధిననమోదుచేసింది. ఆరునెలల కాలంలో మొత్తం ప్రీమియం వసూళ్లు 5.14శాతం వృద్ధిని నమోదుచేసి 2,45,680 కోట్లు రాబడులు సాధించింది. ఫలితాలు ప్రకటించేనాటికి బిఎస్ఇలో ఎల్ఐసి షేర్లు 895.45గాను, ఎన్ఎస్ఇలో 896.10గాను ట్రేడ్ అయ్యాయి. వ్యాపారపరంగాచూస్తే మొదటి ఆరు నెలల కాలంలో ఎల్ఐసి తన వ్యూహాన్ని ఉత్పత్తుల విస్తరణలోచూపించింది. తాము లిస్టింగ్ అయిన ప్పటినుంచి ఉత్పత్తుల విస్తరణవైపు ఫోకస్‌పెంచామని సిఇఒ ఆర్ దొరైస్వామి చెప్పారు. ఎల్ఐసి వ్యయాల నిష్పత్తి కూడా 146 బేసిస్ పాయింట్లు క్షీణించి 11.28శాతానికి చేరాయి. ఎల్ఐసి నిర్వహణాస్తులు 57,22,896 కోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది 55,39,516 కోట్లనుంచి 31శాతం పెరిగినట్లు ప్రకటించింది.

# దాతల్లో మేటి శివనాడార్!

## అంబానీ, బజాజ్‌లు ఆ తర్వాతే!



**న్యూఢిల్లీ, నవంబరు 6:** దేశంలో భూరి విరాళాలు అందించే కార్పొరేట్ దిగ్గజాల్లో శివనాడార్ ముందున్నారు. గడచిన ఐదేళ్లలో ఆయన వరుసగా భారీ ఎత్తున విరాళాలుప్రకటిస్తూనే ఉన్నారు. శివనాడార్ ఫౌండేషన్‌నుంచి ఆయన 2025లో ఇప్పటివరకూ 2708 కోట్లు విరాళంగా ఇచ్చారు. అంటే రోజుకు 7.08 కోట్లు విరాళంగా ఇస్తున్నా కార్పొరేట్ దిగ్గజంగా నిలిచారు. గత ఏడాదికంటే 26శాతం ఎక్కువమొత్తం విరాలాలకు కేటాయించారు. విద్య, కళలు, సాంస్కృతిక రంగాలపైనే ఆయన ఎక్కువ ఫోకస్‌పెట్టారు. దేశంలోని పదిమంది విరాళ దాతలమొత్తం 5834 కోట్లుగా ఉన్నాయి. ముకేష్ అంబాని ఆయన కుటుంబం రెండోస్థానంలో ఉంది. 626 కోట్లు విరాళాలుగా ప్రకటించింది. గత యేడాదికంటే 54శాతం విరాళాలు పెరిగాయి. రిలయన్స్ ఫౌండేషన్‌నుంచి హెల్త్‌కేర్, విద్య, గ్రామీణ పరివర్తనం విభాగాలకు విరాళాలు అందచేస్తారు. ఇక బజాజ్ కుటుంబం 446 కోట్లు ఇచ్చింది.

జమ్నాలాల్ బజాజ్‌ట్రస్టునుంచి విరాళాలు ఇస్తారు. కుమార మంగళం బిర్లా ఆయన కుటుంబం 440 కోట్లు, గౌతమ్ ఆదాని ఆయన కుటుంబం 386 కోట్లు విరాళాలుఇచ్చాయి. వీరుకాకుండా నందన్ నీలేకని రూ.365కోట్లు, హిందూజా కుటుంబం రూ.298 కోట్లు, రోహిని నీలేకని రూ.204 కోట్లు సుధీర్ సామిర్ మెహతా రూ.189 కోట్లు, సైరస్ అదర్ పూనావాల్లా రూ.173 కోట్లు తమ బాధ్యతగా విరాళాలు ఇచ్చారు. రూ.100 కోట్లకుపైబడి విరాళం ఇచ్చిన కార్పొరేటల్లు 2018లో కేవలం ఇద్దరు మాత్రమేఉంటే ఇపుడు 18 మందికి పెరిగారు. 50 కోట్లకుమించి 33మంది, 20 కోట్లకు పైబడి రూ.70 కోట్లుఇచ్చారు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరు చొప్పున చూస్తే 54కోట్లుగా ఇచ్చారు. విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయించారు. 4166కోట్లు 107మంది దాతలు నుంచి అందాయి. ఫార్మారంగంలో ఎక్కువ మొత్తం అందితే సాఫ్ట్‌వేర్, ఆటోమోటివ్, పెట్రోకెమికల్స్ రంగాలు కూడా ఎక్కువఉన్నాయి. విరాళాల రాజధానిగా ముంబయి మహానగరం నిలిచింది. మేజర్ దాతల్లో 28శాతం ఇక్కడివారే. ఇక కార్పొరేట్ సామాజిక బాధ్యతల ఫండింగ్‌లో రిలయన్స్ అగ్రగామిగా ఉంది. రూ.1309 కోట్లు కేటాయించింది. చట్టప్రకారం రూ.261 కోట్లు ఇస్తేచాలు అయితే రిలయన్స్ మాత్రం 1309 కోట్లు ఇచ్చింది. ఇక రుంగ్టాసన్స్, జిందాల్‌స్టీల్ అండ్ పవర్‌లు కూడా సిఎస్ఆర్‌లో పరిమితులు అధిగమించాయి.

# సేవలరంగంలో మందగించిన వృద్ధి!





**న్యూఢిల్లీ, నవంబరు 6:** భారత్ సేవల రంగం వృద్ధి గత నెలలో మందగించింది. భారీ వర్షాలు వరదలు ప్రకృతి బీభత్సాలు వంటి వాటివల్ల ఉత్పత్తికూడా కొంతమేర కుంటుపడింది. మిగిలిన రంగాల్లో మాత్రం జిఎస్టీ ఉపశమనంతో కొంతమేర పెరిగినట్లు హెచ్ఎస్‌బిసి ఇండియా వెల్లడించింది. సంస్థ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచీ అక్టోబరులో 58.9 పాయింట్లకు పడిపోయింది. అదే అంతకుముందు సెప్టెంబరు నెలలో 60.9 పాయింట్లుగా నమోదయింది. మేనెలనుంచి చూస్తే విస్తరణ మందగమనంతో ఉందని హెచ్ఎస్‌బిసి వెల్లడించింది.

అయితే తటస్థ మార్కు 50 పాయింట్లను అధిగమించింది. అలాగే దీర్ఘకాలిక సగటు 54.3 పాయింట్లను కూడా బ్రేక్‌చేసి కొంతమేర పర్వాలేదనిపించింది. అలాగే ఉత్పత్తి పిఎంఐ సూచీ కూడా 52.9 పాయింట్లనుంచి 53.3 పాయింట్లకు పెరిగింది. ప్రైవేటురంగంలో ఉత్పత్తి మరింత పెరుగు తుందని అంచనా.

# ఒక్కో గ్రాముకు రూ.9121 రిటర్నులు!

## మెచ్యూరిటీకి వచ్చిన గోల్డ్‌బాండ్లకు బంపర్ ఆఫర్లు




**న్యూఢిల్లీ, నవంబరు 6:** ఆర్‌బిఐ విడుదలచేస్తున్న సార్వభౌమ గోల్డ్ బాండ్స్ ఈసారి ఇన్వెస్టర్లకు కనక వర్షం కురిపించాయి. 8యేళ్ల కాలపరిమితితో జారీచేసిన ఈ బాండ్లలోపెట్టుబడి పెట్టినవారికి తాజాగా 316శాతం లాభాలు వచ్చాయి.గ్రాముకు రూ.9121 చొప్పున లాభం వచ్చింది. బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగినవేళ ఈ బాండ్లలో పెట్టుబడులు పెట్టినవారికి భారీ స్థాయిలో రిటర్నులు వస్తున్నాయి. 2017 నవంబరు ఆరున జారీచేసిన పసిడిబాండ్లకు సంబంధించి విముక్తి తేదీని ఆర్‌బిఐ ప్రకటించింది. 2017-18 సిరీస్-6 బాండ్లకు సంబంధించి అప్పటిధర రూ.2895గా నిర్ణయించారు. ఆన్‌లైన్ కొనుగోలుచేసినవారికి మరో రూ.50 డిస్కౌంట్ ఇచ్చింది. కాలపరిమితి ఎనిమిదేళ్ల పూర్తికావడంతో మెచూరిటీకి వచ్చాయి.999 స్వచ్ఛత కలిగిన బంగారంధరలను ఇపుడురూ.12,066గాప్రకటించింది. ఈ మొత్తం నుంచి కొనుగోలుధరను మినహాయిస్తే ఒక్కోగ్రాముపై రూ.9121 రిటర్నులు వచ్చాయని అంచనా. ఈమొత్తాన్నే పర్సంటేజిల్లో లెక్కిస్తే 316శాతంగా ఉంటుంది. దీనికి ఏటా చెల్లించే వడ్డీ 2.5శాతం అదనంగా ఉంటుంది. ఆర్‌బిఐ ఈ ధరలు నిర్ణయించేముందు ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్‌నిర్ణయించిన సగటుధరను పరిగణనలోనికి తీసుకుని ఆర్‌బిఐ ధరలు ప్రకటిస్తుంది. అ విధానంలో గ్రాముధర రూ.12,066గా ప్రకటించింది. ఈ బాండ్లపై వచ్చిన రిటర్నులకు ఒక్కరూపాయికూడా పన్ను చెల్లించాల్సిన పనిలేదని వెల్లడించింది. అయితేప్రస్తుతం ఖజానాపై భారం పడుతుండటంతో బాండ్ల జారీకి తాత్కాలిక విరామం ప్రకటించింది.

# నష్టాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ..



**ముంబయి, నవంబరు 6:** స్టాక్ మార్కెట్లలో వరుసగా మూడో రోజు కూడా సూచీలు నష్టాలను మూటగట్టుకున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం 1,067 కోట్ల రూపాయల విలువైన షేర్లను అమ్మడం మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీసింది. గత ఐదు సెషన్లలో విదేశీ మదుపర్లు 15 వేల కోట్ల రూపాయల విలువైన షేర్లను అమ్మేశారు. అలాగే అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, మెటల్, ఫైనాన్సియల్, ఐటీ, ఎఫ్ఎమ్‌సీజీ సెక్టార్లలో అమ్మకాలు ప్రతికూలంగా మారాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి.గత సెషన్ ముగింపు 83,459తో పోల్చుకుంటే బుధవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. మధ్యాహ్నం సమయంలో కాస్త పుంజుకున్న సూచీలు మళ్లీ చివరి గంటలో నష్టాల వైపు పయనించాయి. చివరకు సెన్సెక్స్ 148 పాయింట్ల నష్టంతో 83,311వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 87 పాయింట్ల నష్టంతో 25,509 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఆస్ట్రాల్‌లిమిటెడ్, ఆసియన్ పెయింట్స్, పేటీఎమ్,మనప్పురం ఫైనాన్స్, ఇండస్‌టవర్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. డెలివరీ, గ్రాసిమ్, ఇండియన్ హోటల్స్, బ్లూ స్టార్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ272పాయింట్లు కోల్పోయింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 568 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.61గా ఉంది.

7-11Pg5-fff.qxd:7-11Pg5-fff.qxd 1/1/02 6:26 AM Page 1



## ఇక న్యూయార్క్ ప్రజలు
# ఫ్లోరిడాకు పారిపోవాల్సిందే

### మమ్దానీ మేయర్ కావడంపై ట్రంప్ వ్యాఖ్యలు

### కమ్యూనిస్టును ఎంచుకున్న ఫలితం ప్రజలే చూస్తారని విమర్శ



**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 యేళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం తర్వాత మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని మరోసారి విమర్శించిన ఆయన.. న్యూయార్క్ నగరం కమ్యూనిస్టు క్యూబా, సోషలిస్టు వెనుజులా వలే మారుతుందని విమర్శలు గుప్పించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 'గత యేడాది నవంబరు 5న ఏర్పడిన ప్రభుత్వం (అధ్యక్షుడిగా తన విజయాన్ని ఉద్దేశించి) సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించింది. ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం' అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలా ఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ చైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. వీటిని ఉద్దేశించి ట్రంప్ మాట్లాడారు. 'డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్టును మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుంది' అని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10 మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బడ్జెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు వంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.

# భాగల్పూర్ ఊచకోత మరకలను తుడిచేయలేం



- వాళ్లదంతా విభజన రాజకీయం
- కాంగ్రెస్-ఆర్‌జెడిలపై మోడీ ఫైర్
- మళ్లీ ఎన్‌డిఏదే విజయమన్న ప్రధాని

**భాగల్పూర్(బీహార్), నవంబరు 6:** బీహార్‌ను కుల, మత ప్రాతిపదికన కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు విభజించాయి... భాగల్పూర్ ఊచకోత మరకలను కాంగ్రెస్ ఎప్పటికీ కడగలేదని అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం భాగల్పూర్ ఎన్నికల సభలో ప్రధాని మాట్లాడుతూ... "బీహార్‌ను ఆర్‌జెడి కుల అల్లర్లలో ముంచింది. కాంగ్రెస్ మత ఘర్షణలను ప్రేరేపించింది. సిక్కుల హత్యల మరకను చెరిపివేయలేనట్లే, భాగల్పూర్ ఊచకోత మరకను కాంగ్రెస్ రికార్డు నుండి ఎప్పటికీ తొలగించలేము" అని అన్నారు. ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్న ఓట్ల రాజకీయాలు బీహార్ యువతను వలసల్లోకి నెట్టాయని ఆరోపణలు గుప్పించారు. విధ్వంస రాజకీయాలను ఆచరించే వారికి బీహార్ అభివృద్ధి నచ్చదు, వారి దుష్కార్యాల కారణంగా, బీహార్ యువత వలసల శాపాన్ని అనుభవించాల్సి వచ్చింది. బీహార్ యువత బీహార్‌లో పనిచేసి బీహార్‌కు కీర్తిని తీసుకురావాలని ఎన్‌డిఏ నిశ్చయించుకుందన్నారు. కాంగ్రెస్, ఆర్‌జెడి కూటమిలో కూడా ఐక్యంగా లేవన్నారు. వారికి అధికారంతో సంబంధం లేదు, అయినప్పటికీ వారిలో ఒకరినొకరు తక్కువ చేసుకోవడంలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆర్‌జెడి నాయకుల పోస్టర్లున్నాయి, అందులో ఒక్క కాంగ్రెస్ నాయకుడినైనా చూస్తున్నారు అంటూ సభికులను ప్రధాని మోడీ ప్రశ్నించారు. మరోవైపు కాంగ్రెస్ ర్యాలీలలో ఆర్‌జెడి నాయకుల పేర్లు ఉండటం లేదు. ఒకరి నీడకు ఒకరు భయపడేంత అంటరానితనం ఉంది. అందుకే ఆర్‌జెడి చేసిన ప్రకటనలపై కాంగ్రెస్ నాయకులు మౌనంగా ఉన్నారని మోడీ విమర్శలు గుప్పించారు. అంతకు ముందు అరారియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ మహాకూటమిని లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు గుప్పించారు. 15 ఏళ్ల ఆర్‌జెడీ జంగిల్ రాజ్ వల్ల రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. జంగిల్ రాజ్ కాలంలో ఎన్ని ఎక్స్‌ప్రెస్ వేలు, వంతెనలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, టూరిస్ట్ సర్క్యూట్‌లు నిర్మించారు అంటే వచ్చే సమాధానం సున్నా అని మోడీ విమర్శించారు. 1990 నుంచి 2005 వరకు సాగిన జంగిల్ రాజ్ వల్ల యావత్ బీహార్ రాష్ట్రం నాశనమైందన్నారు.

ప్రభుత్వాన్ని నడుపుతున్నామనే పేరుతో ఖజానాను ఆర్‌జెడి లూటీ చేసిందని ఆరోపించారు. "పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేస్తున్న ప్రజలకు నా అభినందనలు. అందరూ తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలి. మళ్లీ తప్పకుండా ఎన్‌డిఏ కూటమే గెలుస్తుంది. రాష్ట్ర ప్రజలంతా ఇదే అనుకుంటున్నారు. రాష్ట్ర ప్రజల స్వప్నాలను, లక్ష్యాలను సాకారం చేయడమే మోడీ పని. ఇది మోడీ గ్యారంటీ అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.



## కర్ణాటక సిఎం సిద్దరామయ్యకు ఎదురు దెబ్బ..

### అప్పీల్‌కు హైకోర్టు తిరస్కృతి

**బెంగళూరు, నవంబర్ 6:** కర్ణాటక హైకోర్టులో సిద్ధరామయ్య సర్కార్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ సంస్థల కార్యకలాపాలను పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై గతంలో హైకోర్టు ధార్వాడ్ సింగిల్ జడ్జి బెంచ్ స్టే ఇచ్చింది. సింగిల్ జడ్జి నిర్ణయాన్ని ప్రభుత్వం సవాల్ చేసింది. స్టే విషయంలో అదే బెంచ్‌కు వెళ్లాలని న్యాయమూర్తులు ఎస్‌జి పండిట్, గీతా కేబిలతో కూడిన డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి సూచించింది. అయితే, సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ప్రాంగణాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని నిర్వహించే ముందు ప్రైవేట్ సంస్థలు పరిపాలనా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా కార్యక్రమం, ఊరేగింపు నిబంధనల ప్రకారం చట్టవిరుద్ధమని పేర్కొంది.

# డ్రగ్స్‌కోసం దక్షిణాదివైపు చూపు!

## ఎల్టీటిఇతో డి గ్యాంగ్ సంప్రదింపులు



**న్యూఢిల్లీ, నవంబరు 6:** దేశంలో అండర్‌వరల్డ్ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా ఉన్న దావూద్ ఇబ్రహీం సిండికేట్ (డీగ్యాంగ్) ఇప్పుడు తన డ్రగ్స్ వ్యాపారాన్ని దక్షిణ భారతదేశానికి విస్తరించేందుకు భారీ కుట్రలుస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో కార్యకలాపాలు దెబ్బతినడంతో దక్షిణాది మార్కెట్‌పై కన్నేసింది. ఇందుకోసం ఒకప్పటి శ్రీలంక మిలిటెంట్ సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) నెట్‌వర్క్‌ను వాడుకునేందుకు ప్రయత్నిస్తోందని భారత నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ రెండు ప్రమాదకర శక్తులు చేతులు కలపడం దేశ భద్రతకు పెను సవాల్‌గా మారనుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిఘా వర్గాలు సేకరించిన సమాచారం ప్రకారం, డీగ్యాంగ్ సభ్యులు శ్రీలంక, భారత్‌లోని మాజీ ఎల్‌టీటీఈ కార్యకర్తలు, సానుభూతిపరులతో సంప్రదింపులు జరుపుతున్నారు. డ్రగ్స్ రవాణాకు అనువైన మార్గాలను గుర్తించి, వ్యాపారాన్ని నడిపించేందుకు వారి సహాయం కోరుతున్నారు. శ్రీలంక సైన్యం చేతిలో దారుణంగా దెబ్బతిని, నిధుల కొరతతో బలహీనపడిన ఎల్‌టీటీఈకి ఇది ఒక అవకాశంగా కనిపిస్తోంది. డీగ్యాంగ్‌తో పొత్తు ద్వారా వచ్చే డబ్బుతో మళ్లీ పుంజుకోవాలని, కొత్తగా సభ్యులను చేర్చుకుని, ఆయుధాలు సమకూర్చుకోవాలని ఎల్‌టీటీఈ భావిస్తున్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సైతం తన దర్యాప్తులో గుర్తించింది. ఈ కలయిక ఇరు వర్గాలకూ ప్రయోజనకరంగా ఉంది. డీగ్యాంగ్‌కు డబ్బు, వనరులు ఉన్నాయి. కానీ, దక్షిణాదిలోని భూ, సముద్ర మార్గాలపై వారికి పట్టు లేదు. మరోవైపు ఎల్‌టీటీఈకి ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉంది. వారి నెట్‌వర్క్, అనుభవం డీ గ్యాంగ్‌కు డ్రగ్స్ రవాణాలో కీలకం కానున్నాయి. గతంలో పాక్ జలసంధి మీదుగా జరిగే డ్రగ్స్ దందా మొత్తం ఎల్‌టీటీఈ నియంత్రణలోనే ఉండేది. 1980ల నుంచే ఈ వ్యాపారంలో ఉన్న ఎల్‌టీటీఈ, శ్రీలంకను అంతర్జాతీయ డ్రగ్స్ రవాణాకు కేంద్రంగా మార్చింది. సుమారు మూడేళ్ల క్రితం కూడా ఎల్‌టీటీఈ సభ్యులు శ్రీలంక నుంచి భారత్‌కు ఆయుధాలు, డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తూ లక్షద్వీప్ వద్ద అధికారులకు పట్టుబడ్డారు. ఇప్పుడు డీగ్యాంగ్‌తో జతకట్టడం ద్వారా వారి కార్యకలాపాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఎల్‌టీటీఈ పునరుజ్జీవం ప్రస్తుత పరిస్థితుల్లో కష్టమేనని అధికారులు భావిస్తున్నప్పటికీ, డీగ్యాంగ్ దక్షిణాది మార్కెట్‌ను చేజిక్కించుకోవడం మాత్రం అతిపెద్ద ముప్పుగా పరిగణిస్తున్నారు. డీగ్యాంగ్, ఎల్‌టీటీఈల ఈ కొత్త బంధం భద్రతా సంస్థలకు పెను తలనొప్పిగా మారింది.

# బిగ్‌టికెట్ డ్రాలో పావుకిలో బంగారం విజేత!

**దుబాయి, నవంబరు 6:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో నివసిస్తున్న ఓ ప్రవాస భారతీయుడిని అదృష్టం వరించింది. దుబాయ్‌లో నిర్వహించిన ప్రఖ్యాత బిగ్ టికెట్ ఈడ్రాలో ఏకంగా పావు కిలో బంగారం గెలుచుకున్నారు. దీంతో ఆయన ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కేరళకు చెందిన నితిన్ కున్నత్ రాజ్, ఉపాధి నిమిత్తం 2016 నుంచి దుబాయ్‌లో నివసిస్తున్నారు. ఇటీవల ఆయన తన స్నేహితులతో కలిసి కొనుగోలు చేసిన టికెట్‌కు ఈ జాక్‌పాట్ తగిలింది. డ్రా నిర్వాహకులు నితిన్‌కు ఫోన్ చేసి విషయం చెప్పగా, ఆయన తొలుత నమ్మలేదు. ఎవరో సరదాకి చేస్తున్నారని భావించారు. అయితే, వారు టికెట్ నంబర్ 35 1853 సహా పూర్తి వివరాలు చెప్పడంతో ఆశ్చర్యపోయారు. ఈ డ్రాలో ఆయన 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 250 గ్రాముల బంగారు కడ్డీని గెలుచుకున్నారు. భారత కరెన్సీలో దీని విలువ సుమారు రూ. 30 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ టికెట్‌ను తాను మరో 10 మంది స్నేహితులతో కలిసి వేర్వేరు పేర్లతో కొనుగోలు చేశానని నితిన్ తెలిపారు. గెలుచుకున్న ఈ బహుమతిని వారందరితో పంచుకుంటానని స్పష్టం చేశారు. తన జీవితంలో ఇలాంటి అదృష్టం వరించడం ఇదే మొదటిసారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కాగా, ఇటీవల ఇదే బిగ్ టికెట్ సిరీస్ 280 డ్రాలో మరో ప్రవాస భారతీయుడైన శరవణన్ వెంకటాచలం 25 మిలియన్ల దిర్హామ్‌లు అంటే మన కరెన్సీలో సుమారు రూ. 60.42 కోట్లు గెలుచుకున్నారు. భారతీయులు తరచూ ఈ డ్రాలో విజేతలుగా నిలుస్తుండటం గమనార్హం.

# ఉద్రిక్తతలు మళ్లీ రాజేస్తున్న పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలు!



**ఇస్లామాబాద్,నవంబరు 6:**, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య శాంతి స్థాపనే లక్ష్యంగా ఇస్తాంబుల్‌లో చర్చలు ఆరంభానికి ముందు పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలు రెండుదేశాలమధ్య ఉద్రిక్తతలను మళ్లీ రాజేస్తున్నాయి. తాలిబన్ ప్రభుత్వంతో యుద్ధం తప్పదని, అదే ఏకైక మార్గమని హెచ్చరించడం కలకలం రేపుతోంది. ఈ వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరగా, శాంతి యత్నాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్లతో సైనిక ఘర్షణే పరిష్కారమా?' అని విలేకరి అడిగిన ప్రశ్నకు అవును, యుద్ధం జరుగుతుందని ఖ్వాజా ఆసిఫ్ బదులిచ్చారు. సరిహద్దుల్లో వారాలుగా కొనసాగుతున్న భీకర దాడులు, డ్రోన్ దాడులకు ముగింపు పలకాలని టర్కీ, ఖతార్ మధ్యవర్తిత్వంతో నేటి నుంచి చర్చలు జరగనుండగా ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఉగ్రవాదులకు కాబూల్ ఆశ్రయం ఇస్తోందని, సరిహద్దులు దాటి దాడులకు పాల్పడుతున్నా తాలిబన్లు పట్టించుకోవడం లేదని ఆసిఫ్ ఆరోపించారు. మరోవైపు, పాకిస్థాన్ తమ పౌరులపై డ్రోన్ దాడులకు పాల్పడుతోందని, ఐసిస్ ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నా మౌనంగా ఉందని ఆఫ్ఘనిస్థాన్ ఆరోపిస్తోంది. గత నెల దోహాలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని కాపాడేందుకు ఇస్తాంబుల్‌లో ఈ చర్చలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 30న జరిగిన గత విడత చర్చలు వాడీవేడిగా ముగిసినా, కాల్పుల విరమణను పొడిగించేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. తాజా చర్చల్లో ఆఫ్ఘన్ బృందానికి ఇంటెలిజెన్స్ చీఫ్ అబ్దుల్ హక్ వాసిఖ్, పాక్ బృందానికి జాతీయ భద్రతా సలహాదారు, ఐఎస్ఐ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ముహమ్మద్ అసిమ్ నేతృత్వం వహిస్తున్నారు. భద్రతాపరమైన అంశాలకే ఇస్లామాబాద్ ప్రాధాన్యత నిస్తున్నట్లు దీని ద్వారా స్పష్టమవుతోంది. ఈ ఘర్షణల వల్ల ఇరు దేశాల మధ్య వాణిజ్యం పూర్తిగా స్తంభించిపోయింది. పాకిస్థాన్ వాణిజ్య మార్గాలను మూసివేయడంతో, ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన 8,000 కంటైనర్లు పాక్‌లో చిక్కుకుపోయాయని, మరో 4,000 దేశంలోకి ప్రవేశించడానికి వేచి ఉన్నాయని ఆఫ్ఘనిస్థాన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ వెల్లడించింది.

## భారత్, పాక్ యుద్ధం ఆపింది నేనే

### ఏడుకాదు, 8 జెట్లు కూలిపోయాయి: మయామి బిజినెస్ ఫోరంలో అధ్యక్షుడు ట్రంప్

**మయామి(యుఎస్ఎ), నవంబరు 6:** భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, తనవల్లే ఇరు దేశాల మధ్య శాంతి నెలకొందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందాలను రద్దు చేస్తానని బెదిరించడంతోనే అణుశక్తి దేశాలైన భారత్, పాక్‌లు వెనక్కి తగ్గాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆ ఘర్షణలో కూల్చేసిన ఫైటర్ జెట్ల సంఖ్య ఏడు కాదని, ఎనిమిది అని కొత్త లెక్క చెప్పారు. మయామిలో జరిగిన అమెరికా బిజినెస్ ఫోరంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్షుడయ్యాక ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది ఘర్షణలను ఆపేశానని, అందులో భారత్‌పాక్ వివాదం కూడా ఒకటని ట్రంప్ చెప్పుకొచ్చారు. నేను భారత్, పాకిస్థాన్‌లతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నాను. అదే సమయంలో వారు యుద్ధానికి సిద్ధమవుతున్నారని ఓ పత్రికలో చదివాను. ఏడు విమానాలు కూల్చివేశారని, ఎనిమిదోది తీవ్రంగా దెబ్బతిందని తెలిసింది. అంటే దాదాపు 8 విమానాలు కూలిపోయాయి. ఇది యుద్ధమే అని గ్రహించాను. మీరు శాంతికి అంగీకరించకపోతే మీతో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోనని ఇరు దేశాలకు స్పష్టం చేశానని ట్రంప్ వివరించారు. తమ దేశాల వివాదానికి, వాణిజ్యానికి సంబంధం లేదని తొలుత ఇరు దేశాలు వాదించాయని ట్రంప్ తెలిపారు. మీవి అణ్వస్త్ర దేశాలు. ఒకరితో ఒకరు యుద్ధం చేసుకుంటే మీతో నేను వ్యాపారం చేయను అని కరాఖండిగా చెప్పాను. ఆ మరుసటి రోజే ఇరు దేశాలు శాంతికి అంగీకరించాయని నాకు ఫోన్ వచ్చింది. అప్పుడు నేను 'థాంక్యూ, ఇప్పుడు వ్యాపారం చేద్దాం' అన్నాను. ఇదంతా సుంకాల వల్లే సాధ్యమైంది" అని ట్రంప్ చెప్పగానే సభికులు హర్షధ్వానాలు చేశారు. అయితే, ట్రంప్ వాదనను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా ఎలాంటి మధ్యవర్తిత్వం వహించలేదని స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు 26 మంది పౌరులను చంపినందుకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిందని గుర్తుచేసింది.

# మిస్‌వరల్డ్‌పోటీల్లో హైడ్రామా

### వాకౌట్‌చేసిన మిస్ మెక్సికోభామ

**బ్యాంకాక్, నవంబరు 6:** థాయ్‌లాండ్ లో 74వ విశ్వసుందరి పోటీల్లో హైడ్రామా చోటుచేసుకుంది. ఆతిథ్య దేశానికి చెందిన ఓ అధికారికి, మెక్సికో భామకు మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం బహిరంగ క్షమాపణలు చెప్పుకునే వరకు వెళ్లింది. ఈ వివాదం మొత్తం ఫేస్‌బుక్‌లో లైవ్‌స్ట్రీమ్ కావడంతో నెట్టింట్లో వైరల్‌గా మారింది. మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొన్న మిస్ మెక్సికో ఫాతిమా బోష్ ఒక షూట్‌కు హాజరుకాలేదు. మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ నేషనల్ డైరెక్టర్, మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవాత్ ఆమె గైర్హాజరుపై ప్రశ్నించారు. తెలివితక్కువ మనిషి అనే అర్థం వచ్చేలా ఆమెను నిందించారు. దాంతో ఆమె ఎదురుతిరిగారు. మీరు మమ్మల్ని గౌరవించినట్లే మేం మిమ్మల్ని గౌరవిస్తాం. ఇక్కడ నేను నా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా. నా దేశ సంస్థతో మీకు ఏదైనా సమస్య ఉంటే అందులోకి నన్ను లాగకండి' అని తీవ్రంగా స్పందించారు. 'ముందుగా నా మాట విని, ఆ తర్వాత వాదించండి' అంటూ నవాత్ బదులిచ్చారు. ఆ విధంగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం ఫాతిమాతోపాటు మరికొన్ని దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు వేదిక నుంచి వాకౌట్ చేశారు. తర్వాత ఆమె బయటకు వచ్చి తన అసహనాన్ని వెళ్లగక్కారు. ఈ వ్యవహారం ఫేస్‌బుక్‌లో లైవ్ స్ట్రీమింగ్ అయింది. నవాత్‌పై విమర్శలు వ్యక్తం కావడంతో ఆ డైరెక్టర్ క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది.

## నగదు బదలీలతో రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆర్థికలోటు!

**న్యూఢిల్లీ, నవంబరు 6:** మహిళలను లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నగదు బదిలీ పథకాలు (యూసీటీ) వాటి ఆర్థిక వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. ఈ పథకాల వల్ల మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాలు సైతం రెవెన్యూ లోటులోకి జారిపోతున్నాయని 'పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్' అనే సంస్థ తన నివేదికలో హెచ్చరించింది. కేవలం మూడేళ్ల క్రితం రెండు రాష్ట్రాలకే పరిమితమైన ఇలాంటి పథకాలు, ఇప్పుడు దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలకు విస్తరించాయని ఈ నివేదిక పేర్కొంది. ఈ 12 రాష్ట్రాలు తమ ప్రస్తుత బడ్జెట్‌లో ఈ పథకాల అమలు కోసం ఏకంగా రూ.1.68 లక్షల కోట్లు (1.68 ట్రిలియన్లు) వెచ్చిస్తున్నాయని తెలిపింది. ఇది రాష్ట్రాల ఖజానాపై మోయలేని భారంగా మారుతోందని విశ్లేషించింది. ఈ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆరు రాష్ట్రాలు ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటును నమోదు చేశాయని పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ తన నివేదికలో స్పష్టం చేసింది. నగదు బదిలీ పథకాల విస్తృతి రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు పెను సవాల్‌గా మారిందనడానికి ఇదే బలమైన నిదర్శనమని వ్యాఖ్యానించింది.

# సంక్షిప్తంగా..

## క్రమశిక్షణ గల సైనికుడిని : డికె



**బెంగళూరు, నవంబరు 6:** కర్ణాటకలో గత కొద్దికాలంగా ముఖ్యమంత్రి మార్పుపై పెద్దయెత్తున ప్రచారం జరుగుతున్నది. త్వరలోనే డికె శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని పెద్దయెత్తున వార్తలు వచ్చాయి. నవంబరులో విప్లవం పేరుతో వస్తున్న ఊహాగానాలను కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్ తోసిపుచ్చారు. నవంబరు, డిసెంబరులో విప్లవం ఉండదని.. 2028లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే జరుగుతుందన్నారు. తాను పార్టీకి క్రమశిక్షణ కలిగిన సైనికుడినని.. సిఎం సిద్ధరామయ్యతో కలిసి పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానన్నారు, ఇటీవల సిఎం మార్పు జరిగే అవకాశం ఉందని.. దీన్ని కొందరు నవంబరు విప్లవం అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై శివకుమార్ స్పందిస్తూ.. తాను ఎవరినీ కలవబోవడం లేదని.. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఎలాంటి చర్చ జరుగలేదన్నారు.

## ముంబయి మోనోరైలుకు ప్రమాదం!



**ముంబయి, నవంబరు 6:** ముంబైలో కొత్తగా కొనుగోలు చేసిన మోనోరైలుకు ప్రమాదం జరిగింది. వడాలా డిపోలో నిన్న ఉదయం ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా, ఒక ఖాళీ కోచ్ పట్టాలు తప్పి ట్రాక్ బీమ్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రైన్ కెప్టెన్ సహా ముగ్గురు సిబ్బంది గాయపడ్డారు. ప్రమాద సమయంలో రైలులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో వడాలా డిపో నుంచి సిగ్నలింగ్ ట్రయల్స్ కోసం కొత్త రైలును బయటకు తీశారు. ట్రాక్ క్రాసోవర్ పాయింట్ వద్దకు రాగానే మొదటి కోచ్ అదుపుతప్పి పట్టాల నుంచి పక్కకు జరిగి, సమీపంలోని స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో కోచ్ ముందు భాగం గాల్లోకి లేవగా, వెనుక భాగం ఒకవైపునకు ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చిన్న సంఘటనగా అభివర్ణించిన నిర్వాహక సంస్థ మహా ముంబై మెట్రో ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఎంఎంఓసీఎల్), ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలిపింది.

## జమ్ము నుంచి శ్రీనగర్‌కు నేరుగా రైల్వే కనెక్టివిటీ!

**జమ్ము, నవంబరు 6:** జమ్మూ కశ్మీర్ రైల్వే కనెక్టివిటీలో ఈ ఏడాది చివరి నాటికి జమ్మూ నుంచి శ్రీనగర్‌కు నేరుగా రైలు సర్వీసు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన పనులను ఈ నెల 30 లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ సర్వీసు అందుబాటులోకి వస్తే, దేశంలోని ఇతర ప్రాంతాలతో కశ్మీర్ లోయకు రైలు మార్గం ద్వారా ప్రత్యక్ష సంబంధం ఏర్పడుతుంది. ప్రస్తుతం రియాసి జిల్లాలోని కాట్రా పట్టణం నుంచి కశ్మీర్‌కు వందే భారత్ రైలు నడుస్తోంది. అయితే, జమ్మూ నుంచి నేరుగా శ్రీనగర్‌కు రైలును నడపాలనే లక్ష్యంతో నార్తర్న్ రైల్వే పనులను వేగవంతం చేసింది. జమ్మూ డివిజన్‌లో ఆపరేషనల్, పునరాభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. గతంలో ఆకస్మిక వరదల కారణంగా పనుల్లో కొంత జాప్యం జరిగిందన్నారు.

## భారత్ ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్ అమెరికాలో మృతి



వాషింగ్టన్, నవంబర్6: భారత్‌కు చెందిన ప్రముఖ ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్, ఫొటోగ్రాఫర్ అనునయ్ సూద్ (32) మృతి చెందారు. ఆయన కుటుంబసభ్యులు ఇన్‌స్టా పోస్ట్‌లో వెల్లడించారు. దీంతో ఆయన అభిమానులు, ఫాలోవర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనునయ్ మృతికి గల కారణాలు తెలియరాలేదు. అయితే చివరిసారిగా ఆయన లాస్‌వేగాస్ నుంచి సోషల్ మీడియా పోస్ట్ చేశారు. దీంతో అమెరికాలోనే మృతి చెందినట్లు తెలుస్తోంది. నోయిడాకు చెందిన అనునయ్ సూద్ దుబాయ్ కేంద్రంగా ట్రావెల్ ఫొటోగ్రాఫర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఇప్పటి వరకు 46 దేశాల్లో పర్యటించినట్లు తన ఇన్‌స్టా బయోలో పేర్కొన్నారు. ఆయన ఇన్‌స్టా ఖాతాకు 14 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్‌లో 3.80 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. సినిమాటిక్ తరహాలో రీల్స్, కొత్త కొత్త ప్రదేశాల్లో పర్యటనలకు సంబంధించిన వీడియోలతో మంచి గుర్తింపు సాధించారు. 2022, 2023, 2024లో వరుసగా మూడుసార్లు ఫోర్బ్స్ ఇండియా టాప్ 100 డిజిటల్ స్టార్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు.

# పిఓకెలో 'జెన్‌జీ' ఆందోళనలు ఉధృతం - షరీఫ్‌ప్రభుత్వానికి కొత్త తలనొప్పి

**ముజఫరాబాద్, నవంబరు 6:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ పీవోకే లో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. గత నెలలో పన్నులు, సబ్సిడీల కోసం జరిగిన హింసాత్మక ఆందోళనలు సద్దుమణగక ముందే ఇప్పుడు విద్యార్థులు రోడ్డెక్కారు. విద్యా సంస్కరణలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా 'జెన్‌జీ'యువతరం ప్రారంభించిన ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో స్థానికంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ముజఫరాబాద్‌లోని విశ్వవిద్యాలయాల్లో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. సెమిస్టర్ ఫీజుల పేరుతో ప్రతి 34 నెలలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ అసెస్‌మెంట్ సిస్టమ్ (ఈమార్కింగ్) వల్లే అక్టోబర్ 30న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో తమకు ఊహించిన దానికంటే తక్కువ మార్కులు వచ్చాయని వారు మండిపడుతున్నారు. కొందరైతే పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు కూడా పాస్ అయ్యారని ఆరోపించడం గమనార్హం. శాంతియుతంగా జరుగుతున్న ఈ నిరసనలు ఇటీవల హింసాత్మకంగా మారాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరపడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహించిన విద్యార్థులు టైర్లకు నిప్పుపెట్టి, విధ్వంసానికి పాల్పడ్డారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పరిణామాలు ఇటీవల నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరిగిన విద్యార్థి ఉద్యమాలను గుర్తుచేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆందోళనలతోనే షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలింది.



7-11pg6exHMNWJQE.qxd:7-11pg6exHMNWJQE.qxd 1/1/02 6:04 AM Page 1



# సైబర్ ఉచ్చులో అభాగ్యుడు

## రూ.22.80 లక్షలు పోగొట్టుకున్న టీచర్

బొబ్బిలి (విజయనగరం జిల్లా), నవంబరు 6 ప్రభాతవార్త: విజయనగరం జిల్లా బొబ్బిలిలో సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో ఓ అభాగ్యుడు చిక్కుకున్నాడు. సైబర్ నేరగాళ్ళు వేసిన వలలో చిక్కుకున్న ఒక ఉపాధ్యాయుడు రెండు నెలల పాటు నరకయాతన పడుతూ అక్షరాలా రూ.22.80 లక్షలు సమర్పించుకున్నాడు. మీరు విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. ఢిల్లీ, ముంబైలో మీపై సీబీఐ కేసులు నమోదయ్యాయి అంటూ ఫోన్ చేసి బెదిరించిన సైబర్ నేరగాళ్ళు సదరు ప్రభుత్వ ఉపాధ్యాయుడి నుంచి రెండు నెలల్లో సొమ్ము రాబట్టుకున్నారు. ఆ ఉపాధ్యాయుడికి సెప్టెంబర్ 16న గుర్తు తెలియని నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. అవతల వ్యక్తి తనను సిబిఐ అధికారిగా పరిచయం చేసుకొని మీరు లైంగిక వేధింపులు, మహిళల అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, దీనిపై మీ మీద ముంబై, ఢిల్లీలో సిబిఐ కేసులు కూడా నమోదు అయ్యాయని చెప్పాడు. ఇందుకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయి అని కూడా ఉపాధ్యాయుడిని బెదిరించాడు. సదరు ఆగంతకుడు ఆ తర్వాత కూడా వీడియో కాల్ చేసి పోలీస్ దుస్తులలో ఉపాధ్యాయుడికి దర్శనమిచ్చాడు. అంతేకాకుండా కోర్టు దృశ్యాలను చూపించి మరీ భయపెట్టి బెదిరించాడు. ఈ కేసుల నుంచి బయటకు రావాలంటే ఫైన్ కింద కొంత డబ్బు చెల్లించాలని, మీరు తప్పు చేయలేదని తేలితే డబ్బులు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికాడు. రిజర్వ్ బ్యాంక్ రాజముద్రతో కూడిన రసీదు కూడా పంపడంతో ఆ ఉపాధ్యాయుడు నిజమేననుకొని నమ్మేశాడు. ఆ తరువాత సదరు ఆగంతకుడు చెప్పిన ఖాతాలకు దశల వారీగా 22.80 లక్షల రూపాయలు ఆ ఉపాధ్యాయుడు చెల్లించాడు. ఇది జాతీయ భద్రతా వ్యవహారం కాబట్టి ఎవరికీ చెప్పకూడదని సైబర్ నేరగాళ్ళు ఉపాధ్యాయుడిని బెదిరించారు. దీంతో ఆయన ఎవరికీ చెప్పకుండా బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి కొంత స్నేహితుల దగ్గర అప్పు తీసుకొని యూపీఐ పేమెంట్ మోడ్‌లో ఆరు విడతలుగా సదరు అగంతకుడికి ముట్టచెప్పారు. ఆ తరువాత అటు నుంచి స్పందన లేకపోవడంతో తాను మోసపోయానని గ్రహించిన ఉపాధ్యాయుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ విషయంపై సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, బొబ్బిలిలో ఇది మూడవ సంఘటన అని పేర్కొన్నారు.

### హాస్టల్ బాత్రూమ్‌లో సిసి కెమెరా

# యువతి బాయ్‌ఫ్రెండ్ అరెస్ట్

కుప్పం, నవంబరు 6 ప్రభాతవార్త: తమిళనాడులోని హోసూరు నగరంలో ఓ ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థలో పనిచేసే మహిళలు ఉంటున్న హాస్టల్ బాత్రూమ్‌లో సిసి కెమెరా ఏర్పాటు సంఘటన కలకలం రేకెత్తించిన విషయం విదితమే. ఈ సంఘటనలో కృష్ణగిరి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఒడిశాకు చెందిన యువతిని ఇదివరకే అదుపులో తీసుకోగా, బెంగళూరులో ఉంటున్న యువతి బాయ్‌ఫ్రెండ్ సంతోష్ (25)ను అరెస్ట్ చేశారు. అలాగే సిసి కెమెరాల డివైజ్‌ను స్వాధీనం చేసుకున్నారు. తన బాయ్‌ఫ్రెండ్ సంతోష్ సూచనల మేరకే యువతి బాత్రూమ్‌లో సిసి కెమెరా బిగించినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో నిర్ధారించినట్లు సమాచారం. కాగా సుమారు ఆరువేల మంది మహిళలు ఉంటున్న హాస్టళ్ల భవనాలను కృష్ణగిరి పోలీసు ఉన్నతాధికారులు, మహిళా పోలీసులు పదిబృందాలుగా ఏర్పడి ఇంకెక్కడైనా సిసి కెమెరాలు పెట్టారా అనే అంశంగా తనిఖీలు చేస్తున్నారు. అలాగే స్వాధీనం చేసుకున్న హైడెన్ కెమెరా పుటేజ్ పరిశీలిస్తున్నారు. కాగా పలువురు మహిళా ఉద్యోగినులు ఈ సంఘటన నేపథ్యంలో తమ ఉద్యోగాలు వదిలి స్వస్థలాలకు వెళుతున్నట్లు స్థానికులు తెలిపారు.

# గుంతకల్లు రైల్వే డివిజన్‌లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపులు

గుంతకల్లు రైల్వే, నవంబరు 6 ప్రభాతవార్త: దక్షణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పదవీ విరమణ చేసిన రైల్వే పెన్షనర్ల సౌకర్యార్థం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0లకై ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. కేంద్ర పెన్షన్లు, పెన్షనర్ల సంక్షేమ శాఖ, రైల్వేబోర్డు, జోనల్ అధికార యంత్రాంగం ఆదేశాల మేరకు పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లకై ఎలాంటి ఇబ్బందులు పడకుండా, పెన్షనర్ల సౌకర్యార్థం గుంతకల్లు రైల్వే డివిజన్, ఆయా బ్యాంకుల సమన్వయంతో ఈనెల 13న గుంతకల్లులో, 17న గుత్తిలో, 21న రేణిగుంటలో, 25న పాకాలలో, 27న రాయచూర్‌లలో జీవన్ ప్రమాణ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కావున రైల్వే పెన్షనర్లు తమ తమ పెన్షన్ పేమెంట్ ఆర్డర్, ఆధార్, బ్యాంకు ఖాతా పాస్ బుక్‌లను, బ్యాంకు ఖాతాతో లింక్ ఉన్న మొబైల్ ఫోన్, పాన్ కార్డు, ఓటర్ ఐడి కార్డులను తీసుకొని ఆయా రైల్వే స్టేషన్లలోని జీవన్ ప్రమాణ్ కేంద్రాలకు వెళ్ళి తమ తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌లను పొందాలని సూచించారు.

# బ్యాంకింగ్ ఓ సామాజిక బాధ్యత

సచివాలయం, నవంబరు 6 ప్రభాతవార్త: ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థించడానికి ఆలిండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫడరేషన్ జనరల్ సెక్రటరీ రూపం రాయ్ తీవ్రంగా వ్యతిరేకించారు. బ్యాంకులను ప్రైవేటు పరం చేయడం వలన ఉద్యోగ భద్రత దెబ్బతినడం, కాంట్రాక్టు పనులు పెరగడం, ముఖ్యంగా రిజర్వేషన్ హక్కులు తగ్గటం జరుగుతుందని, ప్రజల నిధులు ప్రమాదంలో పడతాయన్నారు. దేశ ఆర్థిక సమగ్రత, సామాజిక ప్రయోజనాలపై దుష్ప్రభావం పడుతుందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు భారత ప్రజల ఆస్తి అని ప్రైవేటు లాభాల కోసం కాదన్నారు. ప్రభుత్వ బ్యాంకులు సాధారణ ప్రజలకు, ఉద్యోగులకు, రైతులకు, పింఛన్‌దారులకు ఎంతో మద్దతు, ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ప్రవేటు బ్యాంకులు కేవలం లాభార్జన కోసం పనిచేస్తాయన్నారు. ఏఐబిఓసి తరపున యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణను మరియు అమ్మకానికి అనుమతించమని, అవి జాతీయ ఆస్తులన్నారు. ఏఐబిఓసి తరుపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ శేషసాయి, రాష్ట్ర సెక్రటరీ జయకుమార్ మాట్లాడుతూ బ్యాంక్ యూనియన్ కార్యాచరణ గురించి త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.



# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్ ఉత్తమం

● ఎన్‌హెచ్ 65 విస్తరణ ప్రతిపాదనల్లో మార్పులు అవసరం ● ఎన్టీఆర్, కృష్ణ జిల్లాల కలెక్టర్లు జి. లక్ష్మీశ, డి.కె.బాలాజీ

విజయవాడ, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్‌హెచ్ 65ను విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఆరు వరుసలుగా విస్తరించే ప్రతిపాదనల్లో మార్పులు అవసం మని ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి. లక్షి ్మశ, డి. కె.బాలాజీలు అభిప్రాయపడ్డారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్టీఆర్, కృష్ణ జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో ఎన్‌హెచ్ 65 విస్తరణ ప్రతిపాదనలపై ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజా ప్రతినిధులు, ఎన్‌హెచ్ఎఐ, మెట్రో రైల్ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్షి ్మశ మాట్లాడుతూ ఎన్‌హెచ్ 65 విస్తరణకు సంబంధించి మెట్రో అధికారులతో కలిసి మూడు ఆకృతులను (డిజైన్లను) సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రస్తుత ఆకృతి (డిజైన్)లో బెంజ్ సర్కిల్ నుంచి చినఓగిరాల వరకు ఉన్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించలేదని చెప్పారు. ప్రతిపాదించిన వెహికల్ అండర్ పాస్ (వియుసి)లు తక్కువగా ఉన్నాయని, వీటిని పెంచే అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ మాట్లాడుతూ... ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్ ఉత్తమమన్నారు. విజయవాడ నగర శివారు ప్రాంతాల నుంచి ట్రాఫిక్ పెరుగుతుందని, పోర్ట్ ట్రాఫిక్ కూడా కలిస్తే మరింత రద్దీగా మారుతుందని, కనుక ఎలివేటెడ్ కారిడార్‌పై దృష్టి సారించాలన్నారు. ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజాలు మాట్లాడుతూ ఎన్‌హెచ్ 65ను ఎన్‌హెచ్ 16తో అనుసంధానించాలని, దీనికై మూడుచోట్ల రహదారులు నిర్మించాలని సూచించారు. వెహికల్ అండర్‌పాస్‌లను పెంచాలని పేర్కొన్నారు. అన్ని కూడళ్లలో బెల్ మోత్‌లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ, కృష్ణా జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, ఎన్టీఆర్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్షి ్మ నరసింహం, విజయవాడ ఆర్డిఓ చైతన్య, ఎన్‌హెచ్ఏఐ పీడీ విద్యాసాగర్, మెట్రో రైలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఎన్ఆర్ఐల కృషి అభినందనీయం




విజయవాడ, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి: అందరం కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందాన్న నినాదంతో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఎన్ఆర్ఐల కృషి అభినందనీయమని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గురువారం లండన్‌లో నిర్వహించిన జనసైనికుల ఆత్మీయ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. అమెరికా, లండన్, గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు వారందరూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఇంతటి బిజీ లైఫ్‌లో కూడా ఏపీ గురించి ఆలోచించడం, ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన రావాలని ఎన్ఆర్ఐలు పడ్డ తపనకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం, మాతృభూమి అభివృద్ధికి తోడ్పడటం, వివిధ రంగాలలో తమ ప్రతిభను చాటడం, మరియు సాంస్కృతిక అనుబంధాన్ని బలోపేతం చేయడంలో ఎన్ఆర్ఐల పాత్ర అమోఘమన్నారు. ఈ సందర్భంగా ఏపీ పర్యాటకాభివృద్ధికి తమ వంతు సహకరిస్తామని ఎన్ఆర్ఐలు తెలిపారు.

## ఎపి ట్రాన్స్‌కో కార్యకలాపాలపై ఫొటోగ్రఫీ పోటీలు

విజయవాడ, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యుత్ ఉద్యోగులకు, ప్రజలకు వారి ప్రతిభను, సృజనాత్మకతను కనబరిచే విధంగా అవకాశమిస్తూ ఎపి ట్రాన్స్‌కో కార్యకలాపాలపై ఫొటోగ్రఫీ పోటీలు (కాంటెస్ట్) ఏర్పాటు చేసినట్లు ఎపి ట్రాన్స్‌కో జెఎండి జి. సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫొటోగ్రఫీ పోటీలు అటు సృజనాత్మకతను ప్రోత్సహించడంతోపాటు, ఉద్యోగుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, రాష్ట్రవ్యాప్తంగా విశ్వసనీయమైన విద్యుత్ ప్రసారాన్ని నిరంతరంగా కొనసాగించే విద్యుత్ సిబ్బంది కృషిని గుర్తించడమే లక్ష్యమని జెఎండీ తెలిపారు. ఈ పోటీల్లో విద్యుత్ సిబ్బందే కాకుండా ప్రజలందరూ పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. విద్యుత్ రంగం సాంకేతికత, మౌలిక సదుపాయాలతో పాటు ప్రజల జీవితాలను వెలిగించే లక్షలాది మంది ఇంజనీర్లు, సిబ్బంది అంకితభావం, నూతన ఆలోచనలు, దృఢత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పోటీల్లో పాల్గొనే వారు ఫొటోలు తీసి సంబంధిత మెయిల్‌కు పంపించాలని సూచించారు. ఇతర సమాచారం కొరకు ప్రభుత్వ వెబ్ సైట్ నుండి పొందవచ్చని జెఎండి తెలిపారు.

### గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో

# సమగ్ర మార్పులు

### ప్రజల కోరిక మేరకే సచివాలయాల పేరు మార్పు

### మంత్రి బాల వీరాంజనేయస్వామి వెల్లడి

అమరావతి, నవంబరు 6 ప్రభాతవార్త: గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, గ్రామ, వార్డు సచివాలయముల, వాలంటీర్ల శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రజల వద్దకే పాలనను పరిచయం చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదే. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు లేకుండా, వ్యవస్థపై పర్యవేక్షణ లేకుండా సచివాలయ వ్యవస్థను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారు చేసింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు కనీసం జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కూడా ఇవ్వకుండా గత ప్రభుత్వం వారి జీవితాలతో ఆడుకుంది. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారు. సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించాం. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో మూడు అంచల వ్యవస్థను తీసుకొస్తున్నాం. సచివాలయ ఉద్యోగుల అభ్యర్థన మేరకు యూనిఫామ్ నిబంధన తొలగించాం. ప్రజల కోరిక మేరకే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ పేరు మార్చుతున్నామని, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన పేరు పెట్టబోతున్నామని మంత్రి బాల వీరాంజనేయస్వామి తెలిపారు.



# అశోక చక్రం పుస్తకావిష్కరణ

విజయవాడ, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి: సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా అక్షరమే ఆయుధంగా సాహితీ పోరాటం చేస్తున్న సింగంపల్లి అశోక్ కుమార్ అభినందనీయుడు అని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్షీ ్మనారాయణ అన్నారు. గురువారం గవర్నర్ పేటలోని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటి హాల్‌లో ప్రముఖ కవి, శ్రీశ్రీ సాహిత్య నిధి కన్వీనర్ సింగంపల్లి అశోక్ కుమార్ సాహితీ సేవలకు గుర్తింపుగా పలువురి అభిప్రాయాలతో కూడిన అశోక చక్రం పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా లక్షీ ్మనారాయణ, ప్రముఖ వైద్యురాలు జ్వలిత, విప్లవ రచయితల సంఘం అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ, జనసాహితి అధ్యక్షుడు దివికుమార్, సాహితీ స్రవంతి భాధ్యులు సత్యాజీ, ప్రజాసాహితి సంపాదకులు కొత్తపల్లి రవిబాబులతోపాటు సింగంపల్లి కుమారి, కందికొండ రవికిరణ్, బి ఆంజనేయ రాజు, గోళ్ళ నారాయణరావు, గుమ్మా సాంబశివరావు, శ్రీశ్రీ విశ్వేశ్వరరావు, కోగిలి రాజశేఖర్, సామినేని శైలజ, కెల్లా జయశ్రీ, ఎపి మేధావులు ఫోరం ఘంటా విజయ్ కుమార్, మల్లెతీగ సాహిత్య, సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ కవి సరికొండ నరసింహరాజులు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి ఇళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హెచ్ వి.వెంకటేష్

# డిసెంబరులో పెద్దపల్లి నుంచి తిరుపతికి రైలు

పావగడ, నవంబరు 6 ప్రభాతవార్త: డిసెంబర్ నెలలో పావగడ తాలూకాలోని పెద్దపల్లి నుంచి తిరుపతికి రైలును ప్రారంభిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే, తుముల్ అధ్యక్షుడు, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ హెచ్‌వి వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం పావగడ పట్టణంలో గృహ భాగ్య యోజనలో రూ.కోటి 35 లక్షలతో 17మంది పౌర కార్మికులకు నిర్మించిన ఇళ్లను ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని కావలిగెరెలో రూ.95 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పౌర కార్మికుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పట్టణాలు సుందరంగా ఉండాలంటే పౌరకార్మికుల పాత్ర చాలా ముఖ్యమన్నారు. పట్టణ ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా ఉండాలని సూచించారు. త్వరలోనే మిగిలిన పౌర కార్మికులకు కూడా ఇండ్లను నిర్మించి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు సుధేష్ బాబు, ఉపాధ్యక్షురాలు మాలిన్ తాజ్, చీఫ్ ఆఫీసర్ జాఫర్ షరీఫ్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ షంషుద్దీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్లను కొనసాగించండి

### - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

### - రెవెన్యూ మంత్రి, కమిషనర్, ఇరు జిల్లాల కలెక్టర్లకు లేఖలు




రాప్తాడు, నవంబరు 6 ప్రభాతవార్త: రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రెండు రెవెన్యూ డివిజన్లను యధాతథంగా కొనసాగించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు, ఒక నియోజకవర్గంలోని మండలాలు ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండాలన్న దానిపై మంత్రివర్గ ఉపసంఘం, రెవెన్యూ శాఖలు యోచిస్తున్న తరుణంలో ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో ఉన్న మండలాల పరిస్థితుల గురించి వివరిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్‌ఏ కమిషనర్ జయలక్ష్మి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌కు లేఖలు రాశారు. రాప్తాడు నియోజకవర్గం భౌగోళికంగా చాలా భిన్నమైన పరిస్థితిలో ఏర్పడిందని, ఇక్కడ మొత్తం 6 మండలాలు ఉండగా, జిల్లాల విభజన సమయంలో రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలు అనంతపురం జిల్లాలోని అనంతపురం రెవెన్యూ డివిజన్‌లో, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలు శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో చేర్చారన్నారు. భౌగోళికంగా, ప్రజల అవసరాలు, పరిపాలన సౌలభ్యపరంగా ఇది అందరికి అనుకూలంగా ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ఒక నియోజకవర్గమంతా ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండాలనే నిర్ణయం తీసుకుంటోందని.. అందుకే తమ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాలను ఒక రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకొస్తే చాలా ఇబ్బందులు తలెత్తుతాయని వివరించారు. రైతులు, ప్రజలు, విద్యార్థుల సౌకర్యం కోసం, అలాగే పరిపాలన సౌలభ్యం కోసం శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని కనగానపల్లి రామగిరి చెన్నేకొత్తపల్లి మండలాలను ప్రస్తుతం ఉన్న విధంగా ధర్మవరం రెవెన్యూ డివిజన్లోనే కొనసాగించాలని అలాగే అనంతపురం జిల్లా పరిధిలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలను ప్రస్తుతం ఉన్న విధంగా అనంతపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోనే కొనసాగించాలని ఎమ్మెల్యే సునీత కోరారు.



# ఆర్‌టిసి సేవలు మరింత మెరుగుదలకు చర్యలు

### - ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పం, నవంబరు 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆర్టీసీ సేవల మెరుగుదలకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. గురువారం విజయవాడ బస్‌భవన్‌లో ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, బోర్డు సభ్యులు, జోనల్ ఛైర్మన్ల సమావేశం నిర్వహించినట్లు వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణీకులకు సౌకర్యాల విస్తరణ వంటి అంశాలపై చర్చించామన్నారు. అలాగే భవిష్యత్తు ప్రణాళికలు, ఆదాయ మార్గాల పెంపుపై సమీక్ష జరిపినట్లు తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు అమలుచేస్తున్న స్త్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సూపర్‌హిట్ అయిందన్నారు. సమావేశంలో జోనల్ ఛైర్మన్లు రెడ్డి అప్పలనాయుడు, సురేష్‌రెడ్డి, దొన్నుదొర, పూలనాగరాజు, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# కుర్చీలే ఉన్నాయి సిబ్బంది లేరు

### ఇది గ్రామ సచివాలయ దుస్థితి

నంబులపూలకుంట, నవంబరు 6 ప్రభాతవార్త: శ్రీసత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండల పరిధి మరికొమ్మ దిన్నె సచివాలయంలో కార్యదర్శిలు సమయపాలన పాటించక పోవడంతో కుర్చీలు తప్ప సచివాలయం సిబ్బంది కనిపించడం లేదు. ఒకరు లీవ్‌లో ఉన్నారు.. మరొకరు ఫీల్డ్‌కి వెళ్తారు.. మరొకరు మీటింగ్‌కు వెళ్ళారు.. అని చెప్పడమే తప్ప అక్కడ సచివాలయ సిబ్బంది ఒకరు మాత్రమే ఉండి ఇలాంటివి చెబుతూ ఉంటారు. ఫీల్డ్ అంటే ప్రజల్లోకి వెళ్లడమే వారికి సంబంధించిన ఫోన్ నెంబర్ ఇవ్వండి అక్కడైనా కలుస్తామంటే సార్ లేరు ఫీల్డ్‌లో ఉన్నారు అన్న సమాధానం తప్ప వేరేది రాదు, గట్టిగా అడిగితే మాపై దౌర్జన్యం చేస్తున్నారంటూ బుసలు కొడతారు. ఇకపోతే లీవ్‌లో ఉన్నవారు ఎప్పుడు వస్తారంటే సోమవారం వస్తారు. ఇదొక్క వారమే ఉన్నట్లు పదేపదే అదే చెబుతారు. ఇక పోతే మీటింగ్ వెళ్లిన సార్.. ఎప్పుడు వస్తారంటే వస్తారు అంతే.. మీటింగ్ పొద్దున్నుంచి సాయంత్రం అటునుంచి అటే.. పనుల కోసం వచ్చే ప్రజలు తిరిగి.. తిరిగి.. వేచి చూసి వెనక్కి వెళ్లి పోవాల్సిందే. ఇక వారు తంబు వేయడానికి వచ్చిన సమయంలో వస్తే కొద్ది సేపు వదులుకొని రండి సర్వర్ బిజీగా ఉందంటూ చెప్పడం ఇదంతా ప్రజలకు ఇబ్బందిగా ఉందంటూ ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఇక మహిళా పోలీస్ విధుల నిర్వహణపైనా ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. పింఛన్ల పంపిణీ సమయంలో తప్పితే, మరో రోజు అధికారులెవరూ దర్శనమివ్వరని గ్రామస్థులు చెబుతున్నారు. పై అధికారుల పర్యవేక్షణ లేకనే ఈ విధంగా సచివాలయ ఉద్యోగులు వ్యవహారిస్తున్నారని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. ఇకపోతే స్మార్ట్ రేషన్ కార్డులు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పంపిణీ చేయాలని తెలియజేయగా అవన్నీ కట్టలు కట్టి సచివాలయంలో ఒక బాక్సులో వేశారు. వాటిని వెతికి తీసుకెళ్లండంటూ చెబుతున్నారు. ఇంతవరకు సచివాలయ పరిధిలో ఉన్న స్మార్ట్ రేషన్‌కార్డులు సగం మంది తీసుకెళ్లగా మిగిలినవి అలాగే ఉండి పోయాయి, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సచివాలయంలో ఉద్యోగులు ప్రజలకి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏలూరు కార్పెట్‌కు పూర్వవైభవం తీసుకువస్తాం



ఏలూరు, నవంబరు 6 ప్రభాతవార్త: ఏలూరు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి గురువారం స్థానిక పెన్షన్ లైను లక్షీ ్మవారపు పేటలో పైల్ కార్పెట్ వీవర్స్ కోపరేటివ్ సేల్స్ అండ్ పర్చేజీ సెంటరు, ఏలూరు అసోసియేషన్ మాన్యుఫాక్చరింగు సెంటరును సందర్శించి పైల్ కార్పెట్ సొసైటీలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆధునిక మగ్గాలును ప్రారంభించారు. తయారీ అవుతున్న కార్పెట్లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముడి సరుకును ఎక్కడ నుండి తెస్తారు, రోజుకు ఎంత మంది పనిచేస్తున్నారు, మొత్తం శ్రామికులు ఎంతమంది ఉన్నారని, రోజుకు ఎంతమంది వచ్చి కొనుగోలు చేస్తున్నారని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఒక జిల్లా, ఒక ఉత్పత్తి (వన్ డిస్ట్రిక్ట్.. వన్ ప్రోడక్ట్) కేంద్రప్రభుత్వం నుండి ఏలూరు జిల్లా తివాచీ రంగానికి గుర్తింపును ఇచ్చారని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఏలూరు కార్పెట్ రంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషిచేస్తుందన్నారు. ఆధునిక టెక్నాలజీని, మంచి డిజైన్లు, ఆకర్షణీయమైన రంగులు, నాణ్యతతో కార్పెట్లు తయారీకి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఏలూరు జిల్లాలో కార్పెట్ రంగ అభివృద్ధికి కావలసిన సహాయ, సహకారాలు అందించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఏలూరు కార్పెట్ రంగం అభివృద్ధికి మరింతకృషి చేస్తామని అన్నారు. ఏలూరు పైల్ కార్పెటు వీవర్స్ కోఆపరేటివ్ పర్చేస్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్ ప్రెసిడెంటు ఇంతియాజ్ అహ్మద్, సొసైటీ డైరెక్టరు మహమ్మద్ అక్బరు, సంఘ సభ్యులు కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వికి తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, తహశీల్దారు కె.గాయత్రీదేవి, జిల్లా పరిశ్రమలు కేంద్ర, సొసైటీ, సచివాలయ ఉద్యోగులు, శ్రామికులు, తదితరులు పాల్గొన్నారు.

# పొగిడితే సంతోషం !



ఈరోజు భలే కొత్తగా ఉన్నావే.. అని ఒక్కసారి పక్కన ఉన్న అమ్మాయికో... మీ సహోద్యోగికో.... ఒక్కసారి చెప్పి చూడండి. వాళ్ళు ఎంత ఒత్తిడిలో ఉన్నా అదంతా ఇట్టే దూరం అవుతుంది. పొగడ్తకు పడిపోని అమ్మాయిలు ఉండరు అని ఊరికే అన్నారా! దీనివల్ల ఎన్ని లాభాలో తెలుసా? ఒత్తిడివల్ల వచ్చే కార్టిసాల్ స్థాయిలు తగ్గుతాయి. డోపమైన్ల విడుదల పెరుగుతుంది. ఆత్మస్థైర్యం, నమ్మకం ఏర్పడతాయి. అందం, పని, పరిస్థితులు, చుట్టూ ఉన్న వాళ్ల మాటలు... వంటి ప్రతికూల అంశాల్లో అమ్మాయిలూ, మహిళలూ తమని తాము తక్కువగా భావించడానికే, బాధపడటానికీ ఓ అధ్యయనం ప్రకారం మహిళలు నెలలో మూడున్నర రోజులపాటు నిరాశ, నిస్పృహలతో విచారంగానే ఉంటారట, చూశారా మరి! నెలలో మూడున్నర రోజులంటే సంవత్సరానికి 42 రోజులు. ఇలా ఆలోచిస్తే వాళ్ల జీవితకాలంలో ఎన్ని రోజులు వృథాగా పోతున్నాయో. అసలే ఉన్నదొక్కటే జీవితం... దాని చుట్టూ ఉన్న వాళ్లని బాధలో ఉండనిద్దామా? సందర్భానుసారంగా ఖ్రెస్సు బాగుంది... చక్కటి నవ్వు... హెయిర్ స్టైల్ సూపర్ అంటూ ప్రశంసిస్తే పోయేదేముంది. అన్నట్టు ఇది... వాళ్లకూ మీకూ ఇద్దరికీ ఉపయోగమే. వాళ్లని పొగిడితే మాకేంటి లాభం అని కొట్టిపారేయకండి. దీనివల్ల సత్సంబంధాలు ఏర్పడతాయి. ఎదుటివారితో మాట్లాడే విధానం తెలుస్తుంది. కమ్యూనికేషన్ నైపుణ్యాలు బలపడతాయి. మీరు ప్రశంసిస్తే వాళ్లు మాత్రం ఊరికే ఉంటారా? తిరిగి మీకు వెంటనే ఏదో రకంగా ఆ ఆనందాన్ని ఇచ్చేయరూ. ఓసారి ప్రయత్నించి చూస్తారుగా మరి!

# ఏం తింటారో నిర్ణయించుకోనివ్వండి !



పిల్లలకు తినిపించడం... ప్రతి అమ్మకూ పెద్ద సవాలే. కొన్ని తినడం అని పేచీ పెడితే, కావాలని మారాం చేస్తారు. ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చి... జంక్ని వారికి దూరంగా ఉంచాలంటే తినడానికి ఓ ప్లాన్ ఇవ్వాలి. అదెలాగంటారా? ◷ రోజూ మీ పిల్లలకు ఏం పెడతారు? ఇడ్లీ, దోశ, పాస్తా, అన్నం, పప్పు, చికెన్... అంటూ వీలునుబట్టి ఏదో ఒకటి చేసి పెట్టేస్తాం అనేగా మీ సమాధానం. ఇక ముందు అలా చేయొద్దు. వాళ్లేం తినాలను కుంటున్నారో తెలుసుకొని దానికి తగ్గట్లు గానే వారానికి సరిపడా ఫుడ్ ప్లాన్ సిద్ధం చేయండి. అందులో పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు... వంటివీ చేర్చండి. అప్పుడు దాన్ని కనిపించేలా గోడకు అతికిస్తే సరి. మీకు శ్రమ కూడా తప్పుతుంది. ◷ పిల్లలకు ఆహారంపై ఇష్టాన్ని పెంచండి. ముఖ్యంగా ఎప్పుడూ ఒకే తరహా పదార్థాలు కాకుండా... దానిలోనే కాస్తతను చూపించండి. ఉదాహరణకు రవ్వ ఇడ్లీ, ఫ్రైడ్ ఇడ్లీ, సాంబార్ ఇడ్లీ... అంటూ ఒకదానిలోనే వివిధ రకాలను పెట్టగలిగితే వారూ మెచ్చుకుంటారు. ఇవేక తినేటప్పుడు ఎప్పుడూ మొబైల్, టీవీలకు దూరంగా ఉంచాలి. కుటుంబ సభ్యులతో కలిపి తినేలా చేయండి. అవసరమైతే కుండీల్లో వారికి నచ్చే కూరగాయలు, ఆకుకూరల్ని పెంచేలా ప్రోత్సహించండి. ◷ అన్ని రుచులూ అందరికీ తెలియకపోవచ్చు. దాని గురించి పిల్లలకు చెప్పినా అర్థం కాకపోవచ్చు. అందుకే, చిన్నారులతో ఇష్టంగా తినిపించాలంటే ముందు దాన్ని వారి కంటిని ఆకట్టుకునేలా తయారు చేయండి. ఆపై సువాసనలకు ఆకలిని పెంచే గుణముందట. జీలకర్ర, అల్లం, కొత్తిమీర, ధనియాలు వంటి సుగంధ ద్రవ్యాల పరిమళాలన్నీ ఈ తరహావే కాబట్టి వాటి వినియోగం పెంచండి. ఆరోగ్యానికి మంచిది. ◻

# నన్ .. క్రీడల్లో మేటి



రిటైర్మెంట్‌కి ముందు ఆఖరి మ్యాచ్‌లో గెలిస్తే ఆ కిక్కే వేరు కదా! ప్రస్తుతం అలాంటి ఆనందంలోనే ఉంది సిస్టర్ సబీనా. కేరళకు చెందిన ఈ నన్ ప్రస్తుతం స్థానిక పాఠశాలలో పీఈటీగా పనిచేస్తోంది. మరోవైపు అవకాశం వచ్చినప్పుడల్లా రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటోంది. అలా ఇటీవలే ఆ రాష్ట్ర స్థాయిలో జరిగిన 'స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్'లో హర్డిల్స్ విభాగంలో ఈ 55 ఏళ్ల స్పోర్ట్స్ టీచర్ పోటీ పడింది. ఇందులో బంగారు పతకం గెలుచుకుంది. అది కూడా షూస్ లేకుండా, సంప్రదాయ దుస్తులు ధరించి మరీ విజయం సాధించడంతో ఆ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబీనాను ప్రశంసించారు. 'లక్ష్యాన్ని చేరుకోవాలంటే వయసు, వస్త్రధారణ.. ఇవేవీ అడ్డంకులు కాద'ని తన విజయంతో నిరూపించిన ఈ పీఈటీ టీచర్ విక్టరీ తెలుసుకుందాం..

**ప్లేయర్ టు పిఈటీ!.....** సబీనాది వయనాడ్‌ని ఎన్నప్పర అనే గ్రామం. ఆమెకు చిన్న తనం నుంచి ఆట లంటే మక్కువ ఎక్కువ. ఈ ఇష్టంతోనే స్కూల్లో ఉన్నప్పట్నుంచే వివిధ క్రీడల్లో ఆరితేరింది. వయసు పెరిగే కొద్దీ హర్డిల్స్‌పై ఆసక్తి చూపిన సబీనా.. తొమ్మిదేళ్ల వయసు నుంచే ఈ క్రీడా పోటీల్లో పాల్గొనడం ప్రారంభించింది. ఈ విధంగానే జాతీయ స్థాయిలో పలు పతకాలు గెలిచింది. ఇలా ఆటలపై తనకున్న మక్కువతోనే వయనాడ్‌లోని ద్వారక ఎయూపి స్కూల్లో పీఈటీగా చేరింది సబీనా. తన వృత్తిలో భాగంగా విద్యార్థులను ఆయా క్రీడాంశాల్లో తీర్చిదిద్దింది. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ఎన్నో పాల్గొనేలా ప్రోత్సహించి.. వారు పతకాలు గెలచుకునేలా చేసింది. ఇలా మన్ననలూ పొందింది. అంతేకాదు.. సమయం వచ్చినప్పుడు తానూ హర్డిల్స్ పోటీల్లో పాల్గొనేది సబీనా. ఈ క్రమంలోనే ఇటీవలే 'స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్ పోటీలు జరగ్గా అందులో పోటీపడి బంగారు పతకం గెలుచుకుంది సమీనా. స్పోర్ట్స్ షూస్ ధరించకుండా, నన్ సంప్రదాయ దుస్తుల్లోనే ఆమె ఈ పోటీల్లో పాల్గొని విజయం సాధించడం విశేషం!

ఆమె ఫొటోను ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ.. 'స్టేట్ మాస్టర్స్ మీట్‌లో హర్డిల్స్‌తో బంగారు పతకం గెలిచిన సిస్టర్ సబీనాకు అభినందనలు. ఆమె విజయం అటు వ్యక్తిగతంగా, ఇటు స్కూలు యాజమాన్యానికే కాదు.. విద్యాశాఖకూ గర్వకారణం. ప్రస్తుతం 55 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ వయసును లెక్క చేయకుండా, నన్ సంప్రదాయ దుస్తుల్లో పోటీపడి విజయం సాధించి.. ఆమె తన సంకల్ప బలాన్ని చాటుకుంది. లక్ష్యాన్ని చేరుకోవాలంటే వయసు, వేషధారణ.. ఇవేవీ అడ్డు కావని నిరూపించింది. ఈ స్పోర్ట్స్ టీచర్ అంకితభావం ఆమె విద్యార్థులకే కాదు.. సమాజానికి స్ఫూర్తిదాయకం! ఆమె రేసుతో పాటు ఎంతోమంది మనసులూ గెలుచుకుంది.. ఆల్ ది బెస్ట్ సిస్టర్ సబీనా! అంటూ క్యాప్షన్ జోడించారు. దీంతో ఈ పీఈటీ తాజా విజయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చాలామంది ఆమెను ప్రశంసిస్తూ పోస్టులు పెడుతున్నారు. మరికొందరు తమ విన్నింగ్ మొమెంట్స్‌ని గుర్తుచేసుకుంటూ కామెంట్లు షేర్ చేస్తున్నారు.

**ఆఖరి మ్యాచ్ లో.. విజయం!** అయితే టీచర్‌గా రిటైర్మెంట్‌కు ముందు జరిగిన ఈ ఆఖరి మ్యాచ్‌లో తాను విజయం సాధించడం సంతోషంగా ఉందంటోంది సబీనా. వచ్చే ఏడాది మార్చిలో నేను పీఈటీగా రిటైర్ కాబోతున్నా. అంతకంటే ముందు ఆఖరిసారిగా అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నా. ఈ పోటీలో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. చాలామంది తమ వ్యక్తిగత, వృత్తిగత జీవితాల్లో పలు లక్ష్యాలను పెట్టుకుంటారు. కానీ వయసు, ఇంటి బాధ్యతలు.. ఇలా ఆయా పరిస్థితుల రీత్యా వాటిని చేరుకోలేకపోతారు. కానీ మనసు పెట్టి ప్రయత్నిస్తే ఇవేవీ మనం లక్ష్యాన్ని చేరుకోకుండా అడ్డుకోలేవు.. అంటూ పీఈటీ. ◻

# జగదంబ ఆరాధనతో జగతికి కల్యాణం

'గృహేగృహే శక్తిపరైః గ్రామేగ్రామే వేదవనే' అన్నది రుషి వాక్యం. అంటే అమ్మవారి పూజలు ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామంలో, ప్రతి వనంలోనూ నిర్వహించాలని భావం. జగదంబ ఆరాధనతో జగతికి కల్యాణం. ఆమె ధరించిన దుర్గాదేవి రూపం సంపూర్ణ అనుగ్రహానికి ఆలవాలం. దుర్గ అంటే ఆశ్రయశక్తి అని మహర్షులు నిర్వర్తించారు. అలాగే ఆ దేవిని తారిణీశక్తిఖిగా (కష్టాల సముద్రాన్ని దాటించగల శక్తి) అభివర్ణించారు. అంటే దాటించే శక్తి దుర్గ. కష్టాల కడలి నుంచి భక్తులను తీరానికి చేర్చే తల్లి ఆ మహాదేవి. అలాగే 'దుర్గం' అంటే కోట అని అర్థం. ప్రాపంచిక క్లేశాల నుంచి మనల్ని రక్షించే దుర్గం ఆ దుర్గాదేవి. ఆ దేవి రాక్షసుల్ని త్రిశూలంతో సంహరించింది. ఆమె ధరించిన త్రిశూలం భక్తి, జ్ఞాన, వైరాగ్యాలకు ప్రతీక. మనలోని కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలనే అసురులను, భక్తి జ్ఞాన వైరాగ్యాలనే మూడు శూలాలతో రూపు మాపాలని ఆ సంహరణలో సందేశం. 'దుర్గ' నామాన్ని సదా స్మరించేవారికి ఆపదలు తొలగిపోతాయని 'దేవీ మాహాత్మ్యం'. పేర్కొంది. అమ్మవారి పూజను సాత్విక, రాజసిక,తామసిక అంటూ మూడు విధాలుగా వివరించింది. 'దేవీభాగవతం' వేదోక్త మంత్రాలు, జపయజ్ఞాలతో నిర్వహించేది సాత్విక పూజ. అలంకారాలు, ఆడంబరాలతో చేసేది రాజసపూజ. తాంత్రిక విద్యలతో జరిపేది తామసపూజ. అయితే తామస పూజ నుంచి సాత్వికపూజకు ఎంత త్వరగా పురోగతి సాధిస్తే మనం అంత ఆధ్యాత్మికంగా ముందుకు వెళ్లి నట్లు. ఈ సాత్వికపూజ వల్ల మనకు, ఆ జగన్మాతకు మధ్య అను బంధం మరింత ఇనుమడిస్తుంది. మనసు అంతర్ముఖ మవుతుంది. మనలో జ్ఞానం వికసిస్తుంది.

# ముడతలకు చెక్ !



ముఖంపై ముడతలకు నిద్రలేమి, ఒత్తిడి కారణం అవుతు న్నాయి. సొగసు.. చిన్నవయసులోనే ముఖం చాటేస్తున్నది. అయితే.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్య కరమైన చర్మాన్ని సొంతం చేసుకోవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. ముడతలు వస్తే.. తప్పకుండా సన్‌స్క్రీన్ లోషన్‌ను రాసుకోవాలి. ముఖంపై సూర్యరశ్మి నేరుగా పడకుండా చూసుకోవాలి. సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు.. చర్మాన్ని దెబ్బతీస్తాయి. కాబట్టి, చలికాలంలో కూడా ఎస్‌పీఎఫ్ 30కిపైగా ఉండే లోషన్‌ను రాసుకోవాలి. పొడిచర్మం ఉంటే.. ముడతలు ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే, తరచూ ముఖాన్ని కడుక్కుంటూ ఉండాలి. దీనివల్ల దుమ్ముధూళితో మూసుకు పోయిన స్వేద రంధ్రాలు తెరుచుకుంటాయి. చర్మం కాంతిమంతం అవుతుంది. ముఖం తేమగా ఉండేందుకు మాయిశ్చరైజర్‌ను రాసుకోవాలి. ఒత్తిడిని తగ్గించే వ్యాయామాలు చేయాలి. నిత్యం ఏదో ఒక వ్యాయామం చేయడం వల్ల నిద్ర బాగా పడుతుంది. శరీర ఆరోగ్యంతోపాటు చర్మ సౌందర్యమూ మెరుగుపడుతుంది. వ్యాయామం వల్ల ఎండార్ఫిన్స్ లాంటి ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదల అవుతాయి. ఒత్తిడికి కారణమయ్యే కార్టిసోల్ లాంటివి తగ్గుతాయి. దీంతో చర్మంపై ముడతలు తొందరగా ఏర్పడవు. ప్రతిరోజూ ఎనిమిది గంటలు నిద్రపోవాలి. కంటి నిండా నిద్రవల్ల ఒత్తిడి తగ్గుతుంది. చర్మానికి కావాల్సినంత సాంత్వన లభిస్తుంది. ◻

# నూనె లేకున్నా రుచిగానే..

పూరీలంత కాకున్నా.. దోశలు కూడా నూనె పీల్చుకుంటాయి. కానీ వీటిని నూనె లేకుండా చేయవచ్చు. నూనె సరిపడని వారికి. **కావలసినవి:** బియ్యం కప్పు, ఇడ్లీ రవ్వ అర కప్పు, అటుకులు, కప్పు, మినప్పప్పు 2 టేబుల్ స్పూన్లు, మరమరాలు కప్పు, మెంతులు చెంచా, ఉప్పు రుచికి తగినంత, అల్లం పచ్చిమిర్చి ముద్ద చెంచా, మిరియాల పొడి చెంచా, కొత్తిమీర తరుగు పావు కప్పు **తయారీ:** ఉదయం మినప్పప్పును, బియ్యాన్ని రెండుసార్లు కడిగి నానబెట్టాలి. రాత్రికి కాస్త ఉప్పు, మెంతులు వేసి గ్రైండ్ చేయాలి. అందులో ఇడ్లీరవ్వను జోడించి నాననివ్వాలి. మర్నాడు పొద్దున మరమరాలు, అల్లం పచ్చిమిర్చి ముద్ద, మిరియాల పొడి, కొత్తిమీర తరుగు, తగినన్ని నీళ్ల జతచేయాలి. ఈ పిండితో కాలుతున్న పెనం మీద దోశ వేసి మూత పెట్టాలి. బంగారు రంగులోకి మారిన తర్వాత తిరగేసి మూత పెట్టాలి. ఇలా నూనె లేకుండానే రుచికరమైన దోశలు తయారవుతాయి. అయితే ఈ దోశలు మరీ ఉల్లిపొరల్లా కాకుండా కాస్త మందంగానే ఉండాలి.



# 'రాజు వెడ్స్ రాంబాయి' బ్లాక్ బస్టర్ హిట్

'రాంబాయి నీ మీద నాకు..' సాంగ్ లాంఛ్ ఈవెంట్ లో 'రాకింగ్ స్టార్' మంచు మనోజ్.. అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాము సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు ఈ సినిమా నుంచి రాంబాయి నీ మీద నాకు.. లిరికల్ సాంగ్ ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్, భూమా మోనిక చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిరిసిస్ట్ "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా ఈవెంట్‌కు మనోజ్ గెస్ట్‌గా రావడం హ్యాపీగా ఉంది. రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ , నా కెరీర్ లో 2.ఓ ఈటీవీ విన్ లో ఉస్తాద్ అనే షో తో స్టార్ట్ అయ్యింది. ఆ తర్వాత భైరవం, మిరాయ్ లాంటి హిట్ సినిమాలు దక్కాయి. మంచి కంటెంట్ తో మూవీస్, షోస్ చేస్తూ ఈటీవీ విన్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ ప్రాజెక్ట్ గురించి నాకు తెలుసు. రెండేళ్లుగా ఈ టీమ్ "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా కోసం కష్టపడుతున్నారు. ఒక పల్లెటూరిలో జరిగిన యదార్థ ఘటన ఈ సినిమా. జరగకూడని ఘటన అది. ఇటీవల లిటిల్ హార్ట్స్ అనే ఎంటర్ టైనింగ్ మూవీ చేశారు. "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా కూడా లైట్ మూవ్ మెంట్స్ తో వెళ్తూ హెవీ ఎమోషన్ తో పూర్తవుతుంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది. అన్ని అవార్డ్స్ ఈ సినిమాకు వస్తాయి. ఇలాంటి పాయింట్ ను డైరెక్టర్ సినిమాగా చేశాడంటే అతనికి హ్యాట్సాఫ్. ఇలాంటి మంచి సినిమాను థియేటర్స్ లో చూసి సపోర్ట్ చేయండి. అన్నారు



# తెర

# 'జటాధర 'బిగ్ స్క్రీన్ పై చూడదగ్గ సినిమా



**జటాధర కథ ఫస్ట్ టైం మీ దగ్గరికి వచ్చినప్పుడు ఎలా ఫీలయ్యారు?**

– చిన్నప్పుడు మనం జానపద, చందమామ కథలు వినుంటాం. బ్యాంకులో లేని సమయంలో ధనాన్ని భూమిలో పాతి ఒక బంధనం వేసి దానికి ఒక పిశాచి కాపలాగా ఉంటుంది అని ప్రచారంలో ఒక కథ ఉండేది. ఈ కథకు అలాంటి ఒక జానపదం ఆధారం. అలాంటి కథని ప్రజెంట్ టైం లోకి వచ్చి తీసుకొచ్చి చాలా ఇంట్రెస్టింగ్గా ప్రజెంట్ చేశారు.

**ప్రీరిలీజ్ ఈవెంట్లో మీరు చాలా ఎమోషనల్‌గా మాట్లాడారు.. అలా ఎప్పుడు చెప్పలేదు కదా.. ప్రత్యేకమైన కారణం ఉందా?**

– ఎప్పుడు అలా చెప్పలేదు కాబట్టి చెప్పాను ( నవ్వుతూ) ఇండస్ట్రీలో చాలా మందికి తెలుసు. అయితే తెలియని వాళ్ళకి తెలుస్తుందని అలా చెప్పాను. నేను కొన్ని ఈవెంట్స్ కి కొత్తవారిని సపోర్ట్ చేయడానికి వెళుతున్నప్పుడు అక్కడ కూడా నాకు నాకైతే ఈజీగా ఉంటుంది,

**జటాధర మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?**

– ఇందులో ఘోస్ట్ హంటర్ గా కనిపిస్తా. అయితే తనకి దెయ్యాలు వున్నాటంటే నమ్మకం వుండదు. దేవునిపై నమ్మకం వుంటుంది. సైన్స్ ని నమ్ముతాను. అలా ఎందుకనేది సినిమాలో చాలా ఆసక్తికరంగా వుంటుంది.

**మైథాలజీ జానర్ సినిమాలకి చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది కదా.. ఈ సినిమా చేయడానికి అదే కారణమా?**

– లేదండి. ఇప్పుడున్న ట్రెండు రెండేళ్ల తర్వాత ఉంటుందో లేదో చెప్పలేం. దాన్నిబట్టి ఒక సబ్జెక్టు సెలెక్ట్ చేసుకోవడం అనేది ఉండదు. నా కెరీర్ లో ఎప్పుడూ అలా చేయలేదు. కో ఇన్సిడెంట్ ఇప్పుడీ జానర్ ట్రెండ్ లో వుంది. టీజర్ ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. బిజినెస్ కూడా చాలా బాగుంది.

**నార్త్ నుంచి తెలుగులోకి తీసుకురావడం ఎలా అనిపించింది?**

– ఇది తెలుగు సినిమా. కాకపోతే ప్రొడ్యూసర్స్ నార్త్ నుంచి వచ్చారు. తెలుగు సినిమా చేద్దామని వచ్చారు. నాతో, నానితో కలిసి సినిమా చేద్దామని వచ్చారు. ఒక కథ చెప్పారు. నాకు అంతగా నచ్చలేదు. కొన్ని రోజుల తర్వాత మీ దగ్గర ఏదైనా కథ ఉంటే చెప్పమన్నారు. అప్పుడు ఈ కథని మేము డెవలప్ చేస్తున్నాం .అలా చెప్పినప్పుడు వాళ్ళకి నచ్చింది.

**సోనాక్షి గారితో వవర్క్ చేయడం ఎలా అనిపించింది?**

– సోనాక్షి చాలా అద్భుతమైన నటి. తన లుక్స్ సౌత్ ఇండియన్ లాగే ఉంటాయి. తన నటన అందరినీ ఆకట్టుకుంటుంది. ధనపిశాచి క్యారెక్టర్ కి చాలా వాల్యు యాడ్ చేశారు.

**శిల్పా శిరోద్కర్ గారి గురించి?**

– శిల్ప గారు శోభ అనే పాత్రలో కనిపిస్తారు. అద్భుతంగా నటించారు. చాలా హెవీ పెర్ఫార్మన్స్ ఉన్న క్యారెక్టర్ అది. సినిమా తర్వాత తనకి చాలా మంచి అవకాశాలు వస్తాయి.

**మ్యూజిక్ ఎలా ఉంటుంది?**

రాజీవ్ చాలా అద్భుతంగా చేశాడు. ఇందులో శివతాండవం ఎపిసోడ్ వుంటుంది. అది థియేటర్స్ లో గ్రేట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

**ఇందులో వీఎఫ్ ఎక్స్ వర్క్ ఎలా ఉంటుంది?**

– ఇది పూర్తిగా విజువల్ ఎఫెక్ట్స్ మీద ఆధారపడిన సినిమా అయితే కాదు. సోనాక్షి సిన్హా ఉండే పోర్షన్లో వీఎఫ్ఎక్స్ వర్క్ ఉంటుంది. అది కూడా చాలా అద్భుతంగా వచ్చింది

**మీ జర్నీ ఎలా అనిపిస్తుంది?**

– నా ఫస్ట్ సినిమా ఎస్ఎంఎస్ చేసిన రోజున నేను 20 సినిమాలు చేస్తానని అనుకోలేదు. ఈ జర్నీ నాకు ఆనందాన్ని ఇస్తుంది. నేను ప్రతి సినిమాకి 100 ఇచ్చాను. అనిపిస్తుంది.

**నెక్స్ట్ సినిమాలు గురించి?**

– రాహుల్ రవీంద్రన్ తో ఒక సినిమా వుంది. ఇప్పుడు వరకు అలాంటి కాన్సెప్ట్ వరల్డ్ సినిమాల్లో రాలేదు. కాన్సెప్ట్ పరంగా అది ఒక బాహుబలి లాంటి సినిమా. అలాగే పుల్లెల గోపీచంద్ బయోపిక్ కూడా చేయాలి.

# కుంభమేళా ఫేమ్ మోనాలిసా కథానాయికగా 'లైఫ్'

కుంభమేళాలో పూసలమ్ముతూ విశాలమైన కనులతో సోషల్ మీడియా ద్వారా అందరినీ ఆకట్టుకున్న మోనాలిసా తెలుగులో కథా నాయికగా మారింది. సాయిచరణ్ హీరోగా వెంగ మాంబ క్రియేషనర్స్ బేనర్ పై రూపొందుతున్న ఈ చిత్రానికి లైఫ్ అని టైటిల్ ఫిక్స్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో నిర్మాత అంజన్న మాట్లాడుతూ.. ఈరోజు సినిమాను



ప్రారంభించాం. అలాగే రెగ్యులర్ షూటింగ్ కూడా జరుగుతుంది. సరికొత్త ప్రయోగంగా లైఫ్ సినిమాను ఆరంభించాం. కుంభమేళాలో చిన్న వ్యాపారం చేసి ఇండియా మొత్తం ప్రజాదరణ పొందిన అమ్మాయితో సినిమా చేస్తే క్రేజ్ వస్తుందని అనుకున్నాను. అనుకున్నట్లుగా దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో మోనాలిసా ను హీరోయిన్ గా ఎంపిక చేశాం. ఈ చిత్ర కథ సాఫ్ట్ వేర్ ఉద్యోగుల జీవితాల్లో చోటుచేసు కుంటున్న ఘటన ఆధారంగా వుంటుంది. ఈ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రముఖులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హీరో సాయి చరణ్ మాట్లాడుతూ.. దర్శకుడుని నేను కలిసిన రోజునే కథకు సరిపోతావని చెప్పారు. యూత్ కు బాగా కనెక్ట్ అయ్యే కథాంశంతో లైఫ్ చిత్రం రూపొందుతోంది. ఇందులో చక్కటి సందేశం కూడా ఇమిడి వుంది. అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.సీనియర్ నటుడు సురేష్ మాట్లాడుతూ.. నిర్మాత అంజన్న గారు దొంగాట సినిమా డిస్ట్రిబ్యూటర్ గా నాకు పరిచయం. ఓరోజు నాకు ఫోన్ చేసి సినిమా చేస్తున్నాను. కోరుకుంటున్నాను.మోనాలిసా మాట్లాడుతూ.. హైదరాబాద్ కు రావడం చాలా ఆనందంగా వుంది. నాతో తెలుగు సినిమా చేయడం చెప్పలేని ఆనందంగా ఉంది. ఇప్పుడు తెలుగు రాదు కానీ తెలుగు త్వరలో నేర్చుకుంటా, హీరోయిన్ గా చేస్తున్న లైఫ్ సినిమా అందరికీ మంచి లైఫ్ ఇస్తుందని భావిస్తున్నాను. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు.

# 'ఆర్యన్' తమిళ్‌లో సూపర్ హిట్



విష్ణు విశాల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఆర్యన్, ప్రవీణ్ కె దర్శకత్వంలో విష్ణు విశాల్ స్టూడియోజ్, శుభ్రా, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రేష్ట్ మూవీస్ అధినేత సుధాకర్ రెడ్డి ఈ సినిమాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో విడుదల చేయనున్నారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరో విష్ణు విశాల్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. తెలుగు ఆడియన్స్ అందరికీ నా హృదయపూర్వక నమస్కారం. మీరు నా సినిమాలు రాక్షసన్, ఎఫ్ఐఆర్, మట్టి కుస్తీ చాలా ప్రేమతో సపోర్ట్ చేశారు. రాక్షసన్ స్ట్రాంగ్ థ్రిల్లర్. ఎఫ్ఐఆర్ యాక్షన్ ఎమోషనల్ జర్నీ. మట్టి కుస్తీ ఫన్ ఎంటర్టైనర్. ఇప్పుడు ఆర్యన్ తో మళ్ళీ మీ ముందుకు వస్తున్నాను. డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ. తెలుగులో ఈ సినిమా రిలీజ్ కావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా ఆలోచన 10 ఏళ్ల క్రితం వచ్చినప్పుడే దీన్ని తెలుగులో చేయాలను కున్నాను. శ్రద్ధా శ్రీనాథ్ మాట్లాడుతూ.. డాకు మహారాజ్ తర్వాత మళ్లీ మిమ్మల్ని కలవడం చాలా ఆనందంగా ఉంది. ఆర్యన్ సినిమా నవంబర్ 7న రిలీజ్ కాబోతోంది. అక్టోబర్ 31 సినిమా తమిళ్లో రిలీజ్ అయింది. హీరోయిన్ మానస మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ గారికి నిర్మాతలకి థాంక్యూ. సినిమా చూడటానికి చాలా బ్యూటిఫుల్ గా ఉంటుంది. శ్రద్ధ గారు సినిమాలో చూడడానికి చాలా అందంగా ఉన్నారు. విష్ణు గారు ప్రతి మాట మనసు నుంచే మాట్లాడుతారు. నేను ఇందులో చేసిన క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.

# 'ది గర్ల్ ఫ్రెండ్'స్ఫూర్తినిచ్చింది : అబ్దుల్ వహాబ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జం బీతీటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీతో పాటు తెలుగులో.. ఈ నెల 14న, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో ఈ చిత్రానికి పనిచేసిన ఎక్స్‌పీరియన్స్ తెలియజేశారు మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వహాబ్.తెలుగులో నేను ఒప్పుకున్న మొదటి సినిమా.'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమా తర్వాత ఖుషి, హాయ్ నాన్న సినిమాలు చేశాను. ఇవన్నీ ప్రేమ కథా చిత్రాలే. వీటిలో 'ది గర్ల్ ఫ్రెండ్' కథలో ఇంటెన్సిటీ ఎక్కువగా ఉంటుంది. వరుసగాప్రేమ కథా చిత్రాలకు సంగీతాన్ని అందిస్తూ వచ్చాను. ఇప్పుడు వేరే జానర్ మూవీస్ కు ఆఫర్స్ వస్తున్నాయి. నేను సింగర్ నుంచి మ్యూజిక్ డైరెక్టర్‌గా మారాను. అందుకే నా సినిమాల్లో ఒక పాటైనా పాడమని మేకర్స్ అడుగుతుంటారు. త్వరలో మాస్, బీట్ సాంగ్స్ కూడా చేయబోతున్నా. అలాంటి మూవీస్ అవకాశాలు వస్తున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

## 86వ వార్డులో కోటి సంతకాలు సేకరణ

**కార్యక్రమంలో పాల్గొన్న తిప్పల నాగిరెడ్డి, తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి**



10లో

## జగన్‌ను కలిసిన రొంగలి



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంగలి జగన్నాధం గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన జగన్ దృష్టికి తీసుకొని వెళ్లారు.

# కేజీహెచ్‌లో నిలిచిన విద్యుత్ సరఫరా

**మధ్యాహ్నం నుంచి కీలక విభాగాలకు పవర్ కట్ -స్త్రీలు, చిన్న పిల్లల వార్డుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులు**



విశాఖపట్నం, నవంబర్ 6 ప్రభాతవార్త

కేజీహెచ్ లో గురువారం మధ్యాహ్నం నుండి విద్యుత్ నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చీకటి పడిన విద్యుత్ రాకపోవడంతో టార్చ్ లైట్‌లు వేసు కొని సొంత పనులతోపాటు భోజనం చేయవలసి వచ్చింది. వీరితోపాటు కేజిహెచ్ సిబ్బంది కూడా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చీకటి పడిన తర్వాత రోగులకు రోగ నివారణ మందు ఇవ్వటానికి చీకట్లో చాలా ఇబ్బందులు పడ్డారు. కొవ్వొత్తులు పెట్టుకొని సెల్‌ఫోను వెలుగులో రోగులకు మందులు అందించారు. మరోవైపు ఫ్యాన్లు తిరగకపోవడంతో దోమలతో కూడా ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం ట్రాన్స్ఫారం వద్ద శబ్దం వచ్చి విద్యుత్తు పోయిందని అప్పటినుండి రాలేదని కొంతమంది రోగులు చెబుతున్నారు. కీలక విభాగాల్లో కూడా విద్యుత్తుకు అంతరాయం రావడంతో అక్కడ వారు కూడా ఇబ్బందులు పడ్డారు. చిన్నపిల్లల వార్డులో కూడా విద్యుత్ లేకపోవడంతో కొంతమంది పిల్లలకు హీటర్ల పెట్టడం సాధ్యం కాలేదు. స్త్రీలు, పిల్లలు కూడా ఇబ్బందులకు గురయ్యారు. ఇంతవరకు అధికారులు స్పందించకపోవడంతో రోగులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. రాత్రి 9:00 సమయంలో విద్యుత్ సిబ్బంది. పరిశీలించగా విద్యుత్ వైర్లు తెగిపోయినట్టు గుర్తించారు. అనంతరం విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. దీంతో రాత్రి 12 లోపు విద్యుత్తు సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు.

# రెవెన్యూ డివిజన్ జాబితాలో నక్కపల్లి!

**రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం ముందుకు ప్రతిపాదనలు**






10లో

## నిరుపేదలకు 'కోటి' భరోసా

**ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఓ వరం : స్పీకర్ అయ్యన్నపాత్రుడు**





నర్సీపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ప్రజాసేవయే పరమావధిగా పనిచేస్తోందని, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి అండగా నిలిచే క్రమంలో, ఇప్పటివరకు 102 మంది లబ్ధిదారులకు సుమారు రూ. ఒక కోటి ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించగలిగామని ఆయన వెల్లడించారు. గురువారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ఆయన నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ ఒక్కరోజే 11 మంది లబ్ధిదారులకు రూ.5,47,527 (ఐదు లక్షల నలభై ఏడు వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు) విలువైన చెక్కులను స్పీకర్ స్వయంగా అందజేశారు. ఈ లబ్ధిదారులలో నర్సీపట్నం 10వ పేజీలో

## చదువుతో పాటు క్రీడలకు ప్రభుత్వ ప్రాధాన్యం

**జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలను ప్రారంభించిన గంటా**





10లో

# పేటలో ఆక్రమిత పంచాయితీ స్థలం స్వాధీనం జరిగేనా ?

**తప్పుడు రిజిస్ట్రేషన్‌తో రూ.5.5 కోట్ల విలువైన 420 గజాల స్థలం కబ్జా.. పంచాయతీ స్థలంలో విద్యుత్ మీటర్‌కు నిరభ్యంతర ధృవీకరణ పత్రం -ఎట్టకేలకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన పంచాయితీ అధికారగణం**



పాయకరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త

అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేట పంచాయతీలో ఇళ్లు, ఇళ్ల స్థలాల ధరలు పెరిగే కొద్దీ ఫేక్ రిజిస్ట్రేషన్లు పెచ్చు పెరిగిపోతున్నాయి. పట్టణంలో ఎక్కడైనా పంచాయితీ పబ్లిక్ స్థలం కనిపిస్తే చాలు రాత్రికి రాత్రే దానికి అడ్డుగోలు రిజిస్ట్రేషన్లతో బోగస్ దస్తావేజులు (డాక్యుమెంట్లు) తయారై పోతున్నాయి. కోట్లకు కక్కుర్తిపడి అడ్డగోలు దందాలతో రియల్టర్లు రెచ్చిపోతున్నారంటే పట్టణంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూసిన వారికి ఎవరికైనా అర్థం కాక తప్పదు. ఇదే కోవలో పేట పట్టణం సహా విశాఖ పట్టణానికి చెందిన ఇద్దరు బడా రియల్టర్లు పేట పట్టణానికి చెందిన ఒక వ్యాపారి 15 నెంబర్ ప్లాట్‌ను ఇటీవల కొనుగోలు చేసుకున్న విషయం తెలిసిందే. మరలా అదే స్థలం నెంబర్‌తో మరోసారి బోగస్ 10వ పేజీలో

# సైబర్ నేరస్తుల భరతం పడుతున్న విశాఖ పోలీసులు

**సైబర్ ముఠాకి క్రిప్టో కరెన్సీ, మ్యూల్ అక్కౌంట్స్ సప్లయ్ చేస్తున్న ఇద్దరు అరెస్ట్**





(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సైబర్ నేరగాళ్ళు ఎన్ని ఎత్తులు వేస్తున్నప్పటికీ విశాఖ పోలీసుల వద్ద మాత్రం నేరగాళ్ల పప్పులు ఉడకడం లేదు.. సైబర్ నేరస్థులను అరికట్టడంలో విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు మరొక ఎత్తు పైనే ఉంటారని నిరూపించారు. వారిపై చర్యలు తీసుకుంటు నేరగాళ్లలని కటకటాల వెనుకకి పంపిస్తున్నప్పటికి ఇంకా వారి కార్యకలపాలని కొనసాగిస్తూ అమాయకులను తప్పుత్రోవ వైపుకు మల్లిస్తున్న ముఠాకి క్రిప్టో కరెన్సీ, మ్యూల్ అక్కౌంట్స్ సప్లయ్ చేస్తున్న నల్గొండ జిల్లాకి చెందిన ఇద్దరు నేరగాళ్లని, విశాఖపట్నం పోలీస్ కమిషనర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు లోతయిన దర్యాప్తు చేసి, ముద్దాయిలను అత్యంత సాంకేతిక నయపుణ్యంతో ముద్దాయిలు తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా కోదాడలో వున్నట్లు నిర్ధారించుకొని సాంకేతిక సహాయంతో ముద్దాయిలని చాకచక్యంగా పట్టుకొని రిమండ్‌కి తరలించారు. ఈ మేరకు న్యాయమూర్తి నేరస్థులకు 15 రోజులు జుడీష్యల్ రిమాండ్ విధించారు.

### మోసం ఎలా జరిగింది?

జూలై 29వ తేదీ 2025 మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో, విశాఖపట్నం నగరంలోని గాజువాక పరిధి, కుర్మన్నపాలెంకు చెందిన పదవీ విరమణ చేసిన స్టీల్ ప్లాంట్ ఉద్యోగి (76)ని టెలిగ్రామ్ యాప్‌లో "గోద్రెజ్ ప్రాపర్టీస్" అనే పేరు మీద గ్రూప్‌లో యాడ్ చేశారు. ఇంటివద్ద నుంచే పార్ట్ టైమ్ జాబ్ 10వ పేజీలో

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండో రోజు కొనసాగిన ఏసీబీ తనిఖీలు

**296 జీవో పరిధిలో రిజిస్ట్రేషన్లు, భారీ ల్యాండ్ డీల్స్ పెండింగులపై విచారణ**



10లో

## సోరియాసిస్‌పై గీతం ఆసుపత్రి వైద్యశిబిరం



10లో

## జీరో వేస్ట్' కార్యక్రమంగా సిఐఐ భాగస్వామ్య సదస్సు



**దేశంలోనే మొట్టమొదటిగా విశాఖలో నిర్వహణ -ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సు విశాఖ చరిత్రలో చారిత్రాత్మకమే.. - స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**

11లో

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆంధ్రుల ఆత్మగౌరానికి సంబంధించింది..

## కాలయాపన తగదు

**మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్**

10లో

# నిరుపేదలకు 'కోటి' భరోసా

9వ పేజీ తరువాయి ..

మున్సిపాలిటీ నుండి ఇద్దరు, రూరల్ మండలం నుండి ఇద్దరు, మాకవరపాలెం మండలం నుండి ముగ్గురు, నాతవరం మండలం నుండి నలుగురున్నారని పేర్కొన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించడమే మా లక్ష్యమన్నారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి ఫలాలు అందేలా వ్యక్తిగత చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మాకవరపాలెం, నాతవరం మండలాల పార్టీ అధ్యక్షులు ఆరేటి పాత్రుడు, నందిపల్లి వెంకట రమణ, ఇతర ముఖ్య నాయకులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సోరియాసిస్‌పై గీతం ఆసుపత్రి వైద్యశిబిరం

( ప్రభాతవార్త -విశాఖపట్నం)

సోరియాసిస్ వ్యాధి కారణాలు, లక్షణాలు, చికిత్సపై ప్రజలలో అవగాహన కలిగించడానికి గీతం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) చర్మవ్యాధుల చికిత్సా విభాగం (డెర్మటాలజీ) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతం ఆసుపత్రి డెర్మటాలజీ విభాగం అధిపతి డాక్టర్ రాహుల్ రాయ్ మాట్లాడుతూ దేశంలో 2 శాతం జనాభా సోరియాసిస్ తో బాధపడుతున్నారని, ప్రాథమిక దశలో వైద్యులను సంప్రదించడం ద్వారా వ్యాధి వ్యాప్తి చెందకుండా చూడవచ్చునని తెలిపారు. సోరియాసిస్ శరీరం అంతటా వ్యాపిస్తే బయటకు రావడానికి మానసికంగా ఇబ్బందులు పడతారన్నారు. గీతం ఆసుపత్రిలోని తమ విభాగంలో అధునాతన చికిత్సా విధానాల ద్వారా వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ సదర్భంగా ఉచిత వైద్య శిబిరానికి హాజరైన వారికి రక్త పరీక్షలు, స్కిన్ బయాప్సీ వంటి పరీక్షలు నిర్వహించారు. తమ విభాగంలో లేజర్ చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. భీమిలి ప్రాధమిక వైద్య కేంద్రంలో సహితం సోరియాసిస్ ఉచిత అవగాహన, వైద్య పరీక్షా శిభిరం నిర్వహించారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్.పి.రావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తుల భరతం పడుతున్న విశాఖ పోలీసులు

9వ పేజీ తరువాయి ..

చేసుకోవచ్చు అని ఒక సందేశం రావడంతో, నిజం అనుకోని వారు పంపిన లింకు నందు అతని వివరాలు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత ఆయనకు "5 స్టార్ రేటింగ్స్" ఇచ్చే పనిని అప్పగించారు. మొదట్లో కొన్ని టాస్కులు పూర్తి చేసిన తరువాత లాభాలు కూడా అందడంతో నమ్మకం ఏర్పడింది. తర్వాత "ఫైజా" అనే వ్యక్తి, తాను సిబిఓఈ అనే కంపెనీకి సలహాదారునిగా పనిచేస్తున్నానని చెబుతూ, ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మబలికి నెఫ్ట్, ఐఎంపిఎస్, యూపీఐ మార్గాల ద్వారా డబ్బులు పంపించమని చెప్పింది. ఆ సూచనల ప్రకారం ఆయన మొత్తం రూ.15,51,000 లు వివిధ బ్యాంకు లావాదేవీల ద్వారా జమ చేసారు. మొదట కొంత లాభం తిరిగి ఇచ్చి విశ్వాసం కలిగించిన తర్వాత, తన సొంత డబ్బు పెట్టుబడిగా పెడితే రెట్టింపు చేస్తామని నమ్మబలికారు. అయితే వాగ్దానం చేసిన లాభాలు ఎప్పుడూ రాలేదు. దానికి బదులుగా, డబ్బు విడుదల చేయాలంటే మరింత మొత్తం చెల్లించాలంటూ మోసగాళు పదేపదే అడిగారు. తాను మోసపోయినట్టు గుర్తించిన వెంటనే, నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేసారు.దీంతో దర్యాప్తు - సాంకేతిక ఆధారాల సేకరణ ఫిర్యాదు నమోదు చేసిన వెంటనే విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ,అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా.శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకున్న వెంటనే సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు సాంకేతిక దిశగా దర్యాప్తు ప్రారంభించారు. మొదటిగా బ్యాంక్ ట్రాన్సాక్షన్లు, యూపీఐ పేమెంట్ లింకులు, టెలిగ్రామ్ గ్రూప్ ఐపి లాగ్స్, ఫేక్ వెబ్‌సైట్లను విశ్లేషించారు. ఈ ప్రక్రియలో అనేక లేయర్లు గుండా డబ్బు తిరిగి తిరిగి చివరికి నల్గొండ జిల్లా, నండిగూడెంకి చెందిన కొప్పెర విష్ణువర్ధన్ (21), సరగండ్ల కృష్ణయ్య (45) ఖాతాల్లోకి చేరినట్లు తేలింది. ముద్దాయి కొప్పెర విష్ణువర్ధన్, బినాన్స్ యాప్ ద్వారా యుఎస్‌డిటి (టెతర్) ట్రేడింగ్ చేస్తన్న సమయంలో అతనికి వివిధ సోషల్ మీడియా యాప్ ద్వారా పరిచయమై వ్యక్తులతో పి2పి ట్రాన్సాక్షన్ చేసేవారు. అతని సూచనల మేరకు అధిక కమిషన్ ఆశతో యూఎస్ డిటిలను పంపడం ప్రారంభించాడు. మొదట సూర్యాపేట బ్రాంచ్ లో డివిఎస్ అకౌంట్, తరువాత కోదాడ బ్రాంచ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో, ఇలా మొత్తంగా పదుల సంఖ్యలో అనేక అకౌంటులు తెరిచి బినాన్స్ పేరు మీద సైబర్ నేరగాళ్ల నుంచి అధిక కమిషన్ కోసం ఫ్రాడ్ అమౌంట్‌ని యూఎస్డిటి రూపంలో సైబర్ నెరగళ్ళకి అందించేవారు. మొత్తం సుమారు 10 బ్యాంక్ అకౌంట్లు ద్వారా క్యాష్ డిపాజిట్లు, సిడిఎం ట్రాన్సాక్షన్లు, యూఎస్డిటి కొనుగోళ్లు, అమ్మకాలు జరిపారు. ఈ నేరంలో ఇప్పటికే నంద్యాల జిల్లాకి చెందిన సఫియూర్ రెహ్మాన్, సహకరించిన అబ్దుల్ రెహ్మాన్, షేక్ హుస్సైన్ వాలిని విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు వారిని అరెస్టు చేయగా తాజాగా మరో ఇద్దరు ముద్దాయిలని అరెస్ట్ చేసి రిమండ్‌కి తరలించారు. సైబర్ నెరలకి వినియోగిస్తున్న బ్యాంక్ అక్కౌంట్స్, మొబైలు ఫోన్‌లని స్వాదీయన పరిచి కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ జుడీష్యల్ రిమాండ్‌కి ఆదేశించారు. ముద్దాయిలు వినియోగిస్తున్న సదరు అక్కౌంట్స్‌కి పరిశీలించగ వారు ఎక్కువుగా డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్, టాస్క్ బేస్డ్ పార్ట్ టైమ్ జాబ్స్, ఇన్వెస్టయిమెంట్ ఫ్రాడ్ వంటి సైబర్ నెరలకి వినియో గిస్తున్నట్లు నిర్ధారణ అయింది. ప్రధాన ముద్దాయి కోసం లోతయిన దహర్యాప్తు చేస్తునట్లు సైబర్ క్రైమ్ జోన్ 2 ఇన్స్పెక్టర్ బిఎండి ప్రసాద్ తెలిపారు.

# పేటలో ఆక్రమిత పంచాయితీ స్థలం

9వ పేజీ తరువాయి ..

రిజిస్ట్రేషన్‌కు తెగబడి రూ.5.5 కోట్ల విలువగల 420 గజాల పంచాయతీ పబ్లిక్ స్థలాన్ని అడ్డగోలుగా కొట్టేయడానికి ప్రయత్నించారంటే రియల్టర్ల అతి తెలివి దందా ఏ విధంగా ఉందో ఎవరైనా ఇట్టే అర్థం చేసుకోవచ్చు.అడ్డదాలో బోగస్ రిజిస్ట్రేషన్ చేసుకున్న ఈ ఆక్రమిత స్థలానికి కొంత మంది పెద్దల అండదండలతో తమ అత్యుత్తమ పలుకు బడిని ఉపయోగించి విద్యుత్‌శాఖ కార్యాలయం (ఏపీ ఈపీడీసీఎల్) నుంచి ఆక్రమిత స్థలానికి నిరుభ్యంతర ధృపత్రం (ఎన్‌ఓసి) సంపాదించి విద్యుత్ మీటర్ కూడా వేయించేశారంటే ఈ బడా బాబుల ఆగడాలు ఏ మేరకు ఉన్నాయో ఎవరైనా ఇట్టి అర్థం చేసుకోవచ్చు.చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా నిండా మునిగిన తర్వాత విషయం తెలుసుకున్న స్థానిక పంచాయతీ ఇంచార్జ్ ఈవో,డిప్యూటీ ఎంపీడీవో కుంచె దేవిడ్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఎట్టకేలకు కబ్జాకు గురైన పంచాయితీ పబ్లిక్ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయడం గమనార్హం.ఇక దురాక్రమణల దందా కథాకమామిషు విషయానికి వస్తే, పేట పట్టణానికి చెందిన పెద్దిరెడ్డి సూర్యకాంతం 1985 మార్చి 15న ఇదే గ్రామంలో గల సర్వే నెంబర్ 132-3బి లోని 1.74 ఎకరాలలో లేఅవుట్ కు అప్పట్లో పంచాయతీ అనుమతుల కోసం దరఖాస్తు చేశారు. ఈ లేఔట్ విషయమై తీర్మానం నెంబర్ 188 తో సదరు పంచాయతీ పాలకవర్గం 1985 మార్చి 15న తీర్మానం ఆమోదించింది. దరిమిలా ఈ సర్వే నెంబర్ లోని 1.74 ఎకరాల విస్తీర్ణాన్ని ఇళ్ల స్థలాలకు అనుమతిస్తూ అప్పటి పంచాయతీ కార్య నిర్వహణ అధికారి 1985 జూన్ 10 తేదీన ఉత్తర్వులు జారీ చేశారు.దీనిపై భూమి యజమాని సూర్యకాంతం అప్పట్లో ఈ భూమికి ఇంజనీరింగ్ ప్లాన్ అనుమతులు ప్రకారం 15 ప్లాట్లు మాత్రమే కేటాయిస్తూ, మధ్యలో రెండు రహదారులను లేఅవుట్ ప్లాన్ లో ఏర్పాటు చేస్తూ పంచాయితీ లేఅవుట్ రూపొందించారు. ఈ లేఔట్ లో ఎటువంటి నెంబరు కేటాయించకుండా తూర్పు భాగాన 420 గజాలను పంచాయతీ పబ్లిక్ స్థలంగా కేటాయిస్తూ లేఅవుట్ ప్రణాళికను క్రమబద్ధీకరించారు. దీనిపై కొంతమంది స్వార్థపరులు, బడా రియల్టర్లు 5.5 కోట్లు విలువ కాగల 420 గజాల విస్తీర్ణం ఉన్న పంచాయతీ స్థలాన్ని అడ్డగోలుగా కొట్టేయడానికి ఓ కన్నేసి కూర్చున్నట్లుగా పట్టణ వాసుల కథనం బట్టి తెలుస్తోంది. ఈ లేఅవుట్లో సర్వే నెంబర్ 132-3బి లోని 15వ నెంబర్ ప్లాట్ లో కేటాయించిన 552 గజాల స్థలాన్ని 2010 క్రితం పేట పట్టణానికి చెందిన ఒక వ్యాపారి కొనుగోలు చేసుకొని దరిమిలా రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు. దాని పక్కనే ఉన్న 420 గజాల పంచాయితీ స్థలాన్ని ఏదో విధంగా కొట్టేయడం కోసం మాటువేసి కూర్చున్న ఈ పెద్ద మనుషులిరువురు మరలా అదే (15వ) నెంబర్ ప్లాట్ పేరుతో ఇద్దరు బడా రియల్టర్లు 561.11 గజాల విస్తీర్ణంతో 9.11 గజాల స్థలాన్ని పెంచుకొని బోగస్ రిజిస్ట్రేషన్ దాక్యుమెంట్ నెంబర్ 3070/2013 తో అధికారులను ఏదో విధంగా కిందా మీదా పెట్టి నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 2013 జూలైలో 11న అడ్డదారిలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించు కొన్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ జరిగిన 15వ నెంబర్ ప్లాట్ కే మరలా మరో మారు రిజిస్ట్రేషన్ చేయించగలిగారంటే ఈ రియల్టర్ల పలుకుబడి ఏంటో ఎవరైనా సులభంగా అర్థం చేసుకోవచ్చు.ఈ బోగస్ రిజిస్ట్రేషన్ కు అన్నీ బాగా నప్పించుకోగలిగినా ఒక్క సరిహద్దుల దగ్గరికి వచ్చేసరికి ఈ మేధావులు తూర్పు దిక్కున ఈ లే అవుట్ లో లేని 16 నెంబర్ ప్లాట్ ఉన్నదని తప్పుడు క్రియేషన్‌తో అడ్డుగా బుక్ అయిపోయినట్లు తెలుస్తోంది. ఎవరో కొనుగోలు చేసుకున్న 15వ నెంబర్ ఫ్లాట్ కు మరోసారి అదే ప్లాట్ పేరుతో బోగస్ రిజిస్ట్రేషన్ చేయించిన ఈ అపర మేధావులు ఈ స్థలానికి ఉత్తరాన 12వ నెంబర్ ప్లాట్,పడమర 16 నెంబర్ ప్లాట్,దక్షిణ బాగాన్న జిఎన్‌టి రోడ్డు ఉన్నట్లుగా రిజిస్ట్రేషన్ చేయించి తమ అతి తెలివిని నిరూపించుకున్నట్లు పట్టణ వాసులు చెబుతున్నారు. ఇక కొసమెరుపునకు వస్తే, ఆ లేఔట్‌లో యజమానురాలు సూర్యకాంతం అప్పట్లో స్థానిక పంచాయితీకి పబ్లిక్ స్థలంగా కేటాయించిన 420 గజాల స్థలాన్ని అడ్డగోలుగా ఆక్రమించి కోట్లు కొట్టేయడం కోసం పంచాయితీ,రెవెన్యూ, అధికారులు సహా పట్టణ ప్రజలను ఈ విధంగా బురిడీ కొట్టించారంటే ఈ పెద్ద మనుషులు ఎంత ఘనులో ఈ కథా కమామిషు విన్నవారికి ఎవరికైనా అర్థం కాక తప్పదు.ఈ విధంగా కోట్లాది రూపాయలు విలువైన పంచాయితీ పబ్లిక్ స్థలాలు పరుల పాలవుతున్నా పంచాయతీ అధికారులు, పాలకులు సహా పట్టణ పెద్దలు వెర్రి చూపులు చూస్తున్నారే తప్ప ఇసుమంత కూడా పట్టించుకో లేదన్న విమర్శలు పట్టణ వాసుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఈ నియోజకవర్గంలో రాజ్యమేలుతున్న రాష్ట్ర హెూం శాఖ మంత్రి సహా జిల్లా అధికారి యంత్రాంగం,పంచాతీ పాలనాధికారులు మాట వరసకైనా పట్టించుకోకపోవడం పట్ల ఏం చేయాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో పట్టణవాసులు కొట్టుమిట్టాడుతున్నారు. దీనిపై అధికార పాలక పక్షం నేతలు, పంచాయితీ పాలకులు, పట్టణ పెద్దలు, పాలనాధికారులు ఏనిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దాం!

# రెవెన్యూ డివిజన్ జాబితాలో నక్కపల్లి!

(నక్కపల్లి- ప్రభాతవార్త)

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనలో భాగంగా పలు రెవిన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం ముందుకు పరిశీలనకు వచ్చింది. బుధవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయంలో జిల్లాల ప్రతిపాదన విషయ మై మంత్రుల ఉప సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇప్పుడున్న జిల్లాల సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతో పాటు ఆ జిల్లాలో ఏ మండలంలో చేర్చాలి అనేది పెద్ద ఎత్తున చర్చించారు. ఈ మేరకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందబోతున్న ఇప్పటివరకు నర్సీపట్నం డివిజన్ పరిధిలో ఉన్న పాయకరావుపేట నియోజకవర్గ కేంద్రమైన నక్కపల్లి మండలాన్ని డివిజన్ కేంద్రంగా ప్రతిపాదనలో భాగంగా ఏర్పాటు చేయాలని మంత్రుల ఉప సంఘం కమిటీలో ఉన్న పాయకరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రస్తుత రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రతిపాదనలు మంత్రులు ఉప సంఘం ముందు ఉంచారు. పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలో నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్. రాయవరం, కోటవురట్ల మండలాలు ఉన్నాయి .నక్కపల్లి ఆనుకుని ఉన్న ఎలమంచిలి నియోజకవర్గం అనకాపల్లి డివిజన్లో భాగమై ఉంది. ఇటు నక్కపల్లి కి దగ్గర్లో ఉంది. అటువంటి ఎలమంచిలితో కలుపుకొని నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ముందుకు వచ్చాయి. ప్రధానంగా సముద్రతీర ప్రాంతం కావడం రాష్ట్రంలో అత్యధిక రహదారి మార్గం కలిగిన రెండో ప్రాంతం కావడం ఇదే కాకుండా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు ప్రతిష్ఠాత్మకమైన ఆర్సిల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ లాంటి పరిశ్రమలు రాబోతున్న సందర్భంగా ఈ ప్రతిపాదన ముందుకు వచ్చాయని తెలుస్తుంది.! స్టీల్ ప్లాంట్ కు డిసెంబర్ ఆరో తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చేతుల మీదుగా శంకుస్థాపన జరగనున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో నక్కపల్లి కి ప్రాధాన్యత నేపథ్యంలో డివిజన్ కేంద్రం ఏర్పాటు అయితే ఈ ప్రాంతపు ప్రజలు ఏ సమస్యలు ఉన్న అటు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సీపట్నం డివిజన్ కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం ఉండదని భావిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఒకపక్క తీర ప్రాంతం.. మరోపక్క పారిశ్రామికంగా ఎదుగుతున్న ప్రాంతం.. ఈ నేపథ్యంలో నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రతిపాదన సిద్ధం చేయడం దానికి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మంత్రివర్గ ఉప సంఘం ముందు ప్రతి పాదన ఉంచడం ఈ విషయం తెలుసుకున్న పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.! ఏది ఏమైనప్పటికీ ఇది ఒక మంచి ఆలోచనని అటు పార్టీ వర్గాలు ఇటు ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్రంలో జిల్లాల విభజన నేపథ్యంలో నూతనంగా ఏర్పాటు అయ్యే ఏడు డివిజన్లో నక్కపల్లి డివిజన్ ఉంటాదనే ఆశ నక్కపల్లి మండల ప్రజల్లో చిగురించడం మొదలుపెట్టింది. ఇది ఇలా ఉండగా పాయకరావుపేట నియోజకవర్గాన్ని మాత్రమే రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తారా.. లేక ఎలమంచిలి నియోజకవర్గాన్ని కూడా చేర్చుతారా అనేది వేచి చూడా ల్సిందే.! ఇది ఒక భాగం అయితే ఉత్తరాంధ్రాకే ప్రసిద్ధి చెందిన ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం ఉండటం.. మరో ప్రక్క అందాలకు నిలయంగా కనిపించే రేవు పోలవరం సముద్రతీరం కనిపించడం.. ఈ డివిజన్ కేంద్రానికి వెళ్తే వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవచ్చు.. అదే కాకుండా కొంత సమయం సముద్రతీర ప్రాంతానికి వెళ్లి సేద తీర వచ్చు అనే ఆలోచన కూడా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు నక్కపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు మంత్రివర్గ ఉప సంఘం ముందు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఉంచడం పారిశ్రామిక అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ఇది మరో శుభవార్తని ,ఇది ఊహించని పరిణామని, ఆమె రుణము తీర్చుకోలేమని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ "ప్రభాతవార్త"కు తెలిపారు.

# సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారుల సోదాలు రెండో రోజుకు చేరుకున్నాయి. అవినీతి, అక్రమ లావాదేవీలపై సమాచారం అందిన నేపథ్యంలో అధికారులు ముమ్మర తనిఖీలు చేశారు. విశాఖలోని మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కూడా రెండో రోజు ఏసీబీ సోదాలు జరిగాయి. రిజిస్ట్రేషన్లలో అవకతవక లకు పాల్పడినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. గతంలో మధురవాడ సబ్ రిజిస్ట్రార్పై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఏడాది కాలంగా ఆయన చేసిన రిజిస్ట్రేషన్లపై అధికారులు ఆరా తీస్తున్నారు. మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బినామీలతో ఆర్థిక లావాదేవీలు జరిపినట్టు సమాచారం.కొందరు నేతల అండతో భారీగా అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇదిలా ఉండగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ కీలక ఆధారాలు సేకరించింది. 296 జీవో పరిధిలో రిజిస్ట్రేషనుల్ల, భారీ ల్యాండ్ డీల్స్ పెండింగులపై విచారణ చేపట్టింది. రాష్ట్రంలోనే అత్యధిక ఆదాయం వచ్చే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా మధురవాడ, సూపర్ బజార్, గంట్యాడ కాగా, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో 296 జీవో కింద చేయాల్సిన 260 డాక్యుమెంట్లు, 60 ప్రైవేట్ డాక్యుమెంట్ల పరిశీలించారు. విశాఖలో 9 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా.. ఈ ఆర్థిక సంవత్సరంలో 7 నెలల్లో దాదాపు 600 కోట్లు విలువైన ఆదాయం వచ్చింది.

# హౌసింగ్ లేఅవుట్‌లో ఎండి ప్రత్యేక పర్యటన

## గంగవరం, రామవరం లేఔట్లు సందర్శించిన ఎండి పి.అరుణ్ బాబు -ప్రాజెక్టులు పురోగతిపై ఎండి పర్యవేక్షణ -హౌసింగ్ లేఔట్‌ల అభివృద్ధిపై ఎండి,చైర్మన్ సమీక్ష

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త:



హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పి.అరుణ్ బాబు గురువారం విశాఖపట్నం, భీమిలి నియోజకవర్గం రామవరం, పెందుర్తి నియోజకవర్గం, గంగవరంలో గల హౌసింగ్ లేఔట్లను తనిఖీ చేశారు. లేఔట్ లో జరగ వలసిన అభివృద్ధి పనులు రోడ్లు నిర్మాణం, తాగునీటి సరఫరా, మురిగినీటి పారుదల, విద్యుత్తు పచ్చదనం మొదలగు విషయాలు గూర్చి హౌసింగ్ అధికారులతో చర్చించారు. తదనంతరం జిల్లా హౌసింగ్ కార్యాలయంలో చైర్మన్ బి. తాతయ్య బాబుతో కలిసి ఎండి పి అరుణ్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆప్షన్-3 ఇళ్ల స్టేజ్ వెరిఫికేషన్ వారం రోజుల్లో పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. నిబంధనల ప్రకారం స్టేజ్ అప్డేషన్స్ జరగాలని సూచించారు. డి హెచ్చెచ్ వెరిఫికేషన్ వివరాల్ని వివరించారు. డిహెచ్‌హెచ్, సిహెచ్ సత్తిబాబు, మేనేజర్ టీ మేరీ గ్రేస్, ఈఈలు సుబ్రహ్మణ్యం, సూరిబాబు, డిఇ రామకృష్ణ, ఏఈలు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# 86వ వార్డులో కోటి సంతకాలు సేకరణ

గాజువాక, నవంబర్ 6, ప్రభాతవార్త:

గాజువాక నియోజకవర్గం 86వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా గురువారం వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ చేపట్టింది. వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజక వర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి పాల్గొని ప్రజలు వద్ద నుండి సంతకాలు సేకరించారు. మెడికల్ బాబు, భూపతిరాజు శ్రీనివాసరాజు, జీవీ రమణ రెడ్డి, జీలకర్ర నాగేంద్ర, చిట్టి బాలకృష్ణ, శ్రీనివాస్ పట్నాయక్, చిట్టి దేముడు, పరదేశి, విక్కీ, నిర్మల, తుంపాల లక్ష్మణ్, మాటూరి శ్రీనివాస్,పత్తిపాటి శ్రీనివాసులు, జనార్దన్, సన్యాసి రావు, పద్మ, సరోజిని, దుర్గమ్మ, నజీం, పండు, పట్నాల రాజు చంద్రిక, సుబ్బరాజు, ప్రసాద్, కేబుల్ బుజ్జి, రామనాయుడు, మోహన్, రామకృష్ణ, సురేష్, రామారావు, నాయుడు, రమణ, రామరాజు, దేవ ఆదిత్య, విజయ్, వెంకటరావు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలకు ప్రభుత్వ ప్రాధాన్యం

ఆనందపురం, నవంబర్ 6, ప్రభాతవార్త

చదువుతో పాటు క్రీడలకు ప్రభుత్వం ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం హైస్కూల్ లో అండర్ 17 జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలను గురువారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించించిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో వెయిటేజ్ ఇవ్వనున్నట్టు వెల్లడించారు. క్రీడల్లో గెలుపు, ఓటములను పట్టించుకోకూడదని, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలుగానే భావించి క్రీడా స్ఫూర్తి చాటాలని పేర్కొన్నారు. క్రీడల వల్ల జీవితంలో ఎంత పెద్ద సమస్యనైనా తట్టుకునే ధైర్యం అలవడుతుందన్నారు.

ఎంతో మంది విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చి దిద్దిన పి.ఈ.టి. ఉమా మహేశ్వరరావు సేవలను శ్లాఘించారు. విద్యా వ్యవస్థ బలోపేతం కావాలంటే మౌలిక సౌకర్యాలతో పాటు తగినంత మంది టీచర్లు అవసరమని గుర్తించి సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 17 వేల పోస్టులను భర్తీ చేశారన్నారు. అయిదేళ్ల వైసీపీ హయంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని గంటా విమర్శించారు. వచ్చే ఏడాది జనవరిలో కొత్త డీఎస్సీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నామని.. ఇకపై ప్రతి ఏటా కొత్త టీచర్ల రిక్రూట్మెంట్ ఉంటుందన్నారు. విద్యార్థులు భోజనం చేయడానికి స్కూల్లో డైనింగ్ హాల్ లేదని గతంలో హైస్కూల్‌కు వచ్చినప్పుడు చెప్పడంతో స్పందించి డైనింగ్ హాల్ ఏర్పాటు చేయిస్తున్న గంటాకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కామేశ్వరరావు, ఎమ్మార్వో శ్రీనుబాబు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గాడు వెంకటప్పడు, గంర్రెడ్డి సోమినాయుడు, పాంద్రంగి అప్పలరాజు, లక్ష్మి, తమ్మిన అప్పలరాజు, బమ్మిడి ఉమాదేవి, రమణ, శివాజీ, కుమార్, ఎర్ర రాజు, కోరాడ వైకుంఠం, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, SIRANGI SUBHA LAKSHMI W/O SIRANGI SHARATH previously called MANUBOTHU SUBHALAKSHMI R/O 10-32/3, VISALAKSHINAGAR, VIZAG, now changed my name from MANUBOTHU SUBHALAKSHMI to SIRANGI SUBHA LAKSHMI. Hence forth I will be called as SIRANGI SUBHA LAKSHMI for all purposes. (Ro.No.28899)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**ఇండియన్ బ్యాంక్** **మద్దిలపాలెం శాఖ** విఐపి రోడ్డు, శ్రీ కృష్ణా టవర్స్, స్పెన్సర్స్ సూపర్ మార్కెట్ ఎదురుగా, విశాఖపట్నం-530003, ఆంధ్రప్రదేశ్

**(Appendix IV) స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: శ్రీ సిద్దాబత్తుల నారాయణరావు,** తండ్రి: సూర్యారావు, సమీప డోర్ నెం.2-82/5/1, పాత సర్వే నెం.93/89, కొత్త సర్వే నెం.93/4, 93/5, 93-6, యల్లపువానిపాలెం ఏరియా, గోపాలపట్నం, జివిఎంసి పరిధి, విశాఖపట్నం జిల్లా, **సహ-ఋణగ్రహీత: శ్రీమతి డి.మంగమ్మ,** భర్త: సిద్దాబత్తుల నారాయణరావు, సమీప డోర్ నెం.2-82/5/1, పాత సర్వే నెం.93/89, కొత్త సర్వే నెం.93/4, 93/5, 93-6, యల్లపువానిపాలెం ఏరియా, గోపాలపట్నం, జివిఎంసి పరిధి, విశాఖపట్నం జిల్లా వారు మా యొక్క **మద్దిలపాలెం బ్రాంచ్‌**కు చెల్లించవలసిన బకాయి **రూ.14,22,653.03 పై** (అక్షరాల పద్నాలుగు లక్షల ఇరవై రెండు వేల ఆరు వందల యాభై మూడు రూపాయల మూడు పైసలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.12.08.2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 & 9 ప్రకారము **తేది.04-11-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి **తేది.29.10.2025** నాటికి **రూరూ.14,15,704/-** (అక్షరాల పద్నాలుగు లక్షల పదిహేను వేల ఏడు వందల నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జికి లోబడి వుందునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, జివియంసి పరిధిలో, గోపాలపట్నం, యల్లపువానిపాలెం ఏరియా, సమీప డోర్ నెం.2-82/5/1, పాత సర్వే నెం.93/89, కొత్త సర్వే నెం.93/4, 93/5, 93-6లోని 124.00 చు.గు.లు లేదా 103.680 చ.మీ.ల విస్తీర్ణంలో నివాస యోవత్తు ఆస్తి. **హద్దులు: పడమర:** కణితి కళావతి గారి ఆస్తి, **తూర్పు :** బుద్దా సూర్యప్రకాశరావు గారి ఆస్తి, **దక్షిణం :** 12 అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 3 అ.ల సడకదారి.

తేది : 04-11-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్



**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి సమక్షంలో**
గ్రౌండ్ & 1వ అంతస్తు, 31-31-21, సాయి బాబా వీధి, నారాయణ భవన్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.

**Case No. OA. 872/2025**

చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు.
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) రూల్స్, 1993 లోని సబ్-రూల్(2ఎ) తో చదవండి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్, మహారాణిపేట, విశాఖపట్నం, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చీఫ్ మేనేజర్ ... దరఖాస్తుదారు

వర్సెస్

M/s. లార్విన్ అసోసియేట్స్ & 2 ఇతరులు

టు:

1. M/s. లార్విన్ అసోసియేట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్స్ : శ్రీ మర్ల రమేష్ & శ్రీమతి మర్ల ఉమా మణి, డి.నెం.307, 58-1-235/105, తారకరామ ఎన్‌క్లేవ్, NAD పోస్ట్, విశాఖపట్నం-530009.
2. శ్రీ మర్ల రమేష్, తండ్రి : లింగం సన్యాసి మర్ల, మేనేజింగ్ పార్ట్‌నర్, M/s. లార్విన్ అసోసియేట్స్, ఫ్లాట్ నెం.502, సాయి వైష్ణవి ఎన్‌క్లేవ్, రోడ్ నెం.4, అగనంపూడి, వడ్లపూడి, విశాఖపట్నం-530046. మరొక చిరునామా : ఫ్లాట్ నెం.502, 4వ లేన్, సాయి వైష్ణవి ఎన్‌క్లేవ్, షిరిడీ సాయి నగర్, అగనంపూడి, గల్లవానిపాలెం, విశాఖపట్నం, ఆం.ప్ర-530053.
3. శ్రీమతి మర్ల ఉమా మణి, భర్త : మర్ల రమేష్, వర్కింగ్ పార్ట్‌నర్, M/s. లార్విన్ అసోసియేట్స్, ఫ్లాట్ నెం.502, 4వ లేన్, సాయి వైష్ణవి ఎన్‌క్లేవ్, షిరిడీ సాయి నగర్, అగనంపూడి, గల్లవానిపాలెం, విశాఖపట్నం, ఆం.ప్ర-530053. మరొక చిరునామా : ఫ్లాట్ నెం.502, సాయి వైష్ణవి ఎన్‌క్లేవ్, రోడ్ నెం.4, అగనంపూడి, వడ్లపూడి, విశాఖపట్నం-530046.

**పత్రికా ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

OA 872/2025, గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి/రిజిస్ట్రార్ ముందు తేది. 29.10.2025 న లిస్ట్ చేయబడినది.

గౌరవనీయ ట్రిబ్యునల్ సెక్షన్ 19(4) క్రింద పేర్కొన్న దరఖాస్తుపై సమన్లు/నోటీసులు జారీచేయబడ్డాయి. (OA) క్రింద రూ. 31,93,348.73 పై ఋణాల రికవరీ కొరకు దావా మీకు వ్యతిరేకంగా దాఖలు చేయబడ్డాయి. (పత్రాల కాపీలతో పాటు దరఖాస్తు మొదలైనవి జతచేయబడ్డాయి).

చట్టంలోని సెక్షన్ 19, సబ్ సెక్షన్ (4) ప్రకారం మీరు, ప్రతివాదులు ఈ క్రింది విధంగా నిర్దేశించబడ్డారు:

(i) సమన్లు పంపిణీ చేసిన ముప్పై రోజులలోగా ప్రతిపాదించిన చర్య ఎందుకు మంజూరు చేయకూడదో చూపించడానికి;
(ii) అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారు పేర్కొన్న ఆస్తులు మరియు ఇతర యాజమాన్యాలు కాకుండా ఇతర ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడం.
(iii) అసలైన దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద బహిర్గతం చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా అటువంటి ఇతర ఆస్తులను అమ్మకం చేయడం లేదా ఇతర క్రయ వ్యవహారాల నుండి మీరు నిరోధించబడ్డారు. ఆస్తుల జోడింపు కోసం దరఖాస్తు యొక్క విచారణ పెండింగ్‌లో ఉంది.
(iv) మీరు ఈ లోపు ఆ ఆస్తులను క్రయం ద్వారా బదిలీ చేయకూడదు. విక్రయం లేదా ఇతరత్రా తమ వ్యాపారం యొక్క సాధారణ పద్ధతి తప్ప, భద్రతా ఆసక్తిని సృష్టించిన మరియు / లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులపై ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా బహిర్గతం చేయబడిన ఆస్తులను విక్రయించరాదు, లీజు లేదా ఇతరాత్ర ద్వారా బదలాయించకూడదు.
(v) సురక్షితమైన ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అటువంటి విక్రయ ఆదాయాన్ని బ్యాంకు లేదా ఆర్థిక సంస్థల వద్ద సెక్యూరిటీ వడ్డీని కలిగి ఉన్న ఖాతాలో జమ చేయాలి.

మీకు దరఖాస్తుదారు అందించిన దావా యొక్క కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయాలని మరియు **తేది.25-11-2025 న ఉదయం 10:30 ని॥లకు** ప్రిసైడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా మీరు నిర్దేశించబడ్డారు. మీరు దరఖాస్తు చేయుటలో విఫలమైతే మీ గైర్హాజరు సమయంలో నిర్ణయం తీసుకోబడుతుంది.

నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది 01 నవంబర్ 2025 న జారీచేయబడినది.

సమన్లు జారీ చేసిన అధీకృత అధికారి వారి సంతకం



**ఇండియన్ బ్యాంక్** **సీతమ్మపేట శాఖ** 47-7-32, సూర్య గార్డెన్స్, 4వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530016

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట శాఖ,** విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై **ది.10-12-2025న** అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట శాఖ,** విశాఖపట్నంకు బకాయి మొత్తం **ది.03-11-2025 నాటికి రూ.34,51,145/-** (అక్షరాల ముప్పై నాలుగు లక్షల యాభై ఒక్క వేల నూట నలభై ఐదు రూపాయలు మాత్రము) మరియు **తేది.04.11.2025** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత : శ్రీ బందారు నారాయణమూర్తి,** తండ్రి : బి. వెంకటేశ్వరరావు & బందారు కాంచన (సహ-ఋణగ్రహీత), ఫ్లాట్ నెం.46, సెక్టార్ -5, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వాల్తేరు వార్డు యొక్క టి.ఎస్.నెం.62, బ్లాక్ నెం.6, పెద వాల్తేరు నుండి ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్స్ ఆఫీస్ మీదుగా సిరిపురం జంక్షన్ పోవు రోడ్డుకు పడమర వైపున 1212.75 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 57 చ॥గ॥లు లేదా 47.659 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలోని కృష్ణాంజలి టవర్స్, నాల్గవ అంతస్తు నందు 2000 చ॥అ॥లు ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.లు ఎఫ్ఎఫ్-5 & ఎఫ్ఎఫ్-6 యోవత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** రోడ్డు కోసం ఎస్టేట్ వారు వదిలిన ఎస్.నెం.62 లోని 20 అ॥ల వెడల్పు ఖాళీ స్థలం (ప్రస్తుతం 20 అ॥ల రోడ్డు), **దక్షిణం :** ఎస్ నెం.63-కరకచెట్టు రోడ్డు (ప్రస్తుతం పెదవాల్తేరు నుండి ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆఫీస్ మీదుగా సిరిపురం జంక్షన్‌కు పోవు రోడ్డు), **పడమర :** ఖాళీ స్థలం మరియు ఇప్పటి డి.నెం.8-1-4తో గల అవుట్ హౌస్ (ప్రస్తుతం డి.నెం.8-1-7తో గల ఆకృతి అపార్ట్‌మెంట్స్ కాంప్లెక్స్), **ఉత్తరం :** బొబ్బిలిశెట్టి కామరాజు గారి నుండి ఆంధ్ర జమీందారు గారు కొనుగోలు చేసిన సర్వే నెం.62లోని భాగమైన ఖాళీ స్థలం (ప్రస్తుతం శ్రీమతి ఎ. రాజేశ్వరి గారికి చెందిన డోర్ నెం.9-42-9/1తో గల ఇల్లు మరియు స్థలం), నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-5 & ఎఫ్ఎఫ్-6నకు హద్దులు : **తూర్పు :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్. | రూ. 46,87,000/- (అక్షరాల నలభై ఆరు లక్షల ఎనభై ఏడు వేల రూపాయలు మాత్రమే) | రూ. 4,68,700/- (అక్షరాల నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) | 10-12-2025 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB3086315250 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.09.12.2025 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s PSB Alliance** వారి వెబ్‌సైట్ **(www.baanknet.com)** నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **M/s PSB Alliance** హెల్ప్‌డెస్క్ నెం. 08291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **support.baanknet@psballiance.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **support.baanknet@psballiance.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 08291220220 నందు సంప్రదించండి. **https://baanknet.com** లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : సీతమ్మపేట సం/- అధీకృత అధికారి,
తేది : 05-11-2025 ఇండియన్ బ్యాంక్

## పాఠశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన

ఆనందపురం, నవంబర్ 6, ప్రభాతవార్త:



ఆనందపురం మండలం బంటుబిల్లి వారికల్లాలులో పాఠశాల భవనం నిర్మాణం కోసం అధికారులు స్థల పరిశీలన చేశారు. బంటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వేములవలస ఎఫ్ హెచ్ పాఠశాల భవనం పూర్తి శిథిలావస్థకు చేరుకుంది. దీంతో గత నాలుగేళ్లుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు కొత్త పాఠశాల భవనం నిర్మాణానికి వేములవలస రెవెన్యూ గ్రామంలోని సర్వేనంబర్ 39-5 లో ప్రభుత్వ భూమిని పరిశీలన చేసారు. వీఆర్వో పుష్పలత, సర్వేరు అశోక్ స్థలాన్ని పరిశీలించి నివేదికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, నాయకులు బంటుపల్లి గోవిందరావు, దొంతల అప్పలరాజు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల క్యాన్సర్ను తొలిదశలో గుర్తించడం అత్యంత కీలకం

### ఆంకాలజిస్ట్ డాక్టర్ రామావత్ దేవ్

ఆరిలోవ, నవంబర్ 6, ప్రభాతవార్త



ఊపిరితిత్తుల క్యాన్సర్ను తొలిదశలో గుర్తించడం అత్యంత కీలకమని, లో - డోస్ సిటీ స్కాన్లు, నిరంతర శ్వాస సమస్యలను సమయానికి పరిశీలిం చడం వలన ముందస్తు నిర్ధారణ సాధ్యమవుతుందని తద్వార మెరుగైన చికిత్స ఫలితాలు, దీర్ఘకాలిక జీవన అవకాశాలు పెరుగుతాయని మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ అంకాలజిస్ట్ డాక్టర్ రమావత్ దేవ్ అన్నారు. ఈ మేరకు ఊపిరితిత్తుల క్యాన్సర్ పై మరింత అవగాహన కోసంలో అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలను ఊపిరి తిత్తుల క్యాన్సర్ అవగాహన నెలగా గుర్తిస్తారని, పొగతాగే వారిలో మాత్రమే కాకుండా గాలి కాలుష్యం, పర్యావరణ విషతుల్యాలకి గురయ్యే పొగతాగని వారిలో కూడా పెరుగుతుందన్నారు. భారతదేశం లో 70% కంటే ఎక్కువ కేసులు మూడవ దశ లేదా అంతకంటే ముందరి దశలోనే గుర్తించబడుతున్నాయని దీనికి ప్రధాన కారణం ప్రారంభ లక్షణాలను గుర్తించకపోవడం అన్నారు. ఊపిరితిత్తులను కాపాడుకోవడం అంటే మీ జీవితాన్ని కాపాడుకోవడం.. ఈ నవంబర్లో మనమందరం ఆ ప్రతిజ్ఞ చేయాలని మెడికవర్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, నవంబర్ 6, ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు పుష్పాలతో అత్యంత వైభవంగా స్వర్ణ పుష్పార్చన జరిగింది. స్వర్ణ పుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు.

## ఈనెల 13న సాగరదుర్గ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

పద్మనాభం, నవంబరు 6,ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామంలో పల్లెగడ్డ సమీపం లో కొలువ దీరిన సాగరదుర్గ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవంను ఈ నెల 13 వతేదీన నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త బుగత సత్యనారాయణ అన్నారు. ఆరోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు జరపనున్నట్లు ఆయన అన్నారు. అన్నసమారాధన నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ వార్షికోత్సవంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అసంపూర్తిగా విజయానందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరుగుదొడ్లు

పద్మనాభం, నవంబరు 6, పరభాతవార్త



మండలంలో విజయానం దపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో నిర్మించిన విద్యార్థుల మరుగు దొడ్లు అసంపూర్తిగా నిలిచి పోయాయి. దీంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వ హయామాలో ఈ మరుగుదొడ్లను అసంపూర్తిగా వదిలివేసారు. దీంతో విద్యార్థులు పాఠశాల పక్కన ఉన్న కోనేరు వద్దకు, దట్టంగా ఉన్న తుప్పలు, డొంకలు, తోటలలోకి వెళ్లాల్సి వస్తుంది. దీంతో విషసర్పాలకు భయపడుతున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. అలాగే ఈపాఠశాలలో ఉన్న మంచినీటి బోరుబావి మరమ్మత్తలకు గురైంది.దీంతో కరెంటు లేనిపుడు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దురదృష్టవశాత్తు ప్రమాదం జరగక ముందే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి త్వరితగతిన ఈ మరుగుదొడ్లను , మరమ్మతులకు గురైన బోరును బాగుచేసి వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థులు కోరుతున్నారు.

## త్వరలోనే డంపింగ్ యార్డ్కు శాశ్వత పరిష్కారం

### రాష్ట్ర స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి

గాజువాక,నవంబర్ 6,ప్రభాతవార్త



డంపింగ్ యార్డ్కు త్వరలోనే శాశ్వత పరిష్కారం చెబుతామని రాష్ట్ర స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి అన్నారు. గురువారం 76వ వార్డు గంగవరం పోర్ట్ రోడ్లో ఉన్న గాజువాక డంపింగ్ యార్డ్ను గాజువాక నాయకులతో కలిసి పర్యటిం చారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు డంపింగ్ యార్డ్ సమస్యను మా దృష్టికి తీసుకు వచ్చారని దీంతో డంపింగ్ యార్డ్ను ఈరోజు సందర్శించామని తెలిపారు. డంపింగ్ యార్డ్ సిబ్బంది, ఏ.ఎం.హెచ్.ఓ, జోనల్ కమిషనర్, ఎస్.ఈలతో మాట్లాడారు. రోజుకు ఎన్ని టన్నుల మేరకు చెత్త డంపింగ్ అవుతుంది, ఎంత తరలిస్తున్నారు, ఎన్ని మిషన్లు రన్ అవుతున్నాయి వంటి విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జీవంసి అధికారులను విజయవాడ కార్పొరేషన్ కార్యాలయం రావాలని ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే డంపింగ్ కు శాశ్వత పరిష్కారానికి దారి చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, గాజువాక ఇంచార్జ్ ప్రసాదుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, నవంబర్ 6, ప్రభాతవార్త

పైనాపిల్ కాలనీ 33/11 కె.విఎస్ఎస్లో గల 11 కెవి ఫీడర్ మరమ్మతులు కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ దిగువ ప్రాంతాలకు శ్రీ కృష్ణాపురం, ఎస్ ఎస్ ఎన్ నగర్, రామకృష్ణాపురం, పైనాపిల్ కాలనీ, ముడసర్లవ పార్క్, సెంట్రల్ జైల్ తదితర ఏరియాలో విద్యుత్కు అంతరాయం కలుగునని జోన్-3, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రతి శుక్రవారం ఎమ్మెల్యే గంటా గ్రీవెన్స్



భీమిలి, నవంబర్ 6, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇక నుంచి ప్రతి శుక్రవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గ్రీవెన్స్ నిర్వహిం చనున్నట్టు ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు మధురవాడలోని జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో గ్రీవెన్స్ జరుగుతుందని పేర్కొంది. ప్రజలు తమ సమస్యలను, వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తే వాటికి పరిష్కారం చూపిస్తారని తెలియజేసింది.

## కార్తీక పౌర్ణమి లోక కళ్యాణార్థం మహా రుద్రాభిషేకం..



విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

రూపాకుల రవికుమార్, చైర్మన్, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ పద్మనాభ మండలంలో బర్లపేట గ్రామం విశాలాక్షి స్మృతి వనంలో లోక కళ్యాణార్థం జరిగిన మహా రుద్రాభిషేకము పూజలో పాల్గొన్న రవికుమార్ ముందుగా సమరయోధులు రూపాకుల సుబ్రమణ్యం, విశాలాక్షి కాంస్య విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. భక్తి శ్రద్ధలతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, భవాని భక్తుల సమక్షంలో వేద పండితులు వీరన్న శర్మ, మల్లేశ్వర శర్మ మంత్రోచ్ఛరణలతో పూజా కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మహా రుద్రాభిషేకము ఇక్కడ నిర్వహిస్తున్నామని అన్నారు. సృష్టికి మూలమైన పరమశివుని ఆశీస్సులు అందరికీ ఉండాలని, పాడిపంటలతో గ్రామాలు విరాజిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మి, ఎస్ మహేష్, ఎస్ పూజిత, బిజెపి నేతలు ఉప్పాడ అప్పారావు, పాలూరి కృష్ణారావు, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, మరగడ గౌరీ రెడ్డి, బర్ల బాలాజీ, బర్ల వెంకటేష్, బర్ల కనక, మల్లీశ్వరి పాల్గొన్నారు.

## ప్రజా సంకల్పయాత్రకు ఎనిమిదేళ్లు...సంబరాలు జరుపుకున్న వైకాపా శ్రేణులు

గాజువాక,నవంబర్ 6 ప్రభాతవార్త :



వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు 8ఏళ్ళు పూర్తైన సందర్భంగా బీసీ రోడ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మార్డుపూడి పరదేశి ఆధ్వర్యంలో భారీ కేక్ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక వైఖపా సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు దాదాపుగా 125 నియోజకవర్గాలు 180 రోజులు 3000 వేల కిలోమీటర్లు పదివేల గ్రామాలు దాదాపుగా 45 లక్షల కుటుంబాలను కలుసుకుంటూ సాగిన ప్రజా సంకల్పయాత్ర నేటికి ఎనిమిదేళ్లు పూర్తి అయ్యిందని అన్నారు. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి అందించని సంక్షేమం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించారని అన్నారు. నక్క వెంకటరమణ, గోందేశి వెంకటరమణరెడ్డి, గోందేశి మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ కేసులో గాయపడిన ఇద్దరికి రూ.లక్ష పరిహారం అందజేత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు కావలసిన సహాయం అందజేయడం జరుగుతున్నదనీ సీపీ శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఈ సహాయక కేంద్రం తీసుకున్న చర్యల ఫలితంగా, హిట్ అండ్ రన్ కేసులో గాయపడిన సీతమ్మధారకు చెందిన కనపర్తి వీరేందర్కు, మద్రిపాలెం, గ్రీన్ గార్డెన్కు చెందిన జాగు. అనే వారికి ఒక్కొక్కరికి, రూ.50 వేలు, చొప్పున మొత్తం రూ.లక్ష వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందనీ ఆయన తెలిపారు. ఇంతవరకు 90 మంది బాధితులకు మొత్తం రూ.72 లక్షల పరిహారం అందజేయడం జరిగిందన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరైనా సహాయం కొరకు, రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నందు గాని, లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793కి గాని సంప్రదించగలరనీ తెలిపారు.

## క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యం : పెందుర్తి సీఐ సతీష్ కుమార్

### - విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్కుమార్ పెందుర్తి మేఘాద్రిగెడ్డ డా.బి.ఆర్. అంబేద్కర్ గృహకుల పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందని, జ్ఞానం మాత్రమే జీవితాన్ని మారుస్తుందన్న సందేశాన్ని విద్యార్థినిలకు తెలియజేశారు. అలాగే విద్యార్థులతో చర్చిస్తూ, స్త్రీలపై జరిగే ఈవ్టీజింగ్, వేధింపులు, దౌర్జన్యాలు, లైంగిక నేరాలు వంటి వాటి గురించి,వాటికి సంబంధించిన చట్టపరమైన శిక్షలు, ఇటువంటి సంఘటనలు ఎదురైతే తక్షణమే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాల్సిన బాధ్యత గురించి స్పష్టంగా వివరించారు. ఇన్స్పెక్టర్ విద్యార్థినిలకు భరోసా ఇస్తూ, మీరు ఇచ్చే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందన్నారు. పోలీసు విభాగం మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుని మీకు న్యాయం చేయడమే మా బాధ్యత" అని భరోసా కలిగించారు.ఇంకా, ప్రస్తుత కాలంలో విస్తృతంగా జరుగుతున్న సైబర్ క్రైమ్ మోసాలు, ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగాలు పై ఉదాహరణలతో అవగాహన కల్పిస్తూ, పర్సనల్ ఇన్ఫర్మేషన్ పంచుకోవద్దని,అపరిచితుల లింకులను క్లిక్ చేయకుండా ఉండాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఈ విషయంలో సైబర్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యార్థినిలు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ, "ఇన్స్పెక్టర్ స్వయంగా వచ్చి మా సమస్యలు తెలుసుకుని, మా భవిష్యత్తుకు ఉపయోగపడే సూచనలు చేసినందుకు ఎంతో ప్రోత్సాహం కలిగిందని అన్నారు. పాఠశాల సిబ్బంది కూడా, పోలీసు అధికారులు సమయాన్ని కేటాయించి, విద్యార్థులతో మాట్లాడి, వారికి చట్టం, భద్రత మరియు జీవన విలువలపై అవగాహన కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## పది నెలలకే కుంగిన యారాడ ఘాట్ రోడ్



గాజువాక,నవంబర్ 6,ప్రభాతవార్త

నూతనంగా నిర్మించిన యారాడ ఘాట్ రోడ్డు 10నెలలకె కుంగిపోవడంతో స్థానికులు ఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు. జీవీఎంసీలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, నాణ్యతలో డొల్లతనం మరోసారి బయటపడిందని స్థానికులు మండిపడుతున్నారు. సుమారు రూ 2కోట్ల జీవీఎంసీ నిధులతో యారాడ కొండమీదకి వెళ్లే రహదారి పనులు చేపట్టగా అది 10 నెలలకే కాంక్రీట్ దెబ్బతిని 2 ముక్కలుగా విడిపోయి భూమి సైతం పక్కకు ఒరిగిపోయింది. దీంతో యారాడకు వెళ్లాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు. రహదారి కింద భారీ పైప్ లైన్ కూడా దెబ్బతినడంతో నీరు వృథాగా పోతోంది. నాసిరకంగా నిర్మించిన గుత్తేదారుడు పై జీవీఎంసీ కమీషనర్ చర్యలు తీసుకోవాలని,సమస్య పరిష్కరానికి కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఢిల్లీ సదస్సుకు హాజరు

విశాఖపట్నం, నవంబర్ 6,ప్రభాతవార్త




ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకూ కేంద్ర ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో జరుగుతున్న 18వ అర్బన్ మొబిలిటీ ఇండియా కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్పో -2025 కార్యక్రమంలో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా అందిన ఆహ్వానం మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ తరుపున సదస్సుకు విఎంఆర్డీఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, జాయింట్ కమిషనర్ కె రమేశ్ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇందు నిమిత్తం వీరిద్దరు ఢిల్లీకి పయనమయ్యారు. ఈ సదస్సులో విఎంఆర్డీఎ ద్వారా చేపడుతున్న పట్టణాభివృద్ధి, సదుపాయాల కల్పన, ఇతర సౌకర్యాలపై సదస్సులో వివరించనున్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ గృహ, పట్టణ అభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా పరిశీలించనున్నారు.

## నగరంలో ప్రప్రథమంగా తృప్తి క్యాంటీన్ ప్రారంభం

### ప్రజలకు అందుబాటులో తక్కువ ధరలలో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు



విశాఖపట్నం, నవంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయ సాధన దిశగా విశాఖ నగరంలో ప్ర ప్రదమంగా తృప్తి క్యాంటీన్ ఆర్కే బీచ్ సమీపంలో ప్రారంభించడం జరిగిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో, జీవీఎంసీ యు సి డి ప్రాజెక్టు డైరెక్టర్ పిఎం సత్యవేణి లతో కలిసి ఆర్కే బీచ్ లో తృప్తి కాంటీన్ ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రుటా తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలనే ఆశయ సాధన దిశగా ప్రప్రదంగా విశాఖ నగరంలో ఆర్కే బీచ్ లో తృప్తి క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. విశాఖ నగరంలో ఐదు క్యాంటీన్లు ప్రారంభించవలసి ఉందని ముందుగా ఆర్కే బీచ్లో ప్రారంభించడమైనదన్నారు. ఇది పూర్తిగా డ్వాక్రా మహిళలచే నిర్వహింపబడుతుందని వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ క్యాంటీన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. అతి తక్కువ ధరలతో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు తృప్తి క్యాంటీన్ లో లభిస్తాయన్నారు. ప్రజలు ఈ తృప్తి క్యాంటీన్లను వినియోగించుకోవాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ మహిళలను, డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెడుతున్నారని, ఆ దిశగా నగరంలో ప్రప్రదంగా తృప్తి క్యాంటీన్ను ఆర్కే బీచ్లో ప్రారంభించి ప్రజలకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరల్లో అందుబాటులో ఉంచామన్నారు. అనంతరం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను, మౌలిక సదుపాయాలను ప్రజలకు అందిస్తుందని అందులో భాగంగా ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ఆరోగ్య భద్రతను కల్పిస్తూ వారికి వ్యాపార మార్గాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నేడు ప్రారంభమైన తృప్తి కాంటీన్లో ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ తృప్తి క్యాంటీన్లను మహిళలచే నిర్వహించబడుతుందని మహిళల ఆర్థిక బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ తృప్తి క్యాంటీన్లను ప్రజలు వినియోగించుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీ యుసిడి ఏపీడీలు, సివోలు, రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### మెప్మా, జీవీఎంసీ సహకారంతో..

## నగరంలో ప్ర ప్రథమంగా తృప్తి క్యాంటీన్ ప్రారంభం

### ప్రజలకు అందుబాటులో తక్కువ ధరలలో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయ సాధన దిశగా విశాఖ నగరంలో ప్రప్రదమంగా తృప్తి క్యాంటీన్ ఆర్కే బీచ్ సమీపంలో ప్రారంభించడం జరిగిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో, జీవీఎంసీ యు సి డి ప్రాజెక్టు డైరెక్టర్ పిఎం సత్యవేణిలతో కలిసి ఆర్కే బీచ్లో తృప్తి కాంటీన్ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రుటా తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలనే ఆశయ సాధన దిశగా ప్రప్రదంగా విశాఖ నగరంలో ఆర్కే బీచ్ లో తృప్తి క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. విశాఖ నగరంలో ఐదు క్యాంటీన్లు ప్రారంభించవలసి ఉందని ముందుగా ఆర్కే బీచ్ లో ప్రారంభించడమైనదన్నారు. ఇది పూర్తిగా డ్వాక్రా మహిళలచే నిర్వహింపబడుతుందని వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ క్యాంటీన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. అతి తక్కువ ధరలతో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు తృప్తి క్యాంటీన్లో లభిస్తాయన్నారు. ప్రజలు ఈ తృప్తి క్యాంటీన్లను వినియోగించుకోవాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ మహిళలను, డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రవేశ పెడుతున్నారని, ఆ దిశగా నగరంలో ప్రప్రదంగా తృప్తి క్యాంటీన్ ను ఆర్కే బీచ్ లో ప్రారం భించి ప్రజలకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరల్లో అందుబాటులో ఉంచామన్నారు. అనంతరం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను, మౌలిక సదుపాయాలను ప్రజలకు అందిస్తుందని అందులో భాగంగా ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ఆరోగ్య భద్రతను కల్పిస్తూ వారికి వ్యాపార మార్గాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నేడు ప్రారంభమైన తృప్తి కాంటీన్ లో ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ తృప్తి క్యాంటీన్లను మహిళలచే నిర్వహించబడుతుందని మహిళల ఆర్థిక బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ తృప్తి క్యాంటీన్లను ప్రజలు వినియోగించుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ యు సి డి ఏపీడీ పద్మావతి, జోన్ 4 టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు కొల్లి సింహాచలం, సివోలు, రిసోర్స్ పర్సన్లు ,స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జీరో వేస్ట్' కార్యక్రమంగా సిఐఐ భాగస్వామ్య సదస్సు

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

దేశంలోనే మొట్టమొదటి జీరో వేస్ట్ కార్యక్రమంగా సిఐఐ భాగస్వామ్య సదస్సు విశాఖలో నిర్వహించడం జరుగుతుందని, విశాఖ చరిత్రలో చారిత్రాత్మకంగా ఇది నిలిచిపోతుందని, పర్యావరణహితంగా సదస్సు ఏర్పాట్లను నిర్వహించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లలో నిర్వాహకులకు పలుసూచనలు చేశారు. అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ వేదికగా నవంబర్ 14,15వ తేదీలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ ప్రాంగణంలో స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి, ఇతర మంత్రులు విదేశాలలో పర్యటించి పెట్టుబడులకు ఉత్తమ కంపెనీలను స్వయంగా ఆహ్వానించారన్నారు. సదస్సులో పాల్గొనేందుకు దేశ విదేశాల నుండి 3 వేల మంది అతిధులు ,ప్రతినిధులు విశాఖ నగరానికి వస్తున్నారని, 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులుగా రానున్నాయని, తద్వారా 7 లక్షల 50వేల మంది యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన జరుగునన్నారు. ఈ మహా సదస్సు ఏర్పాటులకు జీవీఎంసీ యంత్రాంగం ఒక నెల రోజులు ముందు నుండే అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి పనులను, సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తున్నందుకు, జీరో వెస్ట్ మోడల్లో సిఐఐ భాగస్వామ్య సదస్సు - 2025 నిర్వహణకు జీవీఎంసీ యంత్రాం గం సర్వం సిద్ధంగా ఉన్నందుకు చైర్మన్ అభినందనలను తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయ సాధనే లక్ష్యంగా ఆంధ్ర రాష్ట్రాన్ని స్వచ్ఛత దిశగా అభివృద్ధి చేసేందుకు ఏడాదికాలం నుండి ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో పరిశుభ్రత ,స్వచ్ఛతపై అవగాహనను కల్పించి స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను చేరుకున్నామని చైర్మన్ తెలిపారు. ఆ దిశగా ఈ మహత్తర కార్యక్రమాన్ని దేశంలోనే మొట్టమొదటిసారిగా నూతన ఆరంభంగా విశాఖ చరిత్రలో నిలిచిపోయేందుకు, ఈ సదస్సును పూర్తిగా "జీరో వేస్ట్" మోడల్ కార్యక్రమంగా ధ్రువీకరిస్తూ నిర్వహిస్తున్నట్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారని చైర్మన్ తెలిపారు. ఈ సదస్సును పర్యావరణ పరిరక్షణ దిశగా వినూత్న పద్ధతిలో "జీరో వెస్ట్ మోడల్ " కార్యక్రమంగా నిర్వహించనున్నా మన్నారు. సదస్సులో ఉత్పత్తి అయ్యే అన్ని రకాల వ్యర్థాలను 100 శాతం రీసైకిల్ చేసి పునర్వినియోగం చేయనున్నా రని, ఈ కార్యక్రమానికి సంబంధించి జీవీఎంసీ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, సిఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) లతో సాంకేతిక సహకారంతో సమగ్ర సర్క్యులర్ ఎకానమీ విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ఉత్పత్తి అయ్యే ఏ వ్యర్థమూ పర్యావరణంలోకి విడుదల కాకుండా, అన్ని ఘన, ద్రవ మరియు బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసి పూర్తిగా రీసైకిల్ చేయనున్నామని, సదస్సు ప్రాంగణంలోనే ఆన్ సైట్ కంపోస్టు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఘన వ్యర్థాలను కొనుగోలు చేసేవారికి అందించనున్నామన్నారు. ఈ వినూత్న కార్యక్రమం ఒక రోల్ మోడల్ గా దేశవ్యాప్తంగా సుస్థిర ఈవెంట్ నిర్వహణకు కొత్త ప్రమాణాన్ని నెలకొల్పి, విశాఖపట్నాన్ని మోడల్ గ్రీన్ సిటీగా నిలబెట్టడమే లక్ష్యమని తెలిపారు. చారిత్రాత్మకమైన పార్ట్నర్షిప్ సమ్మిట్ గా ఇది చరిత్రలో నిలిచిపోతుం దని ఆయన అన్నారు. ఇకపై ఎటువంటి కార్యక్రమాలు అయినా జీరో వేస్ట్ కార్యక్రమాలుగా రాష్ట్రమంతటా నిర్వహించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారని, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆ దిశగా కార్యాచరణ చేపట్టిందన్నారు. ఈ సదస్సులో ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా పర్యావరణహితమైన వస్తువులనే వినియోగించాలని, గాజు, క్లే బాటిల్లను, రాగి పిండితో తయారుచేసిన టీ కప్పులను, బయో డీగ్రేడబుల్ వస్తువులనే వినియోగించాలని, జీరో వేస్ట్ కార్యక్రమంగా ధ్రువీకరిం చినందున ప్రతి ఒక్కరూ జీరో వేస్ట్ అని రూపొందించిన బ్యాడ్జీలను ధరించాలని, ఆ బ్యాడ్జీలు సదస్సులో ఒక మంచి గుర్తింపుకు చిహ్నంగా ఉంటాయని నిర్వాహకుల ప్రతినిధులకు చైర్మన్ సూచిరారు. సదస్సు ప్రాంగణంలో ఫ్లెక్స్ బ్యానర్ లకు బదులుగా క్లాత్ బ్యానర్లు, డిజిటల్ స్క్రీన్సు, సమాచారం కొరకు క్యూఆర్ కోడ్ పద్ధతిని వినియోగించాలని, పార్కింగ్ స్థలంలో నీటి ట్యాంకర్ తో కూడిన టాయిలెట్లను, మంచినీటి సరఫరా, డంపర్ బిన్లు, తదితర మౌలిక సదుపాయాలలో ఏర్పాట్లలో లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డా.ఇఎన్ వి.నరేష్కుమార్కు చైర్మన్ ఆదేశించారు. అనంతరం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సిఐఐ భాగస్వామ్య సదస్సును విశాఖ వేదిక నిర్వహించడం ఎంతో గర్వకారణమని, అలాగే సిఐఐ భాగస్వామ్య సదస్సు దేశంలోనే మొట్టమొదటి జీరో వేస్ట్ కార్యక్రమంగా నిర్వహించడం చరిత్రలోనే నిలిచిపోతుందని పేర్కొన్నారు. జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, సహాయ వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, రవికుమార్, నొవోటల్ జనరల్ మేనేజర్ లక్ష్మి, ఇతర జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కనువిందు చేసిన కార్తీక దీపోత్సవం..

**గూడెం కొత్తవీధి నవంబర్ 6, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం నిమ్మలపాలెం గ్రామంలో శ్రీ శ్రీ అభయ లింగేశ్వర గుడి వద్ద కార్తిక దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది బుధవారం సాయంత్రం 6 గంటలకు జరిపిన ఈ కార్యక్రమం చూపరులకు మరియు భక్తులకు కనువిందు చేసింది. ఈ కార్యక్రమాన్నీ ఉద్దేశించి మాజీ జనరల్ సెక్రెటరీ మరియు ఆలయ ధర్మకర్త మామిడి నాగేంద్ర మాట్లాడుతూ 7 గంటల నుండి అన్నసంతర్పణ జరిగిందని,అనంతరం కోలాటం,దింస మరియు ఇతర సాంస్క ృతిక కార్యక్రమాలు జరిగాయని అన్నారు. విచ్చేసిన భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా రాత్రి 12 గంటలకు పాలు ఇచ్చి చేద తీర్చమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్స వ కమిటీ సభ్యులు డి.సోమలింగం,డి.సింహాచలం, ఎం.లోకేష్ వర్మ, ఎం.శివాజీ ,పి.సతీష్,డి.బాలయ్య పడాల్ గ్రామ పెద్దలు ఎం.బాలయ్య, డి.వీరన్నపడాల్, ఎం.మురళి, కృష్ణ ,గుడి పూజారి ఎం సత్యనారాయణ మరియు భక్తులు పాల్గొన్నారు.



## ఒకే పొలంలో వివిధ రకాల పంటలు అధిక లాభాలు :ఏఓ

**గూడెం కొత్తవీధి, నవంబర్ 6, పభాతవార్త**



మండలంలోని పెదవలస పంచాయతీ పరిధిలోని దోకులూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు మాట్లాడుతూ, ఇటీవల తుఫాను కారణంగా వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో చీడపీడల నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వరి పంట తరవాత పొలాలు ఖాళీగా ఉంచకుండా జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు చేయవచ్చని, అదేవిధంగా కొమ్ముశెనగ పంటను కూడా రైతులు సాగు చేయడం ద్వారా అదనపు లాభాలు పొందవచ్చని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి గిరిబాబు మరింతగా మాట్లాడుతూ, ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకంలో భాగంగా పప్పు దినుసు పంటలైన పెసర, మినుము విత్తనాలు రైతులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే సైకిల్ వీడర్స్ను కూడా రైతులకు రాయితీ ధరల్లో అందజేస్తున్నట్టు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఏఓ నాగ శంకర్, గిరిజన వికాస్ సభ్యులు సత్యనారాయణ, బాలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఏపీఎఫ్‌డీసీ కాఫీ డిఏం కార్యాలయం ఎదుట కాఫీ కార్మికులు ఆందోళన

**పాడేరు, నవంబర్ 6, ప్రభాతవార్త**



ఏపీఎఫ్ డీసీ కాఫీ కాఫీ కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కారం కోసం ...ప్రధానంగా సంస్థను కాపాడుకొనే ప్రయత్నంలో భాగంగానే సమ్మె అనేది జరుగుతుందని కాఫీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు లింగేరి.సుందరరావు పేర్కొన్నారు.గురువారం కాఫీ కార్మికులు పనులు బందు(సమ్మె మొదటి రోజు) కాఫీ డిఏం కార్యాలయం ఎదుట కాఫీ కార్మిక సంఘం హెల్పర్స్, కార్మికులు ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు లింగేరి.సుందరరావు మాట్లాడుతూ ప్రధానంగా 2024 నవంబర్లో జరిగినటువంటి ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ 6వ తేదీ నుండి సమ్మె చేపట్టడం అనేది జరుగుతుందన్నారు. ఏపీఎఫ్ డిసి సంస్థలో గతంలో కింద స్థాయి నుండి పై స్థాయి వరకు సుమారుగా 350 మంది వివిధ స్థాయిలో సిబ్బంది ఉండేవారు. క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించే(పనులు చేయించే) దాంట్లో ప్రధానంగా ప్లాంటేషన్ కండక్టర్స్ 90 మంది వరకు ఉండేవారు ఇప్పుడు కేవలం నాలుగురు, ఐదుగురు మాత్రమే ప్లాంటేషన్ కండక్టర్స్ ఉన్నారు. రిటైర్మెంట్ అయిపోతున్నప్పటికీ వాళ్ళ ప్లేస్ లలో భర్తి జరగడం లేదు. హెల్పర్స్ పేరుతో 2010లో 18 మందిని నియామకం చేపట్టి కనీస వేతనంలో ఇవ్వకపోగా వల్ల కష్టాని దోచుకొంటున్నారు.ప్రమోషన్స్ ఇవ్వకపోగా, కనీసం క్షేత్రస్థాయిగా ఉన్నటువంటి పోస్టులైన ప్లాంటేషన్ కండక్టర్స్‌ను కూడా నియమించకపోవడంతో ఉన్న హెల్పర్స్ పని భారం పెరగడమే కాకుండా 90 మంది ఉండవలసినటువంటి ప్లాంటేషన్ కండక్టర్స్ కేవలం హెల్పర్స్ తో కలిపి 25 మందితో మాత్రమే సుమారుగా 3 వెళ్ల హెక్టార్షను క్షేత్రస్థాయి పనులు చేపించుకొని వాళ్ళ కష్టాన్ని యాజమాన్యం దోచుకుంటుంది. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పర్స్ కె. కాంతమ్మ,సుందర్ కుమార్,రామారావు, వసంత,కన్నాద్,వరాలక్ష్మి, దేవి,చిన్నలమ్మ, ఎర్రమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను కొనసాగించాలని సమావేశం

**రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో ఎంపిపి పాఠశాలలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకూ తిరిగి కొనసాగించాలని తల్లిదండ్రులు కలెక్టర్ కు అర్జీపై గురువారం పాఠశాలలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్బంగా యం. ఇ. ఓ సత్యనారాయణదొర మాట్లాడుతూ ఇప్పటి వరకూ జీవో 117 ప్రకారం 3, 4, 5 తరగతులు ఉన్నత పాఠశాలలో కొనసాగేవని, జీ వో రద్దుతో బాటు తల్లిదండ్రులు, గ్రామస్తులు కలెక్టర్ కు అర్జీపై సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈసందర్బంగా సర్పంచ్ మురళీ కృష్ణ, జడ్పీటీసీ జ్యోతి మాట్లాడుతూ గత 50 సం. లుగా ఎంపిపి పాఠశాలలో ఐదో తరగతి వరకూ కొనసాగుతుందన్నారు. అదే తరహాలో ఐదో తరగతి వరకూ కొనసాగించాలని కోరారు. విద్యాకమిటీ చైర్మన్ పొడుగు మల్లిఖార్జున కూడా పాఠశాలను గతంలో మాదిరిగా నిర్వహించాలన్నారు. అందరూ కలిసి తీర్మానం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం. ఇ. ఓ లు కె. వి. వి సత్యనారాయణదొర, టి. సూరయ్యరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ పొడుగు మల్లిఖార్జున, అంకం రవికుమార్, హెచ్. యం కుంజం సతీష్, నీలాద్రి చైతన్య, సి. ఆర్పీలు విష్ణువర్ధన్, సతీష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శివాలయ రహదారి పనులకు శంఖుస్థాపన

**రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త**



గురువారం రాజవొమ్మంగిలో ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు అధ్యక్షతన శివాలయంనకు రూ.6 లక్షలు ఎంపిపి నిధులతో నిర్మించనున్న సి.సి రహదారి పనులకు ఎంపిపి గోము. వెంకటలక్ష్మీ, ఎంపిటిసిలు చప్పా చంద్రరాణి, కనిగిరి గంగదుర్గలు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎంపిపి మాట్లాడుతూ మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం 2025 26 నిధుల నుండి రెండు విడతలుగా రూ. 6 లక్షలు రూపాయలు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సిఫార్సులు ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ ముప్పన కేశవ్, గ్రామ పెద్దలు చీడిపల్లి అప్పారావు, ఎంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మీ, సర్పంచులు కొంగర మురళికృష్ణ, చీడి శివ, పంచాయితీ వార్డుమెంబర్లు, కో ఆప్షన్ సభ్యులు అడపా కామేష్, జనసేన జి.సాయి, కనిగిరి దుర్గాప్రసాద్, నాగులపల్లి కుశరాజు, మంతెన ముసలయ్య, చప్పా శ్రీనుబాబు, నేతలు రాజా, ముప్పన సురేష్, కనిగిరి వీరబాబు, కె.రాంబాబు, ఆధ్య రమేష్, వై.శ్రీను, మిరియాల పార్వతి, కూటమి నేతలు, భారీగా గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి కొత్త శకం దోకులూరులో కలెక్టర్ సందర్శన

**పాడేరు,నవంబర్6, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ గురువారం పాడేరు మండలం దోకులూరు గ్రామాన్ని సందర్శించి రైతులలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఆయన సందర్శనతో దోకులూరులో ప్రకృతి వ్యవసాయానికి ఒక కొత్త శకం మొదలైందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. సందర్శనలో భాగంగా కలెక్టర్ మొదటగా రైతు కృష్ణరావు స్థాపించిన బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ ను లాంఛనంగా ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన బయో ఇన్‌పుట్ల తయారీ, వాటి వినియోగం, గడువు తేదీల వంటి అంశాలను రైతు కృష్ణరావుతో కలెక్టర్ స్వయంగా చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు కృష్ణ రావు కృషిని కలెక్టర్ ప్రశంసించారు. అనంతరం కలెక్టర్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దేశీ విత్తనాల ప్రదర్శనను సందర్శించారు. ఈ ప్రదర్శనలో 65కిపైగా దేశీ విత్తన రకాలు ప్రదర్శించారు, కలెక్టర్ వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. స్థానిక విత్తనాలను సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించి, రైతులు సంప్రదాయ విత్తనాల వినియోగం పెంచాలని సూచించారు. కొత్తగా నియమితులైన ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌లతో సమావేశమయ్యారు. శిక్షణా విధానాలు, ప్రాక్టికల్ మోడల్స్ గురించి అడిగి తెలుసుకుని, ప్రకృతి వ్యవసాయ విస్తరణలో వారి పాత్ర కీలకమని వారిని ప్రోత్సహించారు. ప్రకృతి వ్యవసాయ సూత్రాలను కచ్చితంగా పాటించి, ప్రతి గ్రామంలో రైతులను ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని హితవు పలికారు. అనంతరం దేశీ వరి వంగడలు, ఎటిఎం మరియు ఎగ్రేడ్ మోడల్స్, అలాగే 60కిపైగా పంటలతో ఉన్న బయో డైవర్సిటీ ప్లాట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో నేరుగా మాట్లాడి పంటల వైవిధ్యం, నేల ఆరోగ్యం, బయో ఇన్‌పుట్ల వినియోగంపై సూచనలు అందజేశారు. కార్యక్రమం ముగింపులో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టీ.బాబురావు నాయుడు, డిపిఎం లాలం భాస్కర్ రావు కలెక్టర్ కి శాలువాతో సత్కరించారు. జిల్లా కలెక్టర్ సందర్శనతో దోకులూరు గ్రామస్థులు, రైతులు ఉత్సాహంతో నిండిపోయారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని, బాలికల ఆశ్రమ పాఠశాలను డి ఏం అండ్ హెచ్ డా. డి.కృష్ణమూర్తి నాయక్ ఆకస్మిక తనిఖీలు

**పాడేరు, నవంబర్ 6, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి కందమామిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను, మినుములూరు అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి.కృష్ణమూర్తి నాయక్ పేర్కొన్నారు. ముందుగా కందమామిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల పరిసరాలను తరగతి గదులను తనిఖీ చేసారు. 10వ తరగతి విద్యార్థినులకు సైన్స్ పాఠంను బోధించారు. విద్యార్థినులకు అందిస్తున్న పోస్తికాహారం గూర్చి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులతో అయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గూర్చి ఆరోగ్య విద్యను బోదించడం జరిగింది. వ్యాధులు ప్రభాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చేతి గోర్లను కత్తిరించుకోవాలని, భోజనం చేసే ముందు మరియు మల విసర్జన తర్వాత చేతులను సబ్బుతో కడగాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత విద్యను అబ్యాసించాలంటే ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలకు విచ్చేసిన విద్యార్థిని కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న విద్యార్థినులకు ఇండ్లకు తీసుకొని వెల్ల రాదని, నాటు మందులను పసరు మందులను తినిపించరాదని, ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్సలు చేయించాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మలేరియా, డయేరియా మరియు ఇతర వ్యాధుల బారిన పడిన విద్యార్థినుల వివరాలను అడిగితెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి వైద్యం కొరకు సమీప ఆసుపత్రికి తెసుకొని వెళ్ళినప్పుడు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. స్టూడెంట్ హెల్త్ రికార్డ్‌లో ప్రతి విద్యార్థికి హెల్త్ స్క్రీనింగ్ మరియు సర్వీస్ వివరాలు నమోదు జరుగునని అన్నారు. వీటిద్వార అర్బీఎస్కె అన్ని పాఠశాల పిల్లల స్క్రీనింగ్ మరియు రిఫెరల్ రికార్డులు డిజిటలైజ్ చేయబడతాయని. పాఠశాల ఆరోగ్య కార్యకలాపాలకు సంబంధించిన సంబంధిత సమాచారం/అర్బీఎస్కె కింద నిర్వహించబడుతున్నదని అన్నారు. ఇటివల జిల్లా వ్యాప్తంగా ఉన్న 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి 3,283 అంగన్వాడీ కేంద్రాలలో 1,28,916 బాల లాలికలు మరియు 2,908 పాఠశాలల్లో 1,97,992 మంది చదువుచున్న విద్యార్థిని విద్యార్థులు చదువుచున్నారని అన్నారు. ఇటివల కురిసిన వర్షాల కారణంగా జరిగిన వాతావరణ మార్పుల వలన జ్వరాలు, వ్యాధులు మరియు చర్మ సంబందిత వ్యాధులు ప్రభలే అవకాసం ఉన్నందున ముందస్తు ప్రణాళిక ఆదారంగా పి.హెచ్.సిల వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది తక్షణమే పరిక్షలు నిర్వహించి చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్, కందమామడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక స్టాక్‌లను తనిఖీ చేసిన మైనింగ్ ఏడి ఆనంద్..

**- వివరాలను వెల్లడిస్తున్న విహారి ఏజెన్సీ లోడరు వేణు**

**ఎటపాక: నవంబర్ 6, ప్రభాతవార్త**



ఎటపాక మండల పరిధిలోని గుండాల ఇసుక స్టాక్ పాయింట్ 1, స్టాక్ పాయింట్ 2 లను జిల్లా మైనింగ్ అధికారి యం.ఆనంద్ తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా మైనింగ్ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు ఎంతో మేలు చేసిందని, ఇసుక స్టాక్‌పాయింట్‌లో ఏర్పాటు చేసి భవన నిర్మాణాలు చేసుకోవ దానికి అందుబాటులోకి తీసుకుని వచ్చిం దని మండలంలో ఏర్పాటు చేసిన రెండు స్టాక్ పాయింట్లను విహారి ఏజెన్సీ లోడర్ వేణు కు అప్ప జెప్పడం జరిగిందని, ఈ స్టాక్ పాయింట్ల వద్ద ప్రభుత్వ అనుమతులుతో వాహనాలకు ఇసుక సరఫరా చేయబడు తుందని, ఈ ఇసుక విధానాన్ని స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక అవసరతను బట్టి లబ్ధిదారులు ముందస్తు బిల్లులు తీసుకొని ఇసుక సరఫరా చేసుకోవచ్చని తెలిపారు, అదేవిధంగా ఎటువంటి అనుమతులు బిల్లులు లేని వాహనాలను ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద రాణించవద్దని తెలిపారు, అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సరిహద్దులో భద్రాచలం ఉండడంతో ఆంధ్ర ఆధార్ కార్డులుతో ఇసుకను తెలంగాణ రాష్ట్రానికి తీసుకు వెళుతున్న వాహనాలను గుర్తించి ఆ వాహనాలకు ఇసుక నింపరాదని, సచివాలయ సిబ్బందికి రెవెన్యూ అధికారులకు తెలియజేశారు, ఇసుక రవాణా చేసే వాహనాలు ఇసుక లోడింగ్ అనంతరం తర్పలీలతో కప్పుకొని వెళ్లాలని సూచించారు.కార్యక్రమంలో ఎటపాక మండల తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో నాగమణి, పోలీస్ సిబ్బంది మైనింగ్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రికి అంబులెన్స్ మంజూరు చేయండి

**గూడెం కొత్తవీధి నవంబర్ 6, ప్రభాతవార్త**



గూడెం కొత్తవిది మండలం ఆర్.వి నగర్ గ్రామ పి.హెచ్.సి కి అంబులెన్స్ లేక రోగులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని, ఆర్ వి నగర్ ఆసుపత్రికి అంబులెన్స్ మంజూరు చేయాలని అల్లూరి సీతా రామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి వినతి పత్రం అందజేసిన వైసిపి నేత అరకట్ట అంజి. గత కొన్ని నెలలుగా మరమ్మ తులకు గురైన అంబులెన్స్ ఇప్పటివరకు ఎటువంటి ఉపయోగం లేకుండా ఉండటంతో గూడెం కొత్త వీధి పి హెచ్ సి అంబులెన్స్ ఉపయోగిస్తున్నామని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లేక రోగులు మరియు చుట్టుపక్క గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారనీ, ఆర్ వి నగర్ పి హెచ్ సి కి అంబులెన్స్ మంజూరు చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత అరికట్ట అంజి ,రాజారావు పి.హెచ్.సి అంబులెన్స్ డ్రైవర్ చిన్ని గ్రామస్తులు పాల్గొన్నారు

## 2027 నాటికి పూర్తి స్థాయిలో డిజిటల్ సెన్సెస్ రూపకల్పన..

**- ఏకలవ్య పాఠశాలలో మూడవరోజు ప్రీ టెస్ట్‌లో పాల్గొ న్న అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్. ఏ.పీ,తెలంగాణల ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి జె.నివాస్. ఐ.టీ.డీ.ఏ పీ.వో తిరుమణి శ్రీపూజ**

**గూడెం కొత్తవీధి, నవంబర్ 6, ప్రభాతవార్త**



గూడెం కొత్తవిది మండలం, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో సెన్సస్ ఆఫ్ ఇండియా 2027 ప్రీ టెస్ట్ ఫేస్ 1హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ టైర్ 3 ట్రైనింగ్ ఫర్ ఏనుమరియేటర్స్ అండ్ సూపర్వైజర్స్ కార్యక్రమం గత మూడు రోజులుగా జరుగు తుంది. దీనిలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ జే. నివాస్ రావటం జరిగింది. రాబోయే 2027 సెన్సస్ చేయడం కోసం సెన్సెస్ ఆఫ్ ఇండియా నాలు గు చార్జెస్ చేయడం జరిగింది. అందులో జీకే వీధి లో ఒక చార్జిగా పరిగణిస్తూ దేశంలోనే ఇదొక సుధీర ప్రాంతంగా పరిగణిస్తూ, ఈ లోతట్టు ప్రాంతంలో డిజిటల్ సెన్సస్ ద్వారా సర్వే చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం రూపొందించిన ఈ సాఫ్ట్వేర్ లోతట్టు ప్రాంతం అయినటువంటి జీకే వీధిలో ఎటువంటి ఫలితాలను ఇస్తుందోనని ప్రీ టెస్ట్ ఆపరేషన్ మొదలుపెట్టారు. మొదటిగా నవంబర్ 10 నుండి 30 వరకు బ్లాక్ లెవెల్ లో ఎనుమరేషన్ చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ డిపార్ట్మెంట్ జె.నివాస్, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ప్రాజెక్ట్ అధికారి తిరుమణి పూజ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి ప్రసన్నకుమార్, డిప్యూటీ డైరెక్టర్ చంద్రకళ, రీసెర్చ్ ఆఫీసర్ (మ్యాప్ సెక్షన్) రమాదేవి, డి.పి.ఏ సి.హెచ్ వెంకటరమణ, ఎస్ ఐ గ్రేడ్ 2 ఎం రాజమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఆదివాసి గూడెంకు విద్యుత్ కాంతులు

- తొలగిన చీకట్లు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చొరవతో తీరిన ఆదివాసీ కష్టాలు
- పదిరోజుల్లో విద్యుత్ లైన్ విద్యుత్‌శాఖ పనితీరుపై సంతృప్తి
- మొట్టమొదటిసారిగా గ్రామంలో కొత్త వెలుగులు










**అరకులోయ, నవంబర్ 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తో అరకలోయ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే మారుమూల ఆదివాసీ గూడెం కు కొత్త వెలుగులు వచ్చాయి. డిప్యూటీ సీఎం ఆదేశాలతో ఏపీ ఈపీడీసీఎల్ సి ఎండి పృధ్వితేజ్, సిజిఎం ఆపరేషన్ జీవి విజయ లలిత నేతృతంలో, పాడేరు ఎస్ ఈ జి ప్రసాద్, పాడేరు ఈ ఈ జి వేణుగోపాల్ పర్యవేక్షణలో, అరకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శ్రీనివాసరావు, అనంతగిరి అసిస్టెంట్ ఇంజనీర్ కె ఫణింద్ర ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది ఎన్ తిరుపతిరావు, గూడెం లైన్ మాన్ జగదీష్ తదితరులు పది రోజుల్లోనే ఎవరు వెళ్లలేని మారుమూల ఆదివాసి ప్రాంతమైన గూడెం గ్రామానికి 6.6 కిలోమీటర్ల దూరం వరకు, కోటి రూపాయల నిధులతో, సుమారు 215 విద్యుత్ స్తంభాలు ను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరాను అందించారు. అనంతగిరి మండలం, రొంపిల్లి పంచాయితీ మారుమూల ఆదివాసి గూడెం గ్రామ ప్రజలు దశాబ్దాల కాలంగా విద్యుత్ సౌకర్యం లేక చిమ్మ చీకట్లో జీవనాన్ని కొనసాగిస్తుండేవారు. అయితే గిరిజనాభివృద్దే ధ్యేయంగా గిరి గ్రామాల్లో పర్యటిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పాడేరు జిల్లా పర్యటనలో భాగంగా తనని కలిసిన గూడెం గ్రామ గిరిజనులకు గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన ఐదు నెలల్లోనే వెళ్లలేని మారుమూల గ్రామం గిరిజన గూడెం గ్రామానికి సరఫరాను అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. దీంతో ఇప్పటివరకు చిమ్మ చీకటిలో మగ్గిన గూడెం గ్రామం విద్యుత్ కాంతులు ప్రకాశించడంతో ఆదివాసీల మోము లో ఆనందం వ్యక్తమవుతుంది. కాగా గూడెం గ్రామం లో 17 కుటుంబాలు నివసిస్తుండగా, ఇప్పటివరకు వారంతా కరెంట్ లేక, రాత్రి సమయంలో ఎప్పుడు ఏం ప్రమాదం ముంచుకొస్తుందో నన్న భయాందోళనలో బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీశారు. ప్రస్తుతం విద్యుత్ వెలుగులు ప్రకాశించడంతో ఆనంద సంబరాలు జరుపుకుంటూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఇదిలా ఉండగా గూడెం గ్రామానికి అందించిన విద్యుత్ సరఫరా కు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు సోలారు, విండ్‌ను కూడా అందు బాటలోకి తీసుకువచ్చారు. గూడెం గ్రామానికి 24/7 కరెంట్ ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా పది రోజుల్లోనే పనులు పూర్తి చేశారు. ఇచ్చిన హామీని రాష్ట్ర డిప్యూటీ సీఎం అతి తక్కువ సమయంలోనే నెరవేర్చారని ఈ సందర్భంగా గూడెం గ్రామస్తులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రుణపడి ఉంటామని ఆనందంగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సహకారంతో అందించిన కరెంటు సదుపాయంతో పిల్లలు విద్యుత్ వెలుగుల్లో చదువుకోగలరని తెలిపారు. రాత్రి సమయంలో విశ్వసర్పాలు, జంతువులు వస్తాయని భయపడే వాళ్ళమని ఇకనుండి ఆ భయం లేదని , కరెంట్ రావడంతో తమకు ధైర్యం వచ్చిందని గూడెం ప్రజలు ఆనందభాష్పాలతో తెలిపారు.




# పేటలో రూ.5.5 కోట్ల ఆక్రమిత పంచాయతీ స్థలం స్వాధీనం జరిగేనా ?

*- పేటలో ఫేక్ రిజిస్ట్రేషన్తో 420 గజాల పంచాయితీ పబ్లిక్ స్థలం కబ్జా ?*
*- పంచాయతీ స్థలంలో విద్యుత్ మీటర్కు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం*
*- ఎట్టకేలకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన పంచాయతీ అధికారిక గణం*






**పాయకరావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త**

అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేట పంచాయతీలో ఇళ్లు ఇళ్ల స్థలాల ధరలు పెరిగే కొద్దీ ఫేక్ రిజిస్ట్రేషన్లు పెచ్చు పెరిగిపోతున్నాయి. పట్టణంలో ఎక్కడైనా పంచాయితీ పబ్లిక్ స్థలం కనిపిస్తే చాలు రాత్రికి రాత్రే దానికి అడ్డగోలు రిజిస్ట్రేషన్లతో బోగస్ దస్తావేజులు (డాక్యుమెంట్లు) తయారైపోతున్నాయి. కోట్లకు కక్కుర్తి పడి అడ్డగోలు దందాలతో రియల్టర్లు రెచ్చిపోతున్నారంటే పట్టణంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూసిన వారికి ఎవరికైనా అర్థం కాక తప్పదు.ఇదే కోవలో పేట పట్టణం సహా విశాఖ పట్టణానికి చెందిన ఇద్దరు బడారియల్టర్లు పేట పట్టణానికి చెంది నఒక వ్యాపారి 15 నెంబర్ ప్లాట్ను ఇటీవల కొనుగోలు చేసుకున్న విషయం తెలిసిందే. మరలా అదే స్థలం నెంబర్తో మరోసారి బోగస్ రిజిస్ట్రేషన్కు తెగబడి రూ.5.5 కోట్ల విలువగల 420 గజాల పంచాయతీ పబ్లిక్ స్థలాన్ని అడ్డగోలుగా కొట్టేయడానికి ప్రయత్నించారంటే రియల్టర్ల అతి తెలివి దందా ఏ విధంగా ఉందో ఎవరైనా ఇట్టే అర్థం చేసుకోవచ్చు.అడ్డదారిలో బోగస్ రిజిస్ట్రేషన్ చేసుకు న్నఈ ఆక్రమిత స్థలానికి కొంత మంది పెద్దల అండదండలతో తమ అత్యుత్తమ పలుకు బడిని ఉపయోగించి విద్యుత్ శాఖ కార్యాలయం (ఏపీ ఈపీడీసీఎల్) నుంచి ఆక్రమిత స్థలానికి నిరుభ్యంతర దృపత్రం (ఎన్ఓసి) సంపాదించి విద్యుత్ మీటర్ కూడా వేయించేశారంటే ఈ బడా బాబుల ఆగడాలు ఏ మేరకు ఉన్నాయో ఎవరైనా ఇట్టి అర్థం చేసుకోవచ్చు.చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా నిండా మునిగిన తర్వాత విషయం తెలుసుకున్న స్థానిక పంచాయతీ ఇంచార్జ్ ఈవో,డిప్యూటీ ఎంపీడీవో కుంచె డేవిడ్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఎట్టకేలకు కబ్జాకు గురైన పంచాయితీ పబ్లిక్ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయడం గమనార్హం.ఇక దురాక్రమణల దందా కథాకమామిషు విషయానికి వస్తే, పేట పట్టణానికి చెందిన పెద్దిరెడ్డి సూర్యకాంతం 1985 మార్చి 15న ఇదే గ్రామంలో గలసర్వే నెంబర్ 1323బి లోని 1.74 ఎకరాలలో లేఅవుట్కు అప్పట్లో పంచాయతీ అనుమతుల కోసం దరఖాస్తు చేశారు. ఈ లేఔట్ విషయమై తీర్మానం నెంబర్ 188 తో సదరు పంచాయతీ పాలకవర్గం 1985 మార్చి 15న తీర్మానం ఆమోదించింది. దరిమిలా ఈ సర్వే నెంబర్ లోని 1.74 ఎకరాల విస్తీర్ణాన్ని ఇళ్ల స్థలాలకు అనుమతిస్తూ అప్పటి పంచాయతీ కార్య నిర్వహణ అధికారి 1985 జూన్ 10 తేదీన ఉత్తర్వులు జారీ చేశారు.దీనిపై భూమి యజమాని సూర్యకాంతం అప్పట్లో ఈ భూమికి ఇంజనీరింగ్ ప్లాన్ అనుమతులు ప్రకారం 15 ప్లాట్లు మాత్రమే కేటాయిస్తూ, మధ్యలో రెండు రహదారులను లేఅవుట్ ప్లాన్లో ఏర్పాటు చేస్తూ పంచాయితీ లేఅవుట్ రూపొందించారు. ఈ లేఔట్ లో ఎటువంటి నెంబరు కేటాయించకుండా తూర్పు భాగాన 420 గజాలను పంచాయతీ పబ్లిక్ స్థలంగా కేటాయిస్తూ లేఅవుట్ ప్రణాళికను క్రమబద్ధీకరించారు. దీనిపై కొంతమంది స్వార్థపరులు,బడా రియల్టర్లు 5.5 కోట్లు విలువ కాగల 420 గజాల విస్తీర్ణం ఉన్న పంచాయతీ స్థలాన్ని అడ్డగోలుగా కొట్టేయడానికి ఓ కన్నేసి కూర్చున్నట్లుగా పట్టణ వాసుల కథనం బట్టి తెలుస్తోంది. ఈ లేఅవుట్లో సర్వే నెంబర్ 1323బి లోని 15వ నెంబర్ ప్లాట్ లో కేటాయించిన 552 గజాల స్థలాన్ని 2010 క్రితం పేట పట్టణానికి చెందిన ఒక వ్యాపారి కొనుగోలు చేసుకొని దరిమిలా రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు. దాని పక్కనే ఉన్న 420 గజాల పంచాయితీ స్థలాన్ని ఏదో విధంగా కొట్టేయడం కోసం మాటువేసి కూర్చున్న ఈ పెద్ద మనుషులిరువురు మరలా అదే (15వ) నెంబర్ ప్లాట్ పేరుతో ఇద్దరు బడా రియల్టర్లు 561.11 గజాల విస్తీర్ణంతో 9.11 గజాల స్థలాన్ని పెంచుకొని బోగస్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 3070/2013 తో అధికారులను ఏదో విధంగా కిందా మీదా పెట్టి నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 2013 జూలైలో 11న అడ్డదారిలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించు కొన్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ జరిగిన 15వ నెంబర్ ప్లాట్ కే మరలా మరో మారు రిజిస్ట్రేషన్ చేయించగలిగారంటే ఈ రియల్టర్ల పలుకుబడి ఏంటో ఎవరైనా సులభంగా అర్థం చేసుకోవచ్చు.ఈ బోగస్ రిజిస్ట్రేషన్ కు అన్నీ బాగా నప్పించుకోగలిగినా ఒక్క సరిహద్దుల దగ్గరికి వచ్చేసరికి ఈ మేధావులు తూర్పు దిక్కున ఈ లే అవుట్ లో లేని 16 నెంబర్ ప్లాట్ ఉన్నదని తప్పుడు క్రియేషన్ తో అడ్డుగా బుక్ అయిపోయినట్లు తెలుస్తోంది. ఎవరో కొనుగోలు చేసుకున్న 15వ నెంబర్ ప్లాట్ కు మరోసారి అదే ప్లాట్ పేరుతో బోగస్ రిజిస్ట్రేషన్ చేయించిన ఈ అపర మేధావులు ఈ స్థలానికి ఉత్తరాన 12వ నెంబర్ ప్లాట్,పడమర 16 నెంబర్ ప్లాట్,దక్షిణ బాగాన్న జిఎన్ టి రోడ్డు ఉన్నట్లుగా రిజిస్ట్రేషన్ చేయించి తమ అతి తెలివిని నిరూపించుకున్నట్లు పట్టణ వాసులు చెబుతున్నారు. ఇక కొసమెరుపునకు వస్తే, ఆ లేఔట్ లో యజమానురాలు సూర్యకాంతం అప్పట్లో స్థానిక పంచాయితీకి పబ్లిక్ స్థలంగా కేటాయించిన 420 గజాల స్థలాన్ని అడ్డుగోలుగా ఆక్రమించి కోట్లు కొట్టేయడం కోసం పంచాయితీ,రెవెన్యూ, అధికారులు సహా పట్టణ ప్రజలను ఈ విధంగా బురిడీ కొట్టించారంటే ఈ పెద్ద మనుషులు ఎంత ఘనులో ఈ కథా కమామిషు విన్నవారికి ఎవరికైనా అర్థం కాక తప్పదు.ఈ విధంగా కోట్లాది రూపాయలు విలువైన పంచాయితీ పబ్లిక్ స్థలాలు పరుల పాలవుతున్నా పంచాయతీ అధికారులు, పాలకులు సహా పట్టణ పెద్దలు వెర్రి చూపులు చూస్తున్నారే తప్ప ఇసుమంత కూడా పట్టించుకో లేదన్న విమర్శలు పట్టణ వాసుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఈ నియోజకవర్గంలో రాజ్యమేలుతున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి సహా జిల్లా అధికారి యంత్రాంగం,పంచాతీ పాలనాధికారులు మాట వరసకైనా పట్టించుకోకపోవడం పట్ల ఏం చేయాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో పట్టణవాసులు కొట్టుమిట్టాడుతున్నారు. దీనిపై అధికార పాలక పక్షం నేతలు, పంచాయితీ పాలకులు, పట్టణ పెద్దలు, పాలనాధికారులు ఏనిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దాం!

## లారీ బైక్ ను ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి..



**ఎలమంచిలి, నవంబర్ 6, ప్రభాతవార్త**

ఎలమంచిలి జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద గురుకుల పాఠశాల సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం తుని వైపు నుండి అనకాపల్లి వెళ్తున్న లారీ కొక్కిరాపల్లి జంక్షన్ సమీపంలో సర్వసిద్ధి గ్రామం నుండి ఎలమంచిలి మీదుగా అనకాపల్లి వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనం పైన గల ఇద్దరు వ్యక్తులు కిందన పడుకోగా వెనుకను కూర్చున్న వ్యక్తిని బలమైన గాయాలు తగలడంతో సంఘటన స్థలంలోనే అడబాల సాయిరాం (58)మృతి చెందారు. మృతుడు అడబాల సాయిరాం (58) అల్లుడు దాసరి గోవిందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మాక్ అసెంబ్లీకి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపిక



**ఎలమంచిలి,నవంబర్ 6, ప్రభాతవార్త**

ఈనెల 26వ తేదీన జరగబోవు రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థిని తోట సన్యాసమ్మ ,నియోజకవర్గంలో అనకాపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానం నిలవడంతో, అమరావతి లో జరిగే కార్యక్రమానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన తోట సన్యాసమ్మను కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ అభినందనలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు జ్యోతి, భువనేశ్వరి, ప్రసాద్, కుమార్, చక్రధర్, కామేశ్వరరావు అభినందనలు తెలిపారు.

## ఇండియన్ హాకీ ఫెడరేషన్ సంఘం శతసంవత్సరాలు




**ఎలమంచిలి, నవంబర్ 6, ప్రభాతవార్త**

పట్టణంలోని ఇండియన్ హాకీ ఫెడరేషన్ సంఘం ఏర్పడి శత సంవత్సరాలు ఏడో తారీకుతో పూర్తయిన సందర్భంగా హాకీ అనకాపల్లి జిల్లా సంఘం జిల్లా కన్వీనర్ నరేష్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ ఎలమంచిలి హాకీకి ఘన చరిత్ర ఉందని ఇక్కడ నుండి అనేకమంది జాతీయస్థాయిలో పాల్గొని వివిధ శాఖల్లో ఉద్యోగాలు కూడా పొందారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ శత వసంతాలు అపురూప హాకీ క్రీడావేదిక నేడు జిల్లాలోని హాకీ క్రీడాకారులు జట్ల మధ్య బాల బాలికల కేటగిరీలో హాకీ పోటీలు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా రైతు సంఘ ప్రెసిడెంట్ సీతారాం, వ్యాయామ ఉపాధ్యాయులు జడ్పీ స్కూల్ కిషోర్, రాజు, గర్ల్స్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు స్టేషన్ రోడ్డు వ్యాయామ ఉపాధ్యాయుడు ఇందిరా, హాకీ అనకాపల్లి జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు జీ వీ రెడ్డి, సాయిరాం, మహేష్, పట్టణంలో గల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి దృష్టికి బల్క్ డ్రగ్స్ సమస్య.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో రాజయ్యపేట గ్రామ సమీపంలో సిద్ధమవుతున్న బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటును పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తూ స్థానిక మత్స్యకారులుచేస్తున్న పోరాటాన్ని 54 రోజులుగా జరుగుతున్న ఆందోళన విషయాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి దృష్టికి అనకాపల్లి జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గుమ్మెళ్ళ గోవిందరావు తీసుకువెళ్లారు. గురువారం విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సమావేశం సందర్భంగా గోవిందరావుతోపాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం నాయకులు ఈ విషయంపై షర్మిల రెడ్డి తోచర్చించినట్లు ఈ సందర్భంగా గోవింద తెలిపారు. బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయడంతో వచ్చేకాలుష్యం కారణంగా సముద్రంలో మత్స్య సంపంద పూర్తిగా దెబ్బతిని మత్స్యకారులు ఉపాధి కోల్పోతారని, ఇప్పటికే రసాయన పరిశ్రమ వ్యర్థ జలాలు సముద్రంలో కలిసి ఉపాది కోల్పోవటంతోపాటు వ్యాధులు బారిన పడుతూ ఇబ్బందులు పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. బల్క్ పార్క్ కు వ్యతిరేకంగా మత్స్య కారులు నిరసనలు చేస్తున్నట్లు వివరిస్తూ మత్స్యకారులకు మద్దతుగా ఆ ప్రాంతంలో పర్యటించాలని గోవింద ఆమెను కోరారు. గత 50 రోజులుగా మత్స్య కారులుచేస్తున్న పోరాటాన్ని పిసిసి అధ్యక్షురాలు తెలుసుకొని వారి పోరాటానికి మద్దతు తెలుపుతూ కొద్ది రోజుల్లో మత్స్యకారుల వద్దకు వస్తానని హామీ ఇచ్చినట్లు గోవిందరావు తెలిపారు.

## పాఠశాల పరిశీలన.. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి: ఎంఈఓ "నరేష్"



**నక్కపల్లి,ప్రభాతవార్త**

మండలంలో పెదబోదుగల్లం ఉన్నత పాఠశాలను గురువారం మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్, అద నపు విద్యాశాఖ అధికారి ఆర్.నాగన్నదొరలు సంద ర్శించారు. ముందుగా విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించారు.పాఠశాలకు మూడురోజులు గైర్హాజరయిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి కారణాలను నమో దుచేసి పాఠశాలకు వచ్చేలా చూడాలన్నారు. అవసరమైతే పాఠశాలల పనివేళల అనంతరం ఉపాధ్యాయులు ఇండ్లకు సందర్శించాలన్నారు. పదిలో గతేడాదికంటే శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా కొద్ది రోజుల్లో అమలు చేయబోతున్న 100 రోజుల ప్రణాళికలను పూర్తిస్థాయిలో వివరించారు.విద్యార్థుల మూల్యాంకనం సమాధాన పుస్తకాలను పరిశీలించారు. గతంలో నిర్వహించిన పరీక్షల ఫలితాలను విశ్లేషణ చేసి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. ఉపాధ్యాయుల దినచర్య పుస్తకాలను పరిశీలించారు.ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ప్రతీపాఠశాలను సందర్శించి వారి ప్రగతి నివేదికలను వారికి పంపడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు లక్ష్మీ, ఎన్వీఎస్ ఆచార్యులుతో పాటు పలువురు ఉన్నారు.

## అచ్చియ్యపేటలో సిసి రోడ్డు నిర్మాణ పనులు



**గొలుగొండ నవంబర్ 6, ప్రభాతవార్త**

పాత మల్లంపేట పంచాయతీ శివారు గ్రామమైన అచ్చి య్యపేటలో సిసి రోడ్ నిర్మాణ పనులను సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి ప్రారంభించారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో పంచాయితీలో పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు. గ్రామంలో 90 మీటర్ల రోడ్డు నిర్మాణానికి 4. 3 లక్షలు నిధులు మ సర్పంచ్ తెలిపారు. పంచాయతీలో అన్ని గిరిజన గ్రామాల్లో రోడ్లు డ్రైన్లు నిర్మాణం ఇప్పటికే పూర్తి చేసామని అన్నారు. మరికొన్ని రోడ్లు నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాస్కర్, టెక్నికల్ అసిస్టెంట్ వాసు, మాజీ తెలుగు యువత అధ్యక్షులు గెద్దం ఆనంద్, గెద్దం నానాజీ, గ్రామ ప్రజలు, వార్డ్ మెంబర్ అడ్డూరి బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తాండవ జలాశయం వద్ద కార్తీకమాస మహోత్సవం



**నర్సీపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాతవరం మండల అధికారుల ఆధ్వర్యంలో గురువా రం మండలంలోని తాండవ నల్లకొండమ్మ ఆలయం వద్ద కార్తీకమాస వ ం ్ ా ో త ్ స వా న ్న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇటువంటి కార్తీకమాస మహోత్సవాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో ఎన్నో ఒత్తిళ్ల గురవుతూ ఉంటారని, వారి కోసం ఇటువంటి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అధికారులు పేదల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, తహశీల్దార్ ఎ.వేణుగోపాల్, ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కోంద్రు మరిడయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇటంశెట్టి సీతారామ్మూర్తి, మాజీ ఎంపిపి పారుపల్లి కొండబాబు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన చైత్రదీపిక



**నర్సీపట్నం,నవంబర్ 6,ప్రభాతవార్త**

విశాఖపట్నంలోని శివాజీపాలెం స్కేటింగ్ రింక్ వద్ద ఈ నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరిగిన 37వ రాష్ట్ర స్థాయి ఆర్టిస్టిక్ స్కేటింగ్ పోటీల్లో నర్సీపట్నం క్రీడాకారిణి పి.చైత్ర దీపిక అద్భుత ప్రతిభ కనబరిచింది. 1518 ఏళ్ల గ్రూప్ ఈవెంట్స్ (పెయిర్, కపుల్, షో (గ్రూప్) విభాగాల్లో వరుస విజయాలు నమోదు చేసి మూడు పతకాలను సాధించింది. ఈ విజయంతో ఆమె 63వ జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. గతంలో 30వ రాష్ట్ర స్థాయి పోటీల నుంచి పాల్గొంటున్న చైత్ర దీపిక, వరుసగా పతకాలు సాధిస్తూ స్థానికులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, ప్రవాసాంధ్రులకు గర్వకారణంగా నిలుస్తోంది. తాజా పతకాలతో కలిపి చైత్ర దీపిక ఇప్పటివరకు మొత్తం 57 పతకాలను సాధించడం విశేషం.

## వివిధ గ్రామాల్లో డ్రోన్ తనిఖీలు



**నర్సీపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త**

నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెల్లిమెట్ట, గబ్బాడ, గురందొరపాలెం, ఏటిగైరంపేట గ్రామాల్లో డ్రోన్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వాడటం,లేదా అసాంఘిక కార్యకలా పాలు చట్టరీత్య నేరమని,ఈవిధమైన చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మొందా తుఫాన్లో దెబ్బతిన్న ఇళ్ళను పరిశీలించిన అధికారులు

**గొలుగొండ నవంబర్ 6, ప్రభాతవార్త**

మొందా తుఫాన్ లో వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణమూర్తి ఆధ్వ ర్యంలో గురువారం పరిశీలించారు. తుఫాన్లో ఇల్లు దెబ్బతిన్నాయని అందిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పరిశీలించి వివరాలను నమోదు చేశారు. సందర్భంగా ఏ ఎల్ పురం, నాగపురం, కొంగ సింగి, చోద్యం గ్రామపంచాయతీలో పర్యటించి ఫిర్యాదారులతో వారి ఇంటిని పరిశీలించారు. మండలంలో 26 ఇల్లు దెబ్బతిన్నట్లుగా ఫిర్యాదులు అందాయని ఈ ఫిర్యాదులను వీఆర్వోల ద్వారా నమోదు చేయడం జరిగిందన్నారు. జరిగిన నష్టాన్ని బట్టి నివేదిక ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు. అలాగే చోద్యం గ్రామంలో అంగన్వాడీ భవనానికి జరిగిన మరామత్తు పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారి వెంట ఇన్చార్జి ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు,డిప్యూటీ తహసిల్దార్ చైన్లు,పంచాయతీల కార్యదర్శి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## వరిలో యాజమాన్య చర్యలు: ఏవో ఉమా ప్రసాద్






**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలో తుఫాను తర్వాత వరి పొలాలు ఆరోగ్యంగా ఉన్నాయని, ముందస్తు యాజమాన్య చర్యలు ద్వారా చీడపీడలను నియంత్రించవచ్చునని వ్యవసాయ అధికారి కే. ఉమా ప్రసాద్ అన్నారు. దొంకాడ, గొడిచర్ల గ్రామ రైతులతో, శాస్త్రవేత్తలతో కలిసి, పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. తర్వాత మట్టి నమూనా విశ్లేషణ ద్వారా జింక్ లోపం ఉన్న భూములు సవరణ కోసం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన నేల ఆరోగ్యం ఫలదీకరణ పథకం ద్వారా సూక్ష్మ పోషకాల యాజమాన్యం గురించి కూడా అవగాహన కల్పించారు. నేలలో వేసుకునే చీలేటెడ్ జింక్ మూడు సంవత్సరాలకు ఒక్కసారైనా ఎకరాకు 20 కిలోలు వాడడం ద్వారా, జింకు లోపం లేకుండా చేయవచ్చునని, తద్వారా రసాయన ఎరువులను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని వివరించారు. 100 రాయితీ పై ఈ సందర్భంగా 20 మంది ఎంపిక చేయబడిన రైతులకి చీలేటెడ్ జింక్ మరియు పిచికారి చేసే జింక్ మరియు జింక్ సల్ఫేట్ పంపిణీ చేశారు. సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ తుఫాను ప్రభావం చేత చాలావరకు ఆకుముడత, సుడిదోమ ఉధృతి తగ్గిందని అన్నారు. ఇంకా ఎక్కడైనా ఆకుముడత పురుగు కాండం తొలుచు పురుగు గమనించినట్లయితే, ఎకరాకు 60 మిల్లీ లీటర్ల క్లోరాంట్రినిలీప్రోల్ లేదా 60 మిల్లీలీటర్లు ఫ్లూబెండమయిడ్ పిచికారి చేయడం ద్వారా నియంత్రించవచ్చునని సూచించారు. పాలకంటి దశలో ఎకరాకు 400 మిల్లీ లీటర్ల ప్రొఫెనోపాస్ మరియు 200 ఎం.ఎల్ ప్రొపికొనజోల్ రెండు కలిపి పిచికారి చేసుకోవడం ద్వారా రెల్లురాల్చు పురుగు, కంకి నల్లి, ఆకు నల్లి, పొడ తెగులు, పొట్టకుళ్ళు తెగులు, గోధుమ మచ్చ, మానిపండు వంటి చీడపీడలను అదుపులో ఉంచవచ్చని వివరించారు. తదుపరి పంటకి విత్తనం ఏర్పాటు చేసుకోవడానికి పొలంలో చేపట్టవలసిన యాజమాన్యం చర్యలను వివరించారు. సందర్శనలో నక్కపల్లి వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ సత్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రశాంతి రైతులు పాల్గొన్నారు.

## సత్తాచాటిన నక్కపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థులు.. అభినందనలు.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

వైయస్సార్ కడప జిల్లా పైడిమర్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో నక్కపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. కళాశాలలో బిఎస్ఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సంజన, జూహీప్రియ రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. శ్రీ సత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో తృతీయ సంవత్సరం విద్యార్థిని డి. పుష్ప లత అనకాపల్లి జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. వీరిని ప్రిన్సిపాల్ డా ఎం శివయ్య అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గణేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ప్రదేశాన్ని సందర్శించిన ఉన్నతాధికారులు



**మాకవరపాలెం నవంబర్ 6 ప్రభాతవార్త**

మాకవరపాలెం మండలం శెట్టిపాలెంలో మంజూరైన కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ స్థలాన్ని జిసిసి ఉన్నతాధికారులు (విజయవాడ, విశాఖపట్నం) పరిశీలించారు. ఈమేరకు గురువారం శెట్టిపాలెం ప్రాసెసింగ్ యూనిట్ సంబంధించి పూర్తిస్థాయి వివరాలు సేకరించేందుకు విజయవాడ నుంచి ఉన్నతాధికారులు క్షేత్ర పరిశీలన చేశారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ప్రాజెక్టు రిపోర్ట్ ను తయారు చేసేందుకు విశాఖ జిల్లా అధికారులతో పాటు విజయవాడ చెందిన ఉన్నతాధికారులు శెట్టిపాలెంలో పరిస్థితులను సమీక్షించారు. గిరిజన కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ, 10 కోట్ల రూపాయలతో మాకవరపాలెం మండలం శెట్టిపాలెంలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరైన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా పరిశీలనకు వచ్చిన ఉన్నతాధికారులు,గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, ఆధ్వర్యంలో సి ఏ డబ్ల్యు(విజయవాడ)కమల్, మేకల అమృత్ సందీప్( ఫుడ్ అండ్ ఎంటర్ప్రైజెస్), చదరం సన్నిబాబు( బిజినెస్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ విజయవాడ), జిసిసి ఎస్టర్డే మేనేజర్ విశ్వనాథ్ లతో కూడిన బృందం ప్రాసెసింగ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రదేశాన్ని పరిశీలించారు. యూనిట్ ప్రదేశాన్ని పరిశీలించేందుకు వచ్చిన అధికార బృందానికి శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాముడు క్షేత్రస్థాయిలో ఉన్న విషయాలను బృంద సభ్యులకు వివరించారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/7/2025 12:37 AM Page 1



## కనీస వేతనముకై కాఫీ బోర్డుతో యూనియన్ చర్చలు

**విశాఖపట్నం ఏ.పి.ఎఫ్.డి.సి. కాఫీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కె.సత్యాంజనేయ**

**పాడేరు,నవంబర్ 6, ప్రభాతవార్త**



కాఫీ కార్మికుల వేతన సమస్య పరిష్కారం కోరకు కాఫీబోర్డ్ తో చర్చలు జరగనున్నాయని విశాఖపట్నం ఏ.పి.ఎఫ్.డి.సి. కాఫీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కె.సత్యాంజనేయ పత్రిక ప్రకటన పేర్కొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ కార్మికులకు కనీస వేతనాలు అమలు జరపాలని అధికారులతో ఈనెల 10వ తేదీన విశాఖపట్నం ఏ.పీ.ఎఫ్.డీ.సి.కాఫీ వర్కర్సు యూనియన్ తో చర్చలు జరగనున్న నేపధ్యంలో మా యూనియన్ ప్రస్తుతం జరుగుతున్న సమ్మె పిలుపు లో పాల్గొనటం లేదని తెలిపారు. కాఫీ కార్మికుల వేతనాలు పై గత ఏడాది వేరొక యూనియన్ తో అధికారులు చేసిన తప్పుడు ఒప్పందం వల్ల కనీస వేతనాల్లో సగటు కార్మికుడికి రోజుకు 22 రూపాయిలు నష్ట పోయారని తెలియజేశారు. ఈ లోపాన్ని సరిదిద్ది కనీస వేతనాలు అమలుకు చర్యలు తీసుకోవాలని ఆనాడే విశాఖపట్నం ఏ.పి.ఎఫ్.డి.సి. కాఫీ వర్కర్స్ యూనియన్ గా అధికారులకు నోటీసు ఇచ్చామని అన్నారు. కానీ నేటివరకు కాఫీ బోర్డు అధికారులు స్పందించకపోవడం వల్లే రోజురోజుకు కాఫీ కార్మికుల్లో తీవ్రమైన ఆందోళన ఎక్కువ అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈనెల 10 వ తేదీన జరిగే చర్చల్లో కనీస వేతనం అమలుకై అధికారులు అంగీకరించకపోతే తీవ్రమైన ఆందోళన తప్పదని పత్రిక ప్రకటన ద్వారా సత్యాంజనేయ హెచ్చరించారు.

## నేటి నుండి పాడేరు భద్రాచలం ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు బస్సు పునరుద్ధరణ: మహిళలకు ఉచితం

### - ఆర్టీసీ అల్లూరి జిల్లా ప్రజా రవాణా అధికారి పీ.శ్రీనివాస్

**పాడేరు, నవంబర్ 6, ప్రభాతవార్త**

ఈనెల 7 వ తేదీ నుండి(శుక్రవారం) నుండి పాడేరు డిపో నుండి భద్రాచలం కు నడుపుతున్న ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసు బస్సు పునరుద్ధరించ నున్నామనీ ఆర్టీసీ అల్లూరి జిల్లా ప్రజా రవాణా అధికారి పీ.శ్రీనివాస్ పేర్కొన్నారు. అలానే బస్సు బయలు దేరు సమయం కూడా మార్చుట జరిగిందన్నారు. ఇది వరలో సాయంత్రం నాలుగు గంటలకు పాడేరులో బస్సు బయలుదేరేదని కానీ ప్రస్తుతం స్వల్ప మార్పులు చేయటం జరిగిందన్నారు. ఈ సర్వీస్ బస్సు పాడేరులో మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి భద్రాచలం రాత్రి 11 గంటలకు చేరనుందన్నారు.అదే బస్సు భద్రాచలంలో ఉదయం ఏడు గంటలకు బయలుదేరి సాయంత్రం అయ్యేసరికి పాడేరు చేరుకుంటుందన్నారు.ఈ యొక్క సర్వీస్కు ఆన్లైన్ రిజర్వేషన్ కూడా సౌకర్యం ఉందన్నారు. కావున ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అయన కోరారు.ఈ యొక్క సర్వీసులో స్త్రీలకు ఉచిత ప్రయాణం అనుమతించ బడుతుందన్నారు. ఉచితంగా ప్రయాణించవచ్చు స్త్రీ శక్తి పథకం ఈ బస్సు కు అనుమతి ఉందనీ శ్రీనివాస్ తెలియజేసారు.

## పర్యావరణ పరిరక్షణ విద్యార్థి మూలం

**మాకవరపాలెం నవంబర్ 6 ప్రభాతవార్త**




పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను విద్యార్థి దశలోనే ప్రతి పిల్లవానికి తెలియాలని జీవన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కె. రమణబాబు అన్నారు. ఈ మేరకు గురువారం మాకవరపాలెం మండలం వజ్రగడ జిల్లాపరిషత్ పాఠశాలలలో విద్యార్థులకు ఉచితంగా జామ మొక్కలను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులచే ఉపాధ్యాయుల సమక్షంలో మొక్కలను ట్రస్టు సభ్యులు నాటించారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రమణబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చిన్నారులకు మొక్కల పెంచడం పర్యావరణ సమతుల్యానికి అవసరమన్న విషయాన్ని అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్తు తరాలకు పచ్చదనంతో పాటు పర్యావరణం పరిరక్షణ ధ్యేయంగా ట్రస్టు పనిచేస్తుందన్నారు. రోలుగుంట మండలం కుసర్లపూడి కేంద్రంగా జీవన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో రోలుగుంట మండలంలోని అన్ని పాఠశాలలకు విద్యార్థులకు ఉచితంగా మొక్కల పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మాకవరపాలెం మండలంలోని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేయాలని నిశ్చయించినట్లు రమణ బాబు తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి. భారతి, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణ, చారిటబుల్ ట్రస్టు కార్యదర్శి గోరా సూరిబాబు, ఉపాధ్యాయులు సత్యనారాయణ,జయబాబు, మురళీమోహన్రావు, గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆంధ్రుల ఆత్మగౌరానికి సంబంధించింది కాలయాపన తగదు: చింతా మోహన్


**విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త**




విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆంధ్రుల ఆత్మగౌరానికి సంబంధించింది దీనిపై కాలయాపన చేయడం మంచిది కాదు అని కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మెఆహన్ వెల్లడిరచారు. గురువారం ఉదయం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ లోపు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ చేయబోమని కేంద్ర క్యాబినెట్లో పెట్టి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. యెఆగా కొరకు 300కోట్లు ఖర్చు చేసి ప్రధాని మెఆడీ ని వైజాగ్ తీసుకువచ్చారు. ప్రైవేటీకరణ ఆపుతారా? లేదా? ఈ విషయం స్పష్టం చేయాలని కోరారు. సుందర్ పిచ్చయ్య నిరుపేద కాదు 22వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని సబ్సిడీ ఇవ్వడం తప్పు, తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు. పేద్కోడెన సుందర్ పిచ్చయ్య కు 500కోట్లు ఎకరాలు ఇస్తారు. కానీ వైజాగ్ లో పనిచేసే జర్నలిస్టులకు 2సెంట్లు ఇంటి స్థలం ఇవ్వడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ అహాయ్‌లో శ్రీ సిటీలో 300కంపెనీలు తెచ్చాము, ఎలాంటి సబ్సిడీలు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఉత్పుత్తి ఊకదంపుడు ఉపన్యాసాలు ఆపండి అని ఎద్దేవా చేశారు. రైతులు పరిస్థితి ఏపీలో చాలా అధ్వానంగా ఉంది తుఫాన్ వచ్చి, పది లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 74వేల కోట్లు రైతు రుణాలు మాఫీ చేశామన్నారు. ఎన్టీఏ ప్రభుత్వంలో 14.5లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులు నుంచి అప్పులు తీసుకుని ఎన్‌పిఏలు అయిన కోటీశ్వరుల రుణాలు మెఆడీ ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థ అతి ముఖ్యమైనది ఒక ప్రధాన న్యాయమూర్తి పైన ఒక దళితుడి పైన చెప్పు విసిరిన ఘటన నేడు న్యాయవ్యవస్థ పరిస్థితికి అద్దం పడుతుందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ ఎన్టీఏ ప్రభుత్వంలో లేదు, నిజాలను నిర్భయంగా పాత్రికేములు రాయలేకపోతున్నారు. ఎస్సీల పరిస్థితి అధ్వానంగా ఉంది. అంబేద్కర్ విగ్రహాల ముందు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలలో రిక్రూట్మెంట్ లేదన్నారు. 11ఏళ్ళుగా ఎన్నికోట్ల ఉద్యోగాలు ఇచ్చారు?? చదువుకున్న ఎస్సీ ఎస్టీ, ఓబీసీ నిరుద్యోగులు ఉద్యోగాలు లేక కష్టాలు పడుతున్నారు.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గారా సూర్యారావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అబిదా తదితరులు పాల్గొన్నారు.

## 14,167 దూడలకు గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్ వేయించండి

**రాజవొమ్మంగి, నవంబరు 06, ప్రభాతవార్త**



రంపచోడవరం నియోజకవర్గ 11 మండలాల్లో మూడు నెలలు వయస్సు దాటిన 14,167 తెల్ల, నల్ల జాతి పశు దూడలకు ముందస్తుగా గాలి కుంటు వ్యాధి సోకకుండా ఎఫ్ అండ్ యం వ్యాక్సిన్ వేసే కార్యక్రమం జరుగుతుందని ప్రతీ రైతు వేయించాలని రంపచోడవరం ఇన్ ఛార్జి ఉప సంచాలకులు బాబూరావు పడాల్ రైతులకు సూచిస్తున్నారు. గురువారం జడ్డంగి గ్రామంలో జరిగిన మహిళా పాల రైతుల శిక్షణ కార్యక్రమానికి వచ్చారు. ఈసందర్బంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ 11 మండలాల్లో గల 1 లక్ష 70 వేల 958 మేకలు, గొర్రెలకు నట్టల నివారణ కార్యక్రమం కూడా ప్రారంబించాల్సి ఉందన్నారు. 1 లక్ష 26 వెల 778 మేకలకు మాసూచి సోకుండా గోట్ ఫాక్స్ వేయాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో చింతపల్లి ఏ డి. చంద్రశేఖర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, సచివాలయ సహాయకులు రమణమ్మ, రాజు, అమ్మిరాజు, వెంకటేష్, శ్యామల పాల్గొన్నారు.

## చదువుతోపాటుగా క్రీడలలో కూడా రాణించాలి

*- జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్: రాష్ట్ర స్థాయి పోటీలకు 50 మంది క్రీడాకారులు ఎంపిక:*

**పాడేరు, నవంబర్ 6, ప్రభాతవార్త**




జన జాతీయ గౌరవ దివాస్ భగవాన్ బిర్సాముండా 150వ జయంతి సందర్భంగా ప్రోజెక్ట్ స్థాయి క్రీడాపోటీలు పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో స్థానిక ఆశ్రమ పాఠశాల తలాలిసింగి మైదానంలో గురువారం నిర్వహించారు. ఈ పోటీలలో నాలుగు జోన్ల నుండి 200 మంది బాల బాలికలు పాల్గొన్నారు. వాలీబాల్. కబడ్డీ, విలువిద్య, జావెలిన్ త్రో క్రీడాంశాల యందు పోటీలు నిర్వహించారు. ఈ నెల 10వ తేదీ నుండి 12 వ తేదీ వరకు విశాఖపట్నం గీతం కాలేజితో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే పాడేరు ఐటిడిఏ జట్టుతో 50 మంది బాలబాలికలను ఎంపిక చేసారు.ఈ పోటీలను జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు. చదువుతోపాటుగా క్రీడలలో కూడా రాణించాలని, క్రమశిక్షణతో సాధనతో ఎదైనా సాధ్ని చగలమని ఆయన అన్నారు. ఈ పోటీలలో ఎంపికైనా విద్యార్థిని విద్యార్థులు మూడు రోజుల పాటు శిక్షణా శిభిరంలో పాల్గొని 10వతేది నుండి రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొంటారు.ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులందరికీ బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో స్థాని కగిరిజన సంక్షేమ సహాయ అధికారులు అఖిల,కే. వెంకటరమణ, అరకునేలి ఎ.నాగ శిరిష తదితరులు పాల్గొన్నారు. స్థానిక పాఠశాల వ్యాయామ సంచాలకులు ఎస్..సింహాచలం వివిధ విందసాలల నుండి వ్యాయాను ఉపాధ్యాలములు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పనితీరుపై గిరిజనుల సంతృప్తి

**అరకు రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త**



అరకులోయ నియోజకవర్గం, అనంతగిరి మండలం పరిధిలోని మారుమూల గిరిజన గ్రామమైన గూడెం గ్రామానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అతి తక్కువ రోజుల్లో, కష్టాన్ని సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణ చేసి గ్రామానికి విద్యుత్ కాంతులు అందించిన విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పనితీరుపై గూడెం గ్రామస్తులతో పాటు నియోజకవర్గ ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి నేటివరకు గూడెం గ్రామం చిమ్మ చీకట్లో మగ్గేది. అయితే ఇటీవల కాలంలో గూడెం గ్రామస్తులు తమ గ్రామానికి కరెంటు సదుపాయం కల్పించాలని డిప్యూటీ సీఎంను పవన్ కళ్యాణ్ ను విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన డిప్యూటీ సీఎం వెను వెంటనే మారుమూల ఆదివాసి గ్రామం గూడెం కు నిరంతరం విద్యుత్ ఉండేలా ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. దీంతో ఏపీ ఈపీడీసీఎల్ సి ఎండి పృథ్వితేజ్, సిజిఎం ఆపరేషన్స్ జీవి విజయ లలిత నేతృత్వంలో పాడేరు ఎస్ ఈ జి ప్రసాద్, పాడేరు ఈఈ జి వేణుగోపాల్ పర్యవేక్షణలో అరకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనంతగిరి అసిస్టెంట్ ఇంజనీర్ కే ఫణీంద్ర ఇతర సిబ్బంది పది రోజులపాటు రేయింబవళ్లు పనిచేసి గ్రామానికి కొత్త వెలుగులను అందించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలను తూచా తప్పకుండా పనిచేసే అందరి మన్ననలను అందుకున్నారు.

## విశాఖ డెయిరీ ద్వారా ఉపాధికి అవకాశం.. మేనేజర్ ఏ రామకృష్ణ

**రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త**



విశాఖ డేయిరీ ఉత్పత్తుల అమ్మకాలు ద్వారా ఉపాధి అవకాశాలను పొందవచ్చునని కిర్లంపూడి యూనిట్ మేనేజర్ ఆడారి రామకృష్ణ అన్నారు. గురువారం జడ్డంగి గ్రామ రైతు సేవా కేంద్రంలో జరిగిన మహిళా పాడిరైతుల శిక్షణ కార్యక్రమానికి అయన వచ్చారు. ఈసందర్భంగా రామకృష్ణ ప్రభాతవార్తతో మాట్లాడుతూ రూ. 5.78 లక్షలు విలువైన కంటెనర్ పార్లరుని రూ. 1.50 లక్షలు డిపాజిట్ చేస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు. మూడు ఫ్రిజ్ లు ఇస్తామన్నారు. పార్లర్ లో పాలు, పెరుగు, లస్సీ, పన్నీరు, కోవా, నెయ్యి, క్రీమ్ లు అమ్మకాలను జరపడం వల్ల ఆదాయం వస్తుందన్నారు. కిర్లంపూడి యూనిట్ కు 247 గ్రామాలు నుండి ఒక రోజుకు 30 వేల లీటర్ల పాలును కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏలేశ్వరం సూపర్ వైజర్ రవికుమార్, డా.భరణి, మండల ఏజెంట్లు నాగులపల్లి కుశరాజు, సుంకర దొరబాబు, ఆదిరెడ్డి సతీష్ పాల్గొన్నారు.

## గిరిజనులు పోరంబోకు భూమిలో ఉంటే కూల్చేస్తారా..?

### - అధికారులను ప్రశ్నిస్తున్న బిజెపి నాయకులు

**పాడేరు, నవంబర్ 6, ప్రభాతవార్త**




బొంజుబాబు తండ్రి పాంగి లక్ష్మయ్య /లేటు 50 సెంట్లు భూమి ఇల్లు కూల్చివేతేకు కారణమా? అంటే అవును అనే పరిస్థితి నెలకొంది సంద్రుపుట్టు పాంగి లక్ష్మయ్య కు 2000 లో ప్రభుత్వం పొజిషన్ సర్టిఫికెట్ 50 సెంట్లు పోరంబోకు భూమి కి ప్రభుత్వ రివెన్యూ అప్పటి ఉమ్మడి జిల్లా విశాఖపట్నం జిల్లా గా ఉన్న పాడేరు మండల రెవెన్యూ ఎం ఆర్ ఓ పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వగా ఆయన కుమారుడు పాంగి బొంజుబాబు చెల్లెలు సీదరి కాంతమ్మ 48 సెంట్లులో వ్యవసాయ భూమిలో సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని, తండ్రి స్థలం లో ఇల్లు 2008లో ఇందిరమ్మ ప్రభుత్వ గృహ నిర్మాణ పథకంలో ఇళ్లు కట్టుకుని తరువాత రేకులు ఇల్లు గా మార్చుకుని పాడేరు గ్రామ పంచాయతీ నుండి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ద్వారా విద్యుత్తు సరఫరా కూడా పొంద్నిది. సీదరి కాంతమ్మ ఒక పేద మహిళ నివసిస్తున్న ఇల్లు కూల్చివేత లో నిజాలు చూడకుండా స్థానిక రెవిన్యూ అధికారులు ఇల్లు కూల్చివేసి ఘటన చాలా దుర్మార్గపు చర్యఅని బీజేపీమైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక,కెజియా రాణి, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాస పాపిటి రాజు, సామాజిక వేత్త పెనుమాల లింగమూర్తి,కేజియా రాణి పేర్కొన్నారు.ఇల్లుకూల్చివేతపై మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంతమ్మను బిజెపి నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంఘటన తో తీవ్ర మనస్తాపానికి గురైన నిరుపేద ఇంటి యజమాను రాలు సీదరి కాంతమ్మ ఆత్మహత్య కు పాల్పడి స్పృహ కోల్పోయిందని. ఆమె ను స్థానిక ఆసుపత్రికి అంబులెన్స్ లో తీసుకుని వెళ్ళి ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజులు గా చికిత్స పొందుతూ ఉందన్నారు. పాడేరు జీ జి హెచ్ ఆసుపత్రిలో ఆమెను కలసి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుతం ఆమె కొలుకుంటుందన్నారు.,ఇప్పటికైనా అధికారులు పాత రికార్డులను పరిశీలించి పాంగి లక్ష్మయ్య భూమి వారి తండ్రి ఆస్తి ఆమె వారసులు పాంగి బొంజుబాబు, సీదరి కాంతమ్మ కు పట్టా మంజూరు చేసి కూల్చివేసిన అధికారులు పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని యధావిధిగా ఇళ్ళు నిర్మాణం చేసి వారికి అప్పగించాలని బీజేపీ నేతలు రవికుమార్ పెనుమాక, కెజియా రాణి ,పాపిటి రాజు,పెనుమాల లింగమూర్తి డిమాండ్ చేశారు.



## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన పిడి శ్రీపూజ

**పాడేరు,నవంబర్6, ప్రభాతవార్త**



గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల సీలేరులో మౌలిక వసతులు, విద్యాబోధనపై గురువారం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో అనేక లోపాలను గుర్తించిన అధికారి, పాఠశాల ప్రిన్సిపల్ పర్యవేక్షణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మెనూ ఉల్లంఘన, నిరుపయోగంగా కంప్యూటర్లు సందర్శనలో భాగంగా అధికారి విద్యార్థులను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల వసతి స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం భోజనం అందించడంలో లోపాలు ఉన్నట్లు గుర్తించి ప్రిన్సిపాల్ కు హెచ్చరించారు. అంతేకాకుండా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించిన అధికారి, కంప్యూటర్లు నిరుపయోగంగా ఉన్నాయని, విద్యార్థులకు కంప్యూటర్ ప్రాక్టికల్స్ చేయించడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధునిక విద్యను అందించాల్సిన చోట ఈ నిర్లక్ష్యం సరికాదని హెచ్చరించారు. ప్రిన్సిపల్ పర్యవేక్షణ సరిగా చేయటం లేదని గుర్తించి ఇకపై ఇలాంటి లోపాలు జరగకూడదని స్పష్టం చేశారు. "విద్యార్థుల ఆరోగ్యముపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మెనూ, ప్రాక్టికల్స్ విషయంలో నిర్లక్ష్యం తగదు" అని ప్రిన్సిపల్‌కు కఠినంగా సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ముందు ఉండాలన్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రిన్సిపల్ ఉన్నతాధికారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా, బోరు రిపేరు చేయించాలని, అలాగే వాటర్ ట్యాంకులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, ప్రమాణాలతో కూడిన విద్య అందించడానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## రంపచోడవరంను రాజమండ్రిలో కలిపే ప్రభుత్వ నిర్ణయం ఆపాలి

**రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త**



రంపచోడవరం నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరంలో కలిపే ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని ఆదివాసీ,గిరిజన సంఘాల సమాఖ్య డిమాండ్ చేసింది. గురువారం రాజవొమ్మంగిలో జి లోవప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్బంగా సమాఖ్య నాయకులు గంపా నాగరాజు ఇప్పటికే ఏజన్సీలో గిరిజనులు పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందన్నారు. ఏజన్సీ లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు,1/70,జీఓ నంబర్3,5వ షెడ్యూల్ ప్రకారం100 శాతం అన్ని ఉద్యోగ అవకాశాలు గిరిజనులకు హక్కు ఉండగా ప్రభుత్వం కుట్రపూరితంగా ఆదివాసీల రిజర్వేషన్లను తారుమారు చేసిందని వంతు బాలకృష్ణ అన్నారు. గిరిజనులు అల్లూరిజిల్లాలో ఐక్యంగా ఉన్నారని వాళ్ల ఐక్యతను దెబ్బతీసి జిల్లాను ముక్కలుచేసి గిరిజనులు హక్కులను చట్టాలను, విచ్ఛిన్నం చేసే కుట్ర ఈ ప్రభుత్వం చేస్తుందని తాము సూరిబాబు ఆరోపించారు.. రంపచోడవరం ఏజెన్సీ జిల్లాగానే కొనసాగించాలని. లేకుంటే గిరిజన ప్రజానీకాన్ని ఐక్యం చేసి పోరాటం ఉదృతం చేస్తామని గుమ్మడి లోవరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘాల సమైక్య నాయకులు గోకిరి గంగరాజు, పామి మాధవన్ పాల్గొన్నారు.

## పాల ధరలు నిర్ధారించే స్థాయికి మహిళా డెయిరి ఎదగాలి..

### - పశువైద్య సంచాలకులు బాబూరావు పడాల్

**రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త**



పాలు ధరలను నిర్ధారించే స్థాయికి మహిళా డెయిరీ సహకార సంఘాలు ఎదగాలని రంపచోడవరం ఇన్ ఛార్జి పశు వైద్య సంచాలకులు బాబూరావు పడాల్ అన్నారు. గురువారం జడ్డంగి రైతు సేవా కేంద్రంలో పశు సంవర్ధక పాడి పరిశ్రమ శాఖ కేంద్ర ప్రభుత్వ నిధులుతో కొనసాగుతున్న మహిళా పాల డెయిరీ సహకార సంఘాలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈసందర్బంగా బాబూరావు పడాల్ మాట్లాడుతూ తిరుపతిలో శ్రీజ పాల డెయిరీలు, ములకపాక డెయిరీ మహిళలతో జరుగుతున్నాయన్నారు. ఆస్థాయి ప్రతీ మహిళా ఉన్నత స్థాయికి చేరాలన్నారు. జిల్లా మహిళా డెయిరీ సహకార సంఘాల పాలడయిరీల ఏ. డి. పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ పాలడెయిరీ నిర్వహణకు బ్యాంకు ద్వారా రుణాలను ప్రోత్సాహించునున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో పాలు అమ్మకం ద్వారా ఆదాయం, ఇబ్బందులను అడిగి తెలుసుకొన్నారు. విశాఖ డెయిరీ పాడి రైతులకు అందిస్తున్న సబ్సిటీ దాణా ఇన్స్యూరెన్స్ సౌకర్యాలను కిర్లంపూడి యూనిట్ మేనేజర్ ఆడారి రామకృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్ ఛార్జి సంచాలకులు బాబూరావు పడాల్, జిల్లా ఏ.డి పి.చంద్రశేఖర్, విశాఖ డేయి రీ మేనేజర్ ఆడారి రామకృష్ణ, సూపర్ వైజర్ రవికుమార్, విశాఖ పశువైద్యులు డా. భరణి,లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, సచివాలయం సహాయకులు రమణమ్మ, రాజు, అమ్మిరాజు, వెంకటేష్, శ్యామల, విశాఖ డేయిరీ ఏజెంట్లు సుంకర దొరబాబు, నాగులపల్లి కుశరాజు, ఆదిరెడ్డి సతీష్, మహిళా రైతులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనలో అంగన్వాడీలు సహకారం అందించాలి

**రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త**



గ్రామస్తాయి నుండే గంజాయి నిర్మూలన కు అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సహకారాన్ని అందించాలని రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ అన్నారు. గురువారం రాజవొమ్మంగి ఐ. సి. డిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ప్రాజెక్ట్ సమావేశం సి.డి. పి. ఓ. సుజాత అధ్యక్షతన జరిగింది. ఈసందర్బంగా ఎస్. ఐ శివకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం కూడా నేరమని అన్నారు. గంజాయి త్రాగడం వల్ల మానసిక వ్యాదులు, సంతానోత్పత్తి తగ్గుతుందని అన్నారు. గంజాయి సమాచారం తెలిస్తే టో ల్ ఫ్రీ నెంబర్ కాని, 9440900764 (సి.ఐ), 9440900765( ఎస్.ఐ రాజవొమ్మంగి), 9440900766 (ఎస్. ఐ జడ్డంగి) ఫోన్ నంబర్లకు తెలుపవచ్చునని అన్నారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో ఎస్.ఐ శివకుమార్, సి. డి. పి. ఓ సుజాత, సూపర్ వైజర్లు అమ్మిరాజు, వీరయ్యమ్మ, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## చినరెల్లంగిపాడు గ్రామంలో పొలం బడి

**రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త**



బడదనాంపల్లి పంచాయితీ చినరెల్లంగిపాడు గ్రామంలో గురువారం మండల వ్యవసాయాధికారి చక్రధర్ ఆధ్వర్యంలో పొలం బడి కార్యక్రమం జరిగింది. ముందుగా వరి పొలాలను ఏ. ఓ పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏ. ఓ చక్రధర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల్లో వరి పంటల్లో ఆకు ముడత పురుగు, తెల్లకంకి ఎక్కువగా ఉందన్నారు. నివారించడానికి 60 యం. ఎల్ క్లోరాంట్రానిలిప్రోలు మందును 200 లీటర్ల నీటిలో కలుపుకుని ఒక ఎకర పొలంకు పిచికారి చేసుకోవాలన్నారు. సచివాలయ వ్యవసాయ సహాయకులు కు పొలం చూపించి ఆతరువాత పిచికారీ చేయాలన్నారు. రెండు రకాల మందులను కలిపి పిచికారీ చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ. ఓ భవాని వి. ఏ. ఏ. లు భరద్వాజ్, ఉష, రైతులు పాల్గొన్నారు.

## వాల్మీకి సంఘం సహాయం

**రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామానికి చెందిన బారంగి రత్నం మరణించారు. జిల్లా వాల్మీకి సంఘం తరుపున రూ.5,000లు ఆర్థిక సహాయాన్ని కుటుంబీకులకు గురువారం పెద్దలు అందించడం జరిగింది. ఈ సహాయం నిరుపేదలకు, పేదలకు సమాధి కార్యక్రమం లో ఎంతగానో ఉపయోగ పడుతుందని వాల్మీకి తెగ సంఘ సభ్యులు అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వాల్మీకిసంఘ ప్రధాన కార్యదర్శి రాళ్ళగడ్డ అర్జున్, రాజవొమ్మంగి మండల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బొంకు దొరబాబు, గ్రామ కమిటీ ముంగారి గణపతి, మఠం సత్తిబాబు, బారంగి ప్రకాశం, ఉపాద్యాయులు దూడ. సాంబయ్య, దబ్బా దేవదాస్, పుడిగి జోషిరాజు, అడ్డెల్తి బాబురావు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో మరణించిన సత్తిబాబు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని నగర మేయర్

**విశాఖపట్నం, నవంబర్ 6 ప్రభాతవార్త**

జీవీఎంసీలో ఎంతో బాధ్యతగా విధులు నిర్వహిస్తూ ఎలక్ట్రికల్ శాఖకు గురై మరణించిన కుటుంబాన్ని అన్నివేళలా ఆదుకుంటామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ ఎలక్ట్రికల్ విభాగం పొరుగు సేవల సిబ్బంది గా విధులు నిర్వహిస్తూ ఎలక్ట్రికల్ షాక్ తగిలి ఇటీవల మరణించిన సత్తిబాబు కుటుంబానికి ఎలక్ట్రికల్ విభాగం సమకూర్చిన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మేయర్ చేతుల మీదుగా మరణించిన సత్తిబాబు భార్యకు అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించి విధులు నిర్వహించాలని, ఎలక్ట్రికల్ విభాగంలో ఎంతో బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న సత్తిబాబు ఎలక్ట్రికల్ షాక్ గురై అక్టోబర్ 6, 2025న ప్రమాదవస్తు మరణించినారని వారి కుటుంబాన్ని అండగా ఉంటామని మేయర్ తెలిపారు. ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది సమకూర్చిన లక్ష రూపాయలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించామని మేయర్ తెలిపారు. అలాగే వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి అండగా ఉంటామని మేయర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఔట్సోర్సింగ్ యూనియన్ నాయకులు ,ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ నాయకుని మాతృమూర్తి మృతికి శ్రద్ధాంజలి ఘటించిన నాగార్జున



గరివిడి నవంబర్,6 ప్రభాతవార్త

గరివిడి మండల టిడిపి నాయకుడు,మాజీ వైస్ ఎంపీపీ బలగం వెంకట రావు మాతృ మూర్తి బలగం సూరమ్మ మృతికి డీసీసీబీ చైర్మన్, జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బలగం సూరమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం తోంద్రంగి లోగల వెంకట రావు ఇంటికి వెళ్లిన కిమిడి ఆ కుటుంబానికి ఓదార్చి, తన సానుభూతి తెలిపారు. సూరమ్మ మృతి చెందడం పై నాగార్జున విచారం వ్యక్తం చేశారు. నాగార్జున వెంట బలగం వెంకట రావు, ముల్లు రమణ,బలగం శ్రీను తదితర దేశం నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని శివరాం గ్రామంలో ఇటీవల మృతి చెందిన టీడీపీ కార్యకర్త గవిడి నరేష్ కుటుంబానికి కిమిడి నాగార్జున పరామర్శించారు. నరేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుమిలి శ్రీను,గవిడి సూర్యనారాయణ, రేగిడి వాసు,ముల్లు రమణ తదితరులు పాల్గొన్నారు.

## 100 కోట్ల మొండి బకాయిలపై డిసిసిబి దృష్టి... చైర్మన్ కిమిడి నాగార్జున

చీపురుపల్లి నవంబర్ 6, ప్రభాతవార్త



జిల్లాలోని పిఏసిఎస్‌ల ద్వారా సుమారు 100 కోట్ల రూపాయలు రుణాలు వసూలు తీసుకున్న వారి నుండి వసూలు చేయడానికి ప్రత్యేక దృష్టిసారించమని జిల్లా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున వివరించారు. గురువారం నాడు చీపురుపల్లి డిసిసిబి కార్యాలయంలో డిపాజిట్ ల దగ్గర నుండి సుమారు 25 కోట్ల రూపాయల పెంపుతుల చేస్తూ సేకరించిన వినియోగదారులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి డిసిసిబి కార్యాలయంలో సుమారు 30 లక్షల రూపాయలను ఉద్యోగులు వ్యాపారస్తులు ఉపాధ్యాయుల సేకరించమన్నారు. డిసిసిబి చైర్మన్గా నాలుగు నెలలు పదవీకాలంలో సుమారు 25 కోట్ల పెట్టుబడులను జిల్లాలో బ్యాంకులకు సహకరించినన్నారు. చీపురుపల్లి బ్రాంచ్ మేనేజర్ ఎం కల్పన మహంతి వేణు పిఏసిఎస్ అధ్యక్షులతోపాటు డిపాజిటర్లు మామిడి దివ్య మహంతి లక్ష్మి టి ఎస్ ఎన్ మాలతి పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి :ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట,నవంబర్6,ప్రభాతవార్త

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్-2 ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి చల్లా శ్రీనువాసరావు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం గురువారంతో ఆరవరోజుకు చేరుకుంది. ఈకార్యక్రమంలో భాగంగా పట్టణంలో నిర్వహించిన మత్తు పదార్థాలపై నిషేధం ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలు సేవించడం వలన భవిష్యత్ నాశనమవుతుందని ఒక్కోక్కసారి ఆత్మహత్యలకు కూడా పాల్పడతారని అందువలన వాటికి ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని ముఖ్యంగా యువత ఎక్కువగా మత్తుకు బానిస అవుతున్నారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్.కోట సొసైటీ చైర్మన్ జీఎస్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కేశవరావు,వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవరావు,ఎన్ సీసీ అధికారి డాక్టర్ ఈరన్న, ఎస్.కోట ఎస్ఐ సురేష్ పలువురు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పోస్టల్ కబడ్డీ జట్టు కోచ్‌గా పతివాడ శ్రీనివాస్

నెల్లిమర్ల, నవంబర్ 6, ప్రభాతవార్త



హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర లో నవంబర్ 10 నుండి 14 వ తేదీ వరకు జరిగే 36 వ అల్ ఇండియా పోస్టల్ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ కబడ్డీ జట్టుకి కోచ్‌గా విజయనగరం హెడ్ పోస్ట్ ఆఫీస్ లో పని చేస్తున్న పతివాడ శ్రీనివాసరావు (కబడ్డీ శ్రీను) నియమితులయ్యారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాం గ్రామానికి చెందిన శ్రీనివాస్ రావుకి 1997 లో క్రీడా కోటా లో పోస్టల్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం లభించింది. క్రీడాకారుడి గా పలు జాతీయ స్థాయి పోటీలో పాల్గొని జట్టు విజయం లో కీలక భూమిక పోషించారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులు సాధించారు.. పలుమార్లు ఆంధ్రప్రదేశ్ జట్టు కి కెప్టెన్ గా ఉండి జట్టు ని విజయపథంలో నడిపించి బహుమతిలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు పెంచారు. శ్రీనివాసరావుని కోచ్‌గా నియమించడం పట్ల విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ రమణ రావు. సుందర నాయుడు . పోస్టుమాస్టర్ శాస్త్రి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, కార్యదర్శి సూరిబాబు, నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ఫిజికల్ బొమ్మల రామారావు, నెల్లిమర్ల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బోని సూర్యనారాయణ (నాయుడు) సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

## అర్హత గల పేదవారికి డాక్టర్లు అయ్యే అవకాశం కల్పించాలి.. వైసిపి నాయకుల డిమాండ్



చీపురుపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు హాస్పిటలను ప్రైవేటుపరం చేస్తూ పేదవాడు డాక్టర్ కావాలనే కోరికను కూటమి ప్రభుత్వం కాల రాస్తుందంటూ చీపురుపల్లి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. గురువారం నాడు చీపురుపల్లి మండలంలోని నిమ్మలవలస దేవరపు దినం గ్రామాలలో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ జరిపిన కార్యక్రమంలో పరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు, హాస్పిటల్ లు ప్రైవేట్ పరం చేసి పేదవాడికి విద్య, వైద్యం దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం, ఈ ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ జరుపుతున్నామన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేసి ప్రైవేట్ వాళ్లకి కట్టబెట్టాలని తద్వారా సొమ్ము చేసుకోవాలని, కూటమినాయకులు చూస్తున్నారని జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, చీపురుపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వరాల నాయుడు ఆరోపించారు. జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, మండల విప్, స్థానిక ఎంపీటీసీ అధికారుల శ్రీనుబాబు, సర్పంచ్ చందరరావు, వైస్సార్ పార్టీ నాయకులు చింతాడ లక్ష్మణ, పెద్ది గోవింద, బొల్లు గురునాయుడు, తమ్మిన కృష్ణ, బంక రామకృష్ణ, కళ్లేపల్లి అప్పారావు, నీలంనాయుడు, వెంకీ, రాంకీ, పంచాయతీలో గల వైసీపీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రాజకీయ పక్షాలు పోలింగ్ బూత్ ఏజెంట్ల జాబితాను సమర్పించాలి

నెల్లిమర్ల, నవంబర్ 6 ప్రభాతవార్త



భవిష్యత్తులో జరగనున్న ఎన్నికలకు సంబంధించి అన్ని రాజకీయ పక్షాలు తమ పోలింగ్ బూత్ ఏజెంట్ల జాబితాలను తమకు సమర్పించాలని నెల్లిమర్ల నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి, తహసిల్దార్ కె. శ్రీకాంత్ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఎన్నికల విభాగం ఆధ్వర్యంలో నెలవారీ సమీక్షలో భాగంగా అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. తహశీల్దారు శ్రీకాంత్ మాట్లాడుతూ ఆరోగ్య కరమైన ఓటరు జాబితాలు తయారు చేయటంలో బూతు లెవెల్ అధికారులు ముఖ్య భూమిక పోషిస్తారని, ఇందుకు రాజకీయ పక్షాలు సహకరించాలని సూచించారు. పోలింగ్ బూతులు వారీగా ఏజెంట్ల వివరాలను అన్ని రాజకీయ పక్షాలు తమకు అందజేయాలని అన్నారు. ఏజెంట్లు జాబితాల కోసం గత ఆరు నెలల కాలంగా అభ్యర్థిస్తున్న కేవలం తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు మాత్రమే స్పందించారని, మిగతా రాజకీయ పార్టీలు కూడా త్వరగా జాబితాలు తయారు చేసి ఇవ్వాలని ఆయన కోరారు. ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దారు వివిఆర్ జగన్నాథరావు, రాజకీయ పక్షాల నేతలు గేదెల రాజారావు, సముద్రపు రామారావు, కిల్లంపల్లి రామారావు, మోయిద పాపారావు, కనకల పద్మనాభం, దోమ కామేశ్వరి, దోమ నాగార్జున, పాల్గొన్నారు.

## ప్రజల భద్రత సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత..ఎమ్మెల్యే కోళ్ల..



శృంగవరపుకోట,నవంబర్6,ప్రభాతవార్త

ప్రజల భద్రత సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. గురువారం ఎస్.కోటలోని పుణ్యగిరి రైల్వే స్టేషన్ సమీపంలో గాయత్రి కళాశాలకు వెళ్ళే రోడ్డు నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ16లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. ఎస్.కోట కేంద్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్.కోట సొసైటీ చైర్మన్ జీఎస్ నాయుడు,పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఎన్.రమణాజీ,సీనియర్ నాయకులు మల్లేశ్వరరావు, పి.అప్పలరాజు,ఐ.శ్రీనురాజు,బీశెట్టి అరుణ,సత్తిబాబు రాజు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల కార్యవర్గం ఎన్నిక

మెరకముడిదాం, నవంబర్ 6, ప్రభాతవార్త



మండలంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల కార్యవర్గ ఎన్నిక గురువారం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షుడిగా గర్భాపు సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా దొంతల సత్యనారాయణ, కార్యదర్శిగా పిన్నింటి రాంబాబు, కోశాధికారిగా కోట్ల లక్ష్మీ లను ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఉత్తర వెల్లి గణపతి, బాలి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి ఆదినారాయణ, కొత్తింటి జగ్గారావు, పంట్ల భాస్కరరావు, బైరెడ్డి రమేష్, చల్లా శ్రీరాములు, లోమిశా శ్రీరామ్ మూర్తి లను మండలంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఎన్నికైన సత్యనారాయణ ను ఫీల్డ్ అసిస్టెంట్లు అంతా అభినందించారు.



## కేంద్ర వైద్య బృంద జిల్లా పర్యటన

పార్వతీపురం, నవంబర్6, ప్రభాతవార్త

కేంద్ర వైద్య బృంద సభ్యులు(సిఆర్ఎమ్ టీమ్) జిల్లా పర్యటనలో భాగంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో నేత్ర వైద్య సేవలు ప్రజలకు అందుతున్న తీరును పరిశీలించారు. జిల్లా ఆసుపత్రి నీ సందర్శించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ కార్యాలయాన్ని పరిశీలించారు. జిల్లా లో ఆరోగ్య పరిస్థితులు, నేత్ర వైద్య సదుపాయాలపై సమీక్షించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు పరిశీలనలో భాగంగా జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమాలు ద్వారా ప్రజలకు ఏ రీతిన నేత్ర వైద్య సేవలు అందిస్తున్నారు, శస్త్ర చికిత్సలు, కళ్లజోళ్లు ఏ మేరకు ప్రజలకు చేరువవుతున్నాయో పరిశీలన చేశారు. నేత్ర వైద్య అదికారులు లతో సమీక్షించి ఆరోగ్య కార్యక్రమాలపై ఉన్న పరిజ్ఞానాన్ని, పని తీరు తెలుసుకున్నారు. నేత్ర రోగులతోమాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. డా. భవానీ సింగ్, అంకుర్ శర్మ లతో కూడిన బృంద పాల్గొనగా స్థానిక వైద్య శాఖ ప్రోగ్రాం అధికారి డా.వినోద్ కుమార్ , నేత్ర శస్త్ర చికిత్స నిపుణులు డా వెంకటేష్, నేత్ర వైద్య అధికారులు జీరు నగేష్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాల భవణాలలో కోట్లు కాజేసిన కాంట్రాక్టర్ : గొంప

సాలూరు నవంబర్ 6 ప్రభాతవార్త



గిరిపుత్రల విద్యా,వసతి కోసం మోడీ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన (ఎన్.ఆర్.జీ.సి) నిధులతో ఏకలవ్య గురుకుల పాఠశాల భవనాలు అసంపూర్ణంగా నిర్మించిన కాంట్రాక్టర్ అధికారులు నిధులను స్వాహా చేసారని రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశరావు ఆరోపించారు. ఈ మేరకు నియోజకవర్గ గురువు నాయుడు పేట సమీపంలో ఉన్న ఆ భవణాలను సందర్శించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతు గతంలో ఇక్కడ కేంద్ర ప్రభుత్వం ఏకలవ్య గురుకుల పాఠశాల కొత్త భవణాలు కోసం 12 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. విశాఖకు చెందిన శ్రీసత్య సాయి కన్స్ట్రక్షన్ వారికి ఇవ్వగా కాంట్రాక్టర్ కృష్ణం రాజుకు 2015 భవన నిర్మాణాలన చేపట్టారన్నారు. అలాగే 6 వేలు చదరపు అడుగులతో భవనాలు, సిసి రోడ్లు, కాలువలు,ప్రహరీ వాల్,టాయిలెట్స్ నిర్మించాలి కానీ కాంట్రాక్టర్ 35 చదరపు అడుగులతో నిర్మాణాలు చేపట్టి కోట్లాదిసొమ్ము స్వాహా చేశారన్నారు. వీటి తాలూకా వివరాలు అన్నీ కేంద్ర గిరిజనశాఖ మంత్రి ఓరమ్,ఎస్టీ కమీషన్ చైర్మన్ అవ తార్ సింగ్ ఆర్యా, గిరిజన శాఖమంత్రి సంధ్యా రాణి, ట్రైబల్ వెల్ఫేర్ కమీషనర్ నాయక్ అలాగే జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పీఓ కు లేఖలు ద్వారా తెలియజే స్తామని క్లారిటీ ఇచ్చారు. ఆదివాసీ వికాశ్ పర్షిత్ వర్కింగ్ ప్రెసి డెంట్ నిక్కల.తౌడయ్య వైసీపీ లీడర్ టి.రాజు, జోగా రావు పాల్గొన్నారు.

## బొంతలకోటి" ఖాతాలో మరో అవార్డు..“నేషనల్ గ్లోరీ” అవార్డుకు ఎంపిక



గజపతినగరం, నవంబర్ 6 ప్రభాతవార్త

గజపతినగరానికి చెందిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు బొంతలకోటి శంకర్రావు ఖాతాలో మరో అవార్డు చేరింది. ప్రతిష్టాత్మకమైన నేషనల్ గ్లోరీ అవార్డుకు బొంతలకోటి ఎంపికయ్యారు. దేశంలో ప్రముఖ వ్యక్తులకు ప్రధానం చేసే ప్రతిష్టాత్మక నేషనల్ గ్లోరీ అవార్డు 2025 సంవత్సరానికి గాను తనను ఎంపిక చేసినట్లు శంకర్రావు గురువారం విలేకరులకు తెలిపారు. ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొంది, ముగ్గురు రాష్ట్రపతుల నుండి అవార్డులను అందుకున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులతో కూడిన కమిటీ ఈ అవార్డుకు తనను ఎంపిక చేసిందన్నారు. ఈనెల 9వ తేదీన విశాఖపట్నంలో జరిగే ఒక ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డును స్వీకరించనున్నట్లు తెలిపారు.” .ఇంతవరకు 349 అవార్డులు అందుకోగా ఈ అవార్డు 350 వ అవార్డుగా అందుకోనున్నట్లు బొంతలకోటి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసరామారావు, జిల్లా విద్యాశాఖధికారి యు. మాణిక్యం నాయుడు, జిల్లా ఉపవిద్యాశాఖధికారులు కె. మోహనరావు, బి. వి. రమణ, చైతన్యభారతి, లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ బొంతలకోటి శంకరరావు ని అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

నెల్లిమర్ల, నవంబర్ 6, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని పేరాపురం గ్రామంలో పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగ మాధవి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ రౌతు శ్రీరామమూర్తి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ అధికారి అనిల్ కుమార్, కళాశాల అధ్యాపక సిబ్బంది, పేరాపురం గ్రామ పెద్దలు, జనసేన నాయకులు ,విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహిళలకు శిక్షణ

కొత్తవలస, నవంబర్ 6, ప్రభాతవార్త

కొత్తవలస మండల సమాఖ్యలో “మన డబ్బులు - మన లెక్కలు” పై గురువరం ఈ నారిలకు ట్రైనింగ్ జరిగింది. ఎ.పి.ఎం.వెంకటరమణ మాట్లాడుతు ప్రతీ గ్రామ సంఘంలో 10 సంఘాలకు ఒక ఈ-నారీ ని గుర్తించి, వారికి వీటిపై ట్రైనింగ్ ఇవ్వడం, మన డబ్బులు మన లెక్కలపై ర్యాలీ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. మొబైల్ బుక్కీపింగ్ వ్రాసే విధానం సంఘం సమావేశం నిర్వహించే విధానం, పుస్తకాలు వ్రాయడం. మొబైల్‌లో “మన డబ్బులు - మన లెక్కలు యాప్ ను ఎలా డౌన్లోడ్ చేయాలి. మన డబ్బులు - మన లెక్కలు లో వున్న సభ్యురాలు సమాచారం, సభ్యురాలు వివిధ రకాల అప్పులు, చెల్లింపులు, ( అంతర్గత, బ్యాంకు అప్పు, స్త్రీనిధి, ఉన్నతి...) చెల్లింపులు, సంఘం సమాచారం, సభ్యురాలు జీవనోపాడులకు సంభదించిన ప్రొడక్ట్ నమోదు, సర్వీసులు, ప్రొడక్ట్ మార్కెటింగ్, ఇతరములు మొదలగు వాటి గూర్చి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో సి సి లు అప్పలస్వామి, భారతి, విఓఎ లు మహిళలు పాల్గోనిరి.

## 8న సెంచూరియన్‌లో ‘రైతు సమ్మేళనం’

### మంత్రులు అచ్చినాయుడు, శ్రీనివాస్ రాక



నెల్లిమర్ల నవంబర్ 6 ప్రభాతవార్త

ఈ నెల 8న సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో ‘రైతు సమ్మేళనం’ నిర్వహించనున్నట్టు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు తెలిపారు. గురువారం ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖా మాత్యులు కె.అచ్చనాయుడు, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎం.ఎస్.ఎం.ఇ. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యులు కె.అప్పల నాయుడు, గౌరవ అతిధులుగా ఎమ్మెల్యేలు అధితి గజపతిరాజు, లోకం నాగమాధవి, కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి పాల్గొంటున్నారని వివరించారు. రైతులకు సంబంధించి వ్యవసాయ సాంకేతిక ప్రదర్శనలు, శాస్త్రవేత్తలతో పరస్పర చర్చలు, ఉత్పత్తుల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం వనరుల కేంద్ర ప్రారంభం

బాడంగి, నవంబర్ 6 ప్రభాతవార్త



బాడంగి మండలం ముగడ క్లస్టర్లో ముగడ గ్రామంలో ముగడతల్లి నాచురల్ ఫార్మింగ్ బయో ఇన్పుట్ సెంటర్ ప్రకృతి వ్యవసాయం వనరుల కేంద్రము ఎంఏఓ సూర్య ప్రకాష్ గ్రామ వైసర్పంచ్ తెంటు మురళి కేంద్రము ఓపెనింగ్ చేయడం జరిగింది ఈ కేంద్రం వల్ల ప్రకృతి వ్యవసాయం చేసిన రైతులకు అన్ని ఇన్పుట్స్ కషాయాలు తయారీ అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంటి వై. ఈశ్వరరావు వి.రాముఐ సిఆర్‌పిలు గౌరమ్మ పూర్ణ భారతి లీడ్ ఫార్ములా ధనలక్ష్మి గ్రామ పెద్దలు అందరూ పాల్గొనడం జరిగింది.

## అందరూ విజేతలే.. జిల్లా అథ్లెటిక్స్ మీట్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



బొండపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త)

క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరూ విజేతలే అని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బోండపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ బి 14 అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం మాణిక్యం నాయుడు, మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, చిరంజీవి రాజు, బుచ్చిరాజు, ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గెద్ద గురునాయుడు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర ల సమస్యల పరిష్కారానికి కృషి :జిల్లా అధ్యక్షులు నాయుడు

వేపాడ, నవంబరు 6, ప్రభాతవార్త



విజయనగరం జిల్లాలోని గోపాల మిత్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని జిల్లా గోపాలమిత్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ శ్రీరాములు నాయుడు తెలిపారు .నూతనంగా జిల్లా సంక్షేమ సంఘం ఏర్పాటు జరిగిందని ఆ మేరకు గురువారం మొదటి సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చించడం జరిగిందని ‘ ప్రభాతవార్త ‘కు తెలిపారు. ఏవి హెచ్ పరిధిలో సభ్యులను నియమించడం జరిగిందని వారి ద్వారా గోపాల మిత్రులకు ఏ సమస్యలు వచ్చినా తక్షణమే పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు గ్రామస్థాయిలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కార మార్గం చూపుతామని హామీ ఇచ్చారు.

## క్వారీ గోతులో పడి వ్యక్తి మృతి..

శృంగవరపుకోట,నవంబర్6,ప్రభాతవార్త..

మండలంలోని కొండమల్లెపూడి క్వారీ వద్ద గోతులో పడి వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం మల్లెపూడి గ్రామానికి చెందిన కిలో రాజు (33)గొర్రెల కాపలా కాస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారంయధావిధిగా గొర్రెలు తోలుకుంటూ క్వారీ వైపు వెలుతుండగా అనుకోకుండా అకస్మాత్తుగా గోతులో పడి అక్కడక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## నిర్వాసితుల పైన ఎందుకింత కక్ష :ఎంపీపీ సోమేశ్వరరావు..



శృంగవరపుకోట,నవంబర్6, ప్రభాతవార్త

జిందాల్ నిర్వాసితుల పైన ఎందుకింత కక్ష పెట్టుకున్నారు వాల్లు ఉగ్రవాదులుగా కన్పిస్తున్నారా అని ఎంపీపీ ఎస్.సోమేశ్వర రావు ఆరోపించారు. మండలంలోని బొడ్డవరలో నిర్వహిస్తున్న జిందాల్ బాధితుల నిరసన నిరాహారదీక్షల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శాంతి యుతంగా గత 140రోజులగా ఎండనక వాననక నిరసనలు తెలుపుతుంటే ప్రభుత్వం గాని జిందాల్ యాజమాన్యం గాని కనీసం స్పందించకపోవడం అన్యాయమన్నారు. గ్రామ సభలు నిర్వహిస్తుంటే అడ్డుకుంటారని లేకపోతే బైండోవర్ కేసులు పెట్టి నిర్వాసితులను భయాందోళనకు గురిచేయడం తగదన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటూ పోరాటం సాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## రామభద్రపురంలో ముమ్మరంగా పరిశుభ్రత పనులు : ఈ ఓ సూరిబాబు

రామభద్రపురం, నవంబర్6, ప్రభాతవార్త



రామభద్రపురం మేజర్ పంచాయతీలో సర్పంచ్ రవా ఈశ్వరరావు ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ ఈవో సూరిబాబు ఆధ్వర్యంలో రామభద్రపురంలో ముమ్మరంగా పరిశుభ్రత పనులు చేపట్టారు స్థానిక కూరగాయల మార్కెట్లో జెసిబి తో చెత్తనంత ఊడ్చి ట్రాక్టర్ తో డంపింగ్ యార్డ్ తరలించారు రోడ్డు విరుపక్కల చెత్తను తొలగించి పరిశుభ్రం చేశారు దోమల నివారణకు మందులు పిచికారి చేశారు పురవీధుల్లో కొలువుల్లో ఉన్న మురుగును తొలగించారు.



## ఆశ్రమ పాఠశాలలో ఆటల పోటీలు

మక్కువ నవంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని ఎర్ర సామంత వలస ఆశ్రమ పాఠశాలలో అంతర్ ఆశ్రమ పాఠశాలల మధ్య ఆటల పోటీలు గురువారం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ పోటీల్లో తొమ్మిది ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు సుమారు 200 మంది పాల్గొన్నారు ఈ పోటీలను స్థానిక ఎంపీడీవో అర్జునరావు టాస్ వేసి ప్రారంభించారు.. వాలీబాల్ కబడ్డీ వక్రత్వం జాల్వెంత్రో వ్యాసరచన డ్రాయింగ్ అర్చరి మొదలగు పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాబడతారని కోఆర్డినేటర్ ఎం వాసుదేవరావు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక హెచ్ఎం ఎం శ్రీనివాసరావు పిడి జీవీ ప్రసాద్ వార్డెన్ ఎం పోలినాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రదేశ్ కాంగ్రెస్ చేత ప్రశంసలు అందుకున్న నియోజకవర్గ కాంగ్రెసు నాయకులు

కురుపాం, నవంబర్6 ప్రభాతవార్త



ఓటు చౌర్ గద్ది చోడ్ కు సంబంధించి సంతకాల సేకరణలో అరుకు పార్లమెంట్ నియోజవర్గంలో కురుపాం నియోజకవర్గము ప్రథమ స్థానంలో నిలిచిందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అడ్డాకులు చిన్నారావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దీ ఛోడ్ అంటూ.. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా లో కురుపాం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిష్ఠాన వర్గం ఆశించిన రీతిగా అధిక మొత్తంలో సంతకాల సేకరణ నిర్వహించి అరకు పార్లమెంట్ పరిధిలోగల అసెంబ్లీ నియోజకవర్గాలన్నింటికంటే మిన్నగా నిలిచిందని అన్నారు.



## వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి

మక్కువ నవంబర్ 6 ప్రభాత వార్త:

భోజనాలు చేసేటప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలా చేసిన ఎడల మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంటుందని ఎంపీడీవో ఎం.అర్జునరావు పిల్లలకు సూచించారు. గురువారం జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఎర్రసైమంతవలస ఆశ్రమ పాఠశాలను,అనసభద్ర అంగన్ వాడి కేంద్రంను - ఎం.పి.డి.ఓ. ఎన్.అర్జున రావు ఇన్స్పెక్షన్ చేశారు. పిల్లల హాజరు పట్టిక, మధ్యాహ్నం భోజన పథకం, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ ఎం. నాగభూషణ రావు, డిప్యూటీ. ఎంపీడీఓ ఎం. సూర్యనారాయణ, స్కూల్ ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు వార్డెన్ పోలినాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండు రోజుల నుంచి ఏసీబీ సోదాలు

భోగాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త



నిన్న రాత్రి 9 గంటలకు కార్యాలయం సీజ్ చేసి ఉదయం 10 గంటల ప్రాంతంలో తిరిగి మరల ఏసీబీ అధికారులు వచ్చి తాళాలు తీసి కార్యాలయం లోకి వెళ్లడం జరిగింది. విజయనగరం జిల్లా భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండు రోజుల నుంచి అవినీతి నిరోధకశాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎసిబి అధికారుల బృందం రెండవ రోజు కార్యాలయానికి చేరుకొని తనిఖీలు ప్రారంభించడంతో ఉద్యోగులు, సిబ్బంది ఉలిక్కిపడ్డారు. తనిఖీల సమయంలో అధికారులు ఎక్కడి వారిని అక్కడే నిలిపివేసి సమాచారం సేకరించారు. గత కొద్ది నెలలుగా జరిగిన భూముల రిజిస్ట్రేషన్ ఫీజుల వివరాలను ఎసిబి అధకారులు సమగ్రంగా పరిశీలించారు. రాత్రి 8గంటల వరకు నిరంత రాయంగా సాగిన సోదాలు సందర్భంగా పలు ముఖ్యమైన పత్రాలు, రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. సోదాలు అనంతరం కార్యాలయాన్ని అధికారులు సీజ్ చేశారు. గురువారం సోదాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎసిబి డిఎస్ పి ఎన్.రమ్య తెలిపారు. సోదాల పై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని వెల్లడించారు.

## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణపై ఉద్యమానికి సన్నద్ధం కావాలి



### శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ పిలుపు

గరివిడి నవంబర్,6 ప్రభాత వార్త

ప్రభుత్వ వైద్య కళాశాల లు ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ వైకాపా చేస్తున్న పోరుబాటలో భాగంగా ఈ నెల 11 న నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టిన కోటి సంతకాలు ఉద్యమానికి అన్నివర్గాల ప్రజలు,వైకాపా కార్యకర్తలు, శ్రేణులు ,నాయకులు సన్నద్ధం కావాలని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. కోటి సంతకాలు పోరాటం తో ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటు పరం కాకుండా కాపాడుకోవలన్నారు. ర్యాలీలుతో 11న జరిగే నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్ చీపురుపల్లి నియోజకవర్గ వైకాపా నాయకులు సిరువూరి వెంకట రమణ రాజు,కోట్ల విశ్వేశ్వర రావు,మీసాల విశ్వేశ్వర రావు, వాకాడ1 శ్రీనివాసరావు, వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు, ఇప్పిలి అనంతం, కొనిసి కృష్ణం నాయుడు, పి.కుమార్, బమ్మిడి కార్తీక్, లెంక శ్రీరాములు నాయుడు, యడ్ల అప్పారావు, పొట్నూరు ప్రమీల పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతు పక్షానే ఉంటుంది :మంత్రి కొండపల్లి

### 35 శాతం లోపల జరిగిన పంట నష్టాన్ని కూడా పరిగణన తీసుకోవాలి-జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు

విజయనగరం, నవంబర్ 6 (ప్రభాతవార్త ప్రతినిధి )



మోన్థా తుఫాన్‌కు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందిస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకుని రాష్ట్రమంతా అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. ఈ చర్యల వల్లనే తుఫాన్ నష్టాలను తగ్గించగలిగామని తెలిపారు. ప్రభుత్వం రైతు పక్షానే ఉంటుందని, రైతు సమస్యలపై ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సహకరిస్తామని అన్నారు. జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, విజయనగరం, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎస్. రాంసుందర్ రెడ్డి, డా.ఎన్ .ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ధాన్యం సేకరణ పై జరిగిన చర్చ లో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ 35 శాతం కన్నా ఎక్కువ పంట నష్టం జరిగితేనే నమోదు చేస్తున్నారని, అంత కన్నా తక్కువ జరిగిన వారి పరిస్థితేంటని ప్రశ్నించారు. ఇప్పటికీ పంట కొంత మేరకు నీటిలో మునిగి ఉందని, ధాన్యం రంగు మారే అవకాశం ఉందని, వాటిని ఏ విధంగా కొనుగోలు చేస్తారో రైతులకు వివరించాలని కోరారు. అలాగే 30 శాతం లోపల నష్టం జరిగిన వారి వివరాలను కూడా నమోదు చేసి ప్రభుత్వం దృష్టిలో పెట్టాలని సూచించారు. మంత్రి కొండపల్లి మాట్లాడుతూ యూరియా వినియోగంపై అవగాహన కలిగించాలని తెలిపారు. వైద్య శాఖలో చర్చ సందర్భంగా పలువురు జెడ్.పిటిసిలు, ఎం.పి.పిలు మాట్లాడుతూ గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేటు మోడల్ కు తేవడం బాధాకరమని, పేద ప్రజలకు వైద్యం దూరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేరు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పందిస్తూ పిపిపి ఆపేదేలేదని, ఈ విధానం ప్రజలకు, పేదలకు ప్రయోజనం భావించి ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయనగరం మెడికల్ కాలేజీ ప్రారంభం అయినప్పటికీ ఇంకా ఆరు వందల కోట్ల రూపా యలు ఖర్చు చేయవలసి ఉందని, ఆ విధంగా అన్ని కాలేజీ లకు వేల కోట్లను ఖర్చు చేయవలసి ఉంటుం దని, ఇది ప్రభుత్వానికి భారం అవుతుందని, ప్రజలకు అందించే సౌకర్యాలలో ఎటువంటి లోపం లేకుండా చూస్తామని, ప్రైవేటు పబ్లిక్ భాగస్వామ్యం అందరికీ ఆమోదయోగ్యమని పేర్కొన్నారు. కొత్త పింఛన్లు ఎప్పుడు ఇస్తారనే ప్రశ్నకు మంత్రి కొండపల్లి బాబులిస్తూ దరఖాస్తులను తీసుకుంటున్నామని, దీని పై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎం.ఎల్.ఏలు అదితి గజతి రాజు, కోళ్ళ లలిత కుమారి, లోకం నాగమాధవి, డి.సి.ఎం.ఎస్. చైర్మన్ గొంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత



రాజాం, నవంబర్ 6 ప్రభాతవార్త:
రాజాం పట్టణం కాలెపువీధిలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ మరియు విజిలెన్స్ అధికారులు పక్కా సమాచారం మేరకు దాడి చేసి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. వ్యాపారి అప్పలరాజు తన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని అప్పలరాజుపై 6ఎ కేసు నమోదు చేసినట్లు సిఎస్‌డిటి అనంత్ కుమార్ తెలిపారు. రేషన్ బియ్యాన్ని అమ్మడం కాని, కొనడం గాని చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎస్సై రామారావు, వీఆర్వో అబ్బాస్, కాంతారావు. సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



కంచిలి, నవంబర్ 6 ప్రభాతవార్త
కంచిలి మండలంలోని బూరగాం, జలంత్రకోట, గోకర్ణ పురం, శాసనాం, బోగాబెణి, పురుషోత్తపురం, ఎస్ఆర్‌సి పురం పంచాయతీలలో వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా 'కోటి సంతకాలు సేకరణ' కార్య క్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుం జయరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుర్గాసి ధర్మారావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గుమ్మడి రామదాసు, మండల వైఎస్సార్‌సీపీ ప్రధానకార్యదర్శి మద్దు వెంకటరావు, యువజన అధ్యక్షులు మద్దు అభియాదవ్, మునకాల వీరాస్వామి, స్థానిక సర్పంచ్‌లు, సర్పంచ్ ప్రతినిధులు, మద్దు వెంకటేశ్వర రావు, బొట్టా చిన్నారావు, మద్దిల భీమారావు, ఆయా పంచాయతీల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు పెంపొందించుటకు చెక్ డ్యాంలు నిర్మాణం దోహదపడతాయి



కోటబొమ్మాళి, నవంబర్ 6 ప్రభాతవార్త:
జిల్లాలో భూగర్భ జలాలు పెంపును చెక్ డ్యామ్ నిర్మాణం ఎంతో అవసరమని ఏ జి పి డి రమేష్. జియాలజిస్ట్ అప్పలనాయుడు అన్నారు. గురు వారం మండలంలో గల కొత్తపల్లి. కోటబొమ్మాళి గ్రామంలో గల చెరువులు కొండవాగులు పరిశీలించారు. చెక్ డ్యాంలు. చెక్ వాల్స్ నిర్మాణాలకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జలాలను 3 నుండి 8 మీటర్లకు పెరిగే విధంగా రీఛార్జ్ స్ట్రక్చర్స్ గుర్తించి చెక్ డ్యాం నిర్మాణాలను చేపట్టేందుకుగాను అనువైన ప్రదేశాలను గుర్తించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో డి.లోకేష్. ఎన్ఆర్ఈజీఎస్ ఏ.పీ.వో జి.హరిప్రసాద్. టి.రాంబాబు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అటవీ ఉత్పత్తులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, నవంబర్ 6 ప్రభాతవార్త:
గిరిజనుల అటవీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత కూటమి ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలో కోటి సెంటర్లో సీతంపేట వారి ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థ సేంద్రీయ ఉత్పత్తులను పట్టణ ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేయడం శుభపరిణామమని అన్నారు. ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు, గిరిజనులకు ఆదాయ మార్గాలతో పాటు వినియోగదారులకు ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాలు అందించడం జరుగుతుందని వివరించారు. సేంద్రీయ ధాన్యాలు, మసాలా దినుసులు, తేనె, వన్య ఉత్పత్తులు తదితర పదార్థాలు ఈ విక్రయ కేంద్రంలో లభ్యమవుతాయని అన్నారు. సీతంపేటలో గిరిజనులు పండించిన పంటలను పట్టణ ప్రాంతాల్లో సామాన్యులకు సరసమైన ధరలకు దొరుకుతుందని అన్నారు. రైతులకు ఆదాయ వనరులే భాగంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మొదలవలస రమేష్, పిఎసిఎస్ అధ్యక్షురాలు శిమ్మా మాధవి, సంస్థ ప్రొప్రైటర్ కూన దుర్గాప్రసాదరావు, మెట్ట ఆనందరావు, సంపదరావు మురళీధర్, బోయన సునీత, ఎన్ని శ్రీదేవి, బొబ్బిలిపేట సర్పంచ్ గోండు రమణమూర్తి, నాగళ్ళ మురళీధర్, గిరిజన సహకార సంస్థ అధికారులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## రేపు సంతబొమ్మాళిలో ఉచిత మెగా వైద్య శిబిరం

సంతబొమ్మాళి, నవంబర్ 6 ప్రభాతవార్త
మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పెద్దలు స్థానిక గ్రామ సచివాలయం ఆవరణలో జేమ్స్ ఆసుపత్రి సూపర్ స్పెషలిటీ వైద్య బృందం సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో ఉచిత కేన్సర్ వ్యాధుల నిర్ధారణ వైద్య శిభిరం (ఫ్రీ కేన్సర్ స్క్రీనింగ్ క్యాంప్), ఉచిత గుండె వ్యాధుల వైద్య శిభిరం (ఫ్రీ కార్డియాలాజీ స్క్రీనింగ్ క్యాంప్), ఉచిత కిడ్నీ వ్యాధుల వైద్య శిబిరం (ఫ్రీ నెఫ్రాలజీ స్క్రీనింగ్ క్యాంప్) నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో అన్ని రకాల రక్త పరీక్షలు, స్కానింగ్స్, ఎక్స్‌రేలు ఉచితంగా చేయబడును. 2డి, ఇకో స్కాన్, మేమోగ్రాఫీ స్కాన్ ఉచితంగా చేయనున్నారు. ఈ చక్కని సదావకాశాన్ని సంతబొమ్మాళి గ్రామ ప్రజలు కాకుండా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## ఐటీడీఏలో వారానికి రెండు రోజులు పీజీఆర్ఎస్

సీతంపేట, నవంబర్ 6 ప్రభాతవార్త
పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీతంపేట ఐటిడిఏలో వారంలో రెండు రోజులు ప్రతీ శుక్రవారం, సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి 2 గంటల వరకు ఐటిడీఏలోని ఎస్.ఆర్.శంకరన్ మీటింగ్ హాల్ నందు పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో ఐటిడిఎలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సోమవారం గ్రీవెన్స్‌కు హాజరయ్యే అధికారులందరూ శుక్రవారం జరిగే గ్రీవెన్స్ కూడా యధావిధిగా హాజరు కావాలని పీవో తెలిపారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలోని గిరిజన ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తమ సమస్యలపై వినతులు సమర్పించుకోవడానికి ప్రతీ శుక్రవారం జరిగే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా పీవో కోరారు. ప్రతీ సోమవారం కూడా ఐటిడిఏలో గ్రీవెన్స్ యధావిధిగా జరుగుతుందని పీవో పేర్కొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన రాజశేఖర్



రణస్థలం, నవంబర్ 6 ప్రభాతవార్త :
మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ ఎచ్చెర్ల విద్యార్థి విభాగం అధ్యక్షులు ముద్దాడ రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎచ్చెర్ల మాజీ శాసనసభ్యులు గొర్లె కిరణ్ అన్నా బాగున్నారా అని అడిగి ఎచ్చెర్ల నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గొర్లె కిరణ్ కుమార్‌తో కలిసి పార్టీ కోసం కృషి చేయాలని రాజశేఖర్‌కు సూచించారు. కష్టపడిన వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని రాజశేఖర్‌కు జగన్ తెలిపారు. జగన్‌ను కలవడం చాలా సంతోషంగా ఉందని, పార్టీ కోసం ఎప్పుడు కష్టపడతానని రాజశేఖర్ తెలిపారు.

## స్వామి అనుగ్రహంతో పలు సేవా కార్యక్రమాలు



నరసన్నపేట, నవంబర్ 6 ప్రభాతవార్త
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామివారి శతవర్ష జన్మదిన వేడుకలలో భాగంగా గురువారం మారుతీనగర్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నరసన్నపేట మేజర్ పంచాయతీ పారిశుధ్య కార్మికులు తొంబై మందికి డ్రెస్సులు, చీరలు స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిచే పంపిణీ చేయడమైనది. మానవసేవయే మాధవసేవ అని నమ్మిన మహానుభావుడు శ్రీ సత్య సాయి బాబా అని స్వామి వారిని కొనియాడారు. బగ్గు అర్చన, మేజర్ పంచాయతీ వైస్ సర్పంచ్ ఎస్.కృష్ణ బాబు, కార్యనిర్వహణాధికారి దాక్షాయిని, ఆర్యవైశ్య నాయకులు జామి వెంకటరావు, జిల్లా సత్యసాయి సేవా సంస్థల సేవాదళ్ అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు బెండి ఆనందరావు దంపతులు, మాజీ సర్పంచ్ చిట్టిబాబు, రాజేశ్వరి, బి.భాస్కరరావు, కన్వీనర్ ఎం.ఎల్ నాయుడు, ఆర్.అప్పలస్వామి, ఫోటోజు నాగేశ్వరరావు, ముద్దాడ గోపాలరావు, ఎల్వి రమణ, కోరాడ గోవిందరావు, తర్ర చిన్న జగ్గు నాయుడు, జామి రామకృష్ణ, రత్న ప్రభ, ఆర్.నిర్మల, పైడి నారాయణమ్మ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తుకు అంతరాయం

వీరఘట్టం, నవంబరు 6 ప్రభాతవార్త
వీరఘట్టం ఉపకేంద్రం పరిధిలో ఈ నెల 7వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విష్ణుమూర్తి గురువారం విలేకరులకు తెలిపారు. శుక్రవారం 11కేవీ కడకెల్ల ఫీడర్ నందు ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణతో పాటు చెట్లు తొలగించుట మరియు ఇతర పనుల నిమిత్తం విద్యుత్తుకు అంతరాయం కలుగుతుందన్నారు. కడకెల్ల ఫీడర్ పరిధిలో పనులు చేయుట వలన విక్రమపురం, నడమికెల్ల, కడకెల్ల, కంబర, కంబరవలస గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. అలాగే బొడ్లపాడు 11 కెవి పరిధిలో వండువ, బొడ్లపాడు, చేబియ్యంవలస, ఎంవిపురం, పాపంపేట డిప్పివలస, ఆడారు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో...?



కొత్తూరు, నవంబర్ 6 ప్రభాతవార్త:
మండలంలోని మెట్టూరు బిట్-3, గూనభద్ర గ్రామాల్లో గురువారం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించడమే కాక, ప్రజల ఆరోగ్య హక్కుల కోసం కోటి సంతకాల ఉద్యమాన్ని శాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమంలో రెడ్డి శాంతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యేలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన హామీలు తుడిచి పెట్టుకుపోయాయని, ఉచిత వైద్య సేవలను ప్రైవేటుపరం చేయాలనే కుట్ర నడుస్తోందని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అవినీతి దోపిడీకి వేదిక అయిపోయింది. నిరుపేదల కడుపుకి మట్టి కొట్టేలా పాలన జరుగుతోందంటూ శాంతి మండిపడ్డారు. ప్రస్తుత పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుపై సూటిగా వ్యాఖ్యలు చేస్తూ అతని పాలనలో ఇసుకలో అవినీతి, మద్యంలో అక్రమాలు, భూముల్లో దందాలు ప్రతి మూలలో అవినీతి రాక్షసం పెరిగిపోతోంది. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. ఈ పరిస్థితుల్లో ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? అని ప్రశ్నించారు. మామిడి గోవిందరావు ఇప్పుడు ప్రజల్లోకి వెళ్ళేందుకు కూడా భయపడుతున్నారని వ్యాఖ్యానిస్తూ, అభివృద్ధి పనులు కేవలం ఫోటోలకు పరిమితం అయ్యాయని సెటైర్లు వేసి, ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిన నాయకులు ఎప్పటికైనా జవాబు చెప్పాల్సిందే! అని ఆమె ఘాటు విమర్శలు చేశారు. పాతపట్నం నియోజకవర్గంలో కోటి సంతకాల ఉద్యమం ప్రజా చైతన్యానికి నాంది పలికిందని, ప్రజల హక్కులను కాపాడడానికి ఇది కొత్త శక్తికి ప్రారంభమని పేర్కొన్నారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ గండివలస ఆనంద్, చింతాడ సూర్యనారాయణ, పిన్నింటి శేషగిరి రావు, సర్పంచ్ ధర్మ, నాగేశ్వరరావు, రంజిత్, హరీష్, మఠం పూర్ణ గ్రామ మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తేలుకుంచి విదేశీ పక్షుల కేంద్రాన్ని పరిశీలించిన జెడ్పీ సీఈఓ



ఇచ్ఛాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త
మండలం తేలుకుంచి విదేశీ పక్షుల కేంద్రాన్ని జిల్లా పరిషత్ సీఈఓ డి.సత్యనారాయణ పరిశీలించారు. ఆయన పక్షుల కేంద్రాన్ని తనిఖీ చేసి కావల్సిన మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఎంపీటీసీ మేరుగు సూర్యనారాయణరెడ్డి విదేశీ పక్షుల కేంద్రానికి సంరక్షణ కోసం వాచ్ టవర్ నిర్మించాలని కోరారు. గతంలో వాచ్ టవర్ మంజూరైనా నిర్మాణం జరగలేదని అన్నారు. అలాగే ఫారెస్ట్ గార్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ పర్యటనలో ఎంపీడీఓ ప్రభాకరరావు, ఏఓ రామారావు, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఐదుగురు ఎంపిక



ఇచ్ఛాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త:
విశాఖపట్నంలో ఈ నెల 9 నుంచి 10 వరకు అండర్ 19 విభాగంలో జరగనున్న రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఐదుగురు క్రీడాకారులు ఎంపిక య్యారు.ఎం.ధనలక్ష్మి, జి.శైలజ, ఎస్.కార్తీక్, జి.బలరాం, సి.హెచ్.తేజలు ఎంపికయ్యారు. వీరికి ఎలియన్స్ క్లబ్ అధ్యక్షులు లోపింటి నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ప్రముఖ వస్త్రవ్యాపారవేత్త బత్తుల వెంకటరమణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు భారతి, మదీన, స్విమ్మింగ్ కోచ్ బత్తుల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయనిధి



వీరఘట్టం, నవంబర్ 6 ప్రభాతవార్త :
నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి ఉంటుందని దీనిద్వారా వారికి ఆర్థిక భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలకొండ మండలం నవగాం గ్రామానికి చెందిన సత్యం వెంకట్రావు అనారోగ్యంతో మృతి చెందిన కారణంగా ఆయన భార్య స్వాతికు 29,348 అనారోగ్య కారణముగా, అత్యవసరంగా జరిగిన వైద్య ఖర్చుల సహాయార్థం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేసిన చెక్కు ఆయన ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ



కోటబొమ్మాళి, నవంబర్ 6 ప్రభాతవార్త:
వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేసానుసారం గురువారం మండలం మాసాహెబ్‌పేట, తాటిపర్తి, నీలంపేట పంచాయతీలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం యొక్క పోస్టర్‌ను వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన క్రిష్ణదాస్, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్‌లు అవిష్కరించి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. మహాసాహెబ్‌పేట పంచాయతీ సింహాద్రిపురం గ్రామస్తులు కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు విసిగి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, టెక్కలి నియోజవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ సమక్షంలో టీడీపీ నుండి ఐదు కుటుంబాలు శంకర్రావు, పులి సింహాచలం, జోగి ప్రశాంత్, శివ, రామారావు, వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు హేమసుందర్ రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రామారావు, జెడ్పీటీసీ వెంకటరావు, నాయకులు లక్ష్మణరావు, సోమేశ్వరరావు, అనసూయ, చలపతి, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు వినోద్, పేడాడ వెంకటరావు, బాగాది దివాకర్, జనార్ధన్ రెడ్డి, వైస్ ఎంపిపి దుక్క రోజారామక్రిష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కాళ్ళ సంజీవ్, గొద్దు చిరంజీవి, పొన్నాడ మోహన్, కార్యకర్తలు, మహిళలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా పనులు గుర్తింపు : సర్పంచ్ రామచంద్రరావు



ఆమదాలవలస, నవంబర్ 6 (ప్రభాతవార్త)
గ్రామ సభ ద్వారా ఉపాధి పనులు గుర్తించడం జరుగుతుందని కట్టాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. గురువారం గ్రామంలో ఉపాధి హామీ సిబ్బంది, వేతనదారులతో సమావేశం లో సర్పంచ్ రామచంద్రరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు గ్రామాలకు సంబంధించి ఏప చెరువులలో, కాలువల్లో, పూడికతీత పనులు చేపట్టాలని విషయాలన్నీ గ్రామసభల ద్వారా చర్చించడం జరిగిందని వివరించారు. ఆయా గ్రామాల అభివృద్ధి గ్రామ సభల ద్వారానే జరుగుతోందని అన్నారు. రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని పలు చెరువుల్లో పూడికతీత పనులను గుర్తించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీనరసమ్మ, టెక్నికల్ అసిస్టెంట్ సుధా, సచివాలయం సిబ్బంది, ఉపాధి వేతనదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలి : ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్

సీతంపేట, నవంబర్ 11 ప్రభాతవార్త



జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలను ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ గురువారం ప్రారంభించారు. ఐటిడిఏ పరిధి లోని మూడు క్లస్టర్ల స్థాయిలో ఈ క్రీడా పోటీలను గురువారం నిర్వహించారు. క్రీడాకారుల ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడల వల్ల శారీరక ఉల్లాసం, మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల మెదడు మరింత చురుగ్గా పని చేస్తుందని అన్నారు. క్లస్టర్ స్థాయి, ఐటిడిఏ స్థాయిలో గెలుపొంది, రాష్ట్రస్థాయిలో కూడా ఉన్నతంగా రాణించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీడీ అన్నదొర, సుపరిండెంట్ అప్పారావు, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానంద్. పిడి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన వైయస్సార్ పార్టీ సర్పంచ్ 'సలాన'



మెళియాపుట్టి, నవంబర్ 6 ప్రభాతవార్త:
మెలియాపుట్టి మండలం వసుంధర పంచాయతీ నుండి వైసీపీ వీడి జనసేన పార్టీలో చేరిన వైయస్సార్ పార్టీ సర్పంచ్ సలాన అప్పలనాయుడు జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పరిపాలన దక్షతను నచ్చి కొరికాన రవికుమార్ మరియు పాతపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకురాలు భవాని సేవలు మెచ్చిన శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ నాయకులు సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. మెలియాపుట్టి మండల జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు, ఎంఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, సవర రామమూర్తి, సవాలాపురం చంటి, లక్ష్మిపురం కిరణ్ కుమార్, గోట్టిపల్లి కళ్యాణ్, తిరునగిరి ప్రసాద్, డోలా క్రాంతి కుమార్, పిట్టా హరి కృష్ణ,మధు, పిట్టా చంద్రశేఖర్, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## ప్రతి విద్యార్థి ఆత్మ విశ్వాసంతో ఉంటే విజయం సాధించవచ్చు



కంచిలి, నవంబర్ 6 ప్రభాతవార్త:
ప్రతి విద్యార్థి కూడా ఏ రంగంలోనైన ఆరోగ్యం, పట్టుదల మరియు ఆత్మవిశ్వాసంతో ఉంటే విజయం సాధించవచ్చునని ప్రముఖ డాక్టర్, ట్రూ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు నర్తు కృష్ణంరాజు అన్నారు. కంచిలి మండలం చోట్రాయిపురం గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌ను గురువారం డాక్టర్ నర్తు కృష్ణంరాజుతోపాటు ఇటీవల నూతనంగా ఎస్సైగా ఎంపిక కాబడిన నర్తు నేతాజీ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులు యొక్క ప్రతిభా పాటవాలు చూసి అబ్బురపడ్డారు. 1వ తరగతికి చెందిన పత్రి లాస్య భారతదేశంలోని 29 రాష్ట్రాలు వాటి రాజధానులు, ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల పేర్లు, ప్రపంచంలోని ఉన్న దేశాలలో ఏ నుంచి జెడ్ వరకు దేశాలు, వాటి రాజధానులు చెప్పడం చూసి ఆశ్చర్యపోయారు. గణితంలో 3వ తరగతి విద్యార్థులు కర్రి గణపతి, దుబ్బ తిరుమల వారగణన, మనో సంకలనము, అంకెలతో ఆటలు మొదలగు అంశాల పైన ఎస్సై అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెప్పి అందరిని అబ్బురపర్చారు. ఈ సందర్భంగా ఎస్సై నర్తు నేతాజీ మాట్లాడుతూ ఇప్పటి నుంచి విద్యార్థులకు భవిషత్తులో వారు ఎదుర్కొనే పోటీ పరీక్షలకు సంబంధించిన గణిత చిట్కాలు, సులభ సూత్రాలపైన తర్ఫీదు చేయిస్తున్న ప్రధానోపాధ్యాయులు, గణిత అవధాని మద్దు తిరుపతిరావును, చల్ల లింగమూర్తి మాస్టర్‌ను అభినందిస్తూ విద్యార్థులు యొక్క ప్రతిభా పాటవాలు, వారు జవాబులు చెప్పే విధానంను చూసిన తర్వాత మా యొక్క బాల్యదశ గుర్తుకు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నర్తు శంకర్, నర్తు కాళీ పాల్గొన్నారు.

## మరువాడ పంచాయతీలో బోరు బావులకు భూమి పూజ



సంతబొమ్మాళి, నవంబర్ 6 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలం మరువాడ గ్రామ పంచాయతీలో శ్రీ కొత్తమ్మతల్లి గుడి వద్ద, అలాగే బీసీ కాలనీలో రెండు తాగునీటి బోరు బావులు ఏర్పాటుకు గురువారం భూమి పూజ చేశారు. పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధి మాట్లాడుతూ తీర ప్రాంతాలకు సురక్షిత మంచినీరు అందించే కార్యక్రమంలో భాగంగా మరువాడ పంచాయతీలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మరియు గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశాన్ని అంటుతున్న నారికేళాలు ధరలు



సరుబుజ్జిలి, నవంబర్ 6 ప్రభాతవార్త
పూజలో మొట్టమొదటిగా కావలసిన కొబ్బరికాయలు మరియు పుష్పములు. గత సంవత్సరాల కంటే ఈ ఏడాదిలో కొబ్బరికాయల రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. కొబ్బరికాయ లేకపోతే పూజలే జరగవు. సామాన్యుడి నుంచి ధనికుడు వరకు దేవాలయాలకు వెళ్లాలన్నా ఇంటికి తెచ్చుకోవాలన్నా కొబ్బరికాయ అక్షరాల 50 రూపాయలు. గత నెలలో 30 రూపాయలు అమ్మే కొబ్బరికాయి ప్రస్తుతం 50 రూపాయలనే సరికి భక్తులు ఈ ధర ఏంటిరా అని తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలో సుమారు 68 వేల హెక్టార్లలో కొబ్బరి తోటలు ఉన్నట్టు అధికారులు తెలుపుతున్నారు. కార్తీకమాసం వచ్చేసరికి దేవాలయాలకు పెద్ద ఎత్తున భక్తులు కొబ్బరికాయలను తీసుకుని అభిషేకాలు చేసుకుంటారు. కార్తీకమాసం నుండి సంక్రాంతి వరకు అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులు, భవానీలు ప్రతిరోజు కొబ్బరికాయతో దేవుడికి అభిషేకం చేస్తుంటారు. కార్తీక సోమవారాలు వచ్చాయంటే మరీ డిమాండ్ పెరుగుతుంది. అలాగే ఆసుపత్రుల ముందు కూడా కొబ్బరి బొండాలు 50 రూపాయలకే వినియోగదారులకు అమ్ముతున్నారు. కొబ్బరి బొండాం నీళ్ల రోగులకు మంచిదేనని వైద్యులు కూడా సూచనలు ఇవ్వడంతో కొబ్బరికాయలకు ఆ ధర పలుకుతుంది. ఇదే అదునని కొంతమంది దళారులు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కొబ్బరి తోటలలోకి వెళ్లి కొబ్బరి పంటను అతి తక్కువకు రేట్లకు సేకరించి అది మూడు రెట్లు పెంచి విక్రయించి లాభం పొందుతున్నారు. ఇక్కడ నష్టపోయేది కొబ్బరి పండించే రైతు, వినియోగదారుడే అని ప్రజలంటు న్నారు. ఏది ఏమైనప్పటికీ కొబ్బరికాయ ధర చాలా ఎక్కువగా ఉందన్న మాట నిజం. కొబ్బరి తోటల పెంపకం వల్ల ఎంత ఆదాయము అన్నది సంబంధ అధికారులు రైతులకు అవగాహన పరిచి కొబ్బరి తోటలను పెంపొందించే సూచనలు చేయాలని కోరుతున్నారు. కొబ్బరి తోటల పెంపకంలో రెండు సంవత్సరముల వరకు ఆదాయం లేకపోయినా తదుపరి ఆదాయం హెచ్చుగా ఉంటుందని, కొబ్బరి తోటల పెంపకం అన్ని రకాల నేలలోనూ పెంచవచ్చు అని నిపుణులు చెబుతున్నారు.

## అడ్డంగి గ్రామంలో ఉద్యాన శాఖ అవగాహన సమావేశం



కొత్తూరు, నవంబర్ 6 ప్రభాతవార్త
కొత్తూరు మండలం, అడ్డంగి పంచాయతీ పరిధిలో గురువారం వెలుగు అసోసియేషన్ సమన్వయంతో ఉద్యాన శాఖ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఉద్యాన శాఖ సైంటిస్టు రాజశేఖర్ రైతులకు జీడి, పసుపు పంటలపై వచ్చే తెగుళ్లు, పురుగుల నివారణకు అనుసరించవలసిన యాజమాన్య పద్ధతులపై వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ, పీఎం జుగ పథకంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న ఆదివాసి రైతులు పసుపు బాయిలింగ్, పాలిషింగ్, సోలార్ డ్రైయర్, స్ప్రేయర్స్ వంటి పరికరాలను 90 శాతం సబ్సిడీపై పొందవచ్చని తెలిపారు. సవర, సాంబారు గ్రామంలోని జీడి తోటలో ప్రాక్టికల్ డెమో నిర్వహించి, జీడి చెట్లపై కాండం తొలుచు పురుగు నియంత్రణ చర్యలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ హెచ్ఓ మంగమ్మ, హెచ్ఈఓ షర్మిల, వెలుగు అసోసియేషన్ డైరెక్టర్ బి.సంజీవరావు, పంచాయతీ సెక్రటరీ కృష్ణారావు, వీఏఏ దివాకర్, వెలుగు అసోసియేషన్ కార్యకర్తలు, మరియు 12 గ్రామాల నుంచి 52 మంది రైతులు పాల్గొన్నారు.

## 12 మందిపై బైండోవర్ కేసులు




ఇచ్ఛాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త:
గతంలో సారా, మద్యం కేసుల్లో పట్టుబడిన కవిటి మండలానికి చెందిన 12 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. వీరిని కవిటి మండలం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చినట్లు చెప్పారు. ఎస్సై ఎన్.కృష్ణారావు, సిబ్బంది కాంతారావు, చంద్రశేఖర్‌లు సమక్షంలో కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.

## 8న విద్యుత్ అంతరాయం

ఇచ్ఛాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త:
ఈ నెల 8న ఇచ్ఛాపురం టౌన్ మరియు మండల పరిసరాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని పలాస ఎలక్ట్రికల్ ఈఈ జీ.యజ్ఞేశ్వరరావు చెప్పారు. రత్తకన్న, మండపల్లి, ఎం.తోటూరు, మశాఖ పురం, జగన్నాధపురం, ఎఎస్‌పేట, పురుషోత్తపురం, కేదారిపురం, దాసన్నపేట, బెల్లుపడ, స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

## ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేయాలి :ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్



సీతంపేట, నవంబర్ 7 ప్రభాతవార్త
సీతంపేట ఐటిడిఏ ద్వారా చేపడుతున్న ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. గురువారం ఆయన గిరిజన సంక్షేమ శాఖ, పంచా యతీరాజ్ ఇంజ నీరింగ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ పనుల్లో నాణ్యత లోపించకూడదని అన్నారు. అదే విధంగా పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మల్టీ పర్పస్ సెంటర్ భవనాలను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డి ఏ నాగభూషణ్. పీఆర్ డీఈ లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కంచిలి, నవంబర్ 6 ప్రభాతవార్త
మండలం దాకరాపల్లి గ్రామానికి చెందిన బడాయి ధర్మారావు (73) తన గ్రామం నుంచి పురుషోత్తపురంలో గల తన బంధువుల ఇంటికి వెళ్లడానికి ఎన్‌హెచ్ 16 రోడ్డుకు ఆనుకుని ఉన్న సూర్యారావు ఇంటి ఎదురుగా రోడ్డు దాటుతుండగా కెఎ 35 డి 7506 లారీని డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి ధర్మారావును ఢీకొట్టడంతో అతని తల పైన గాయాలై 108 అంబులెన్స్‌లో సోంపేట ప్రభుత్వాసుపత్రిలో జాయిన్ అయినట్లు అతని తమ్ముడు బడాయి భగీరధి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచలి ఎస్ఐ పి.పారినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.